# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

APRIL 1991

Address Correction Requested

Soon in Visakhapatnam!

# A property so exclusive you could compare it to a rare diamond!



తెలుగు వారి కోసం,
వారి అవసరార్థం,
ప్రత్యేకంగా, సంశోభితంగా

**A perfect setting for gracious living.**
Located atop Krupa Hills at Waltair Uplands in Visakhapatnam, Seashells has created a perfect setting for gracious living.

Stepping out of your door at Seashells will be like stepping into the luxurious environs of a country club. Where you can enjoy splendid recreational facilities like swimming, tennis, jogging, gym work-outs and more.

**A choice of living units**
Seashells offers both Row Houses and Apartments with different areas and plans. A total of 204 living units are available. Most of the Apartments offer a breath-taking view of the sea.


**The living units: Architectural masterpieces.**
The living units will be functionally efficient and aesthetically pleasing.

The goal of the architects and builders of Seashells is to make it a landmark in Visakhapatnam and possibly in the country.

**Facilities:**
- Adequate guest car park.
- Service shops,laundromat, general grocery, vegetable and fruit stalls, flour mill,etc.
- Maintenance Workshop.
- Large party plot for religious and cultural functions.
- Club House.
- Swimming Pool.
- Children's Park.
- Tennis Court
- Jogging Track.
- Landscaped green pockets with sit-outs and walk-arounds.
- Dish Antenna.

For people who look for a rare diamond amongst the millions of real estate properties in the country, Seashells will be a valuable find.

# Seashells
## Atop Krupa Hills



- Fire safety and fire fighting facilities.
- Garbage chutes for waste disposal.
- Adequate water supply - Tubewell and Municipal water.
- Gymnasium.
- Creche.
- Ownership covered cark park
- Provision for Telecommunication system.

Promoters : **Ugesh & Madhav Builders Pvt. Ltd.**
Registered Office: 1. C Century Plaza, 560 - Anna Salai, Madras-600 018. Cable : KRUPA Phones : 457101, 457415, 457220 Fax : (91) 44-458354.
Vizag Office : No. 11-2-1, Waltair Uplands, Visakhapatnam-530 003. Cable : KRUPA Phone : 66264
Architects DESIGN PLANNING SERVICES, 51/A, Thakorebaug Flats Annexe,Navrangpura, Ahmedabad-380 009.
USA Office: Dr. Kidambi Raghunath, President, International Prod. & Tech. Exchange, Inc.
1 Wood Lake Drive, Piscataway, NJ 08854-5110, Phone: (908) 463-0876, Fax: (908) 463-0876.

పొద్దున్నే మధు పరుగెత్తుకొచ్చాడు. ఒక సంతోష వార్త చెప్పాలని వచ్చానన్నాడు. ఏమిటంటే తన అమ్మమ్మ తన ఆస్తిలో కంకిపాడు పొలం రెండెకరాలు ఇస్తానందిట. "రాయించుకో" అన్నాను. ఇప్పుడు రాస్తే మేనమామలు పీక నొక్కేస్తారుట. ఎప్పుడో దఖలు రాసినట్టు రాస్తానంది" అన్నాడు మధు. "అందుకేం కావాలంటా" నన్నాను. పాతది పది రూపాయిల స్టాంపు కావాలట". అయితే గవర్నరుపేట వెల్లబజారులో వెంకట్రామయ్య అని ఒక స్టాంపు వెండరున్నాడు. అక్కడికెళ్లు. మాడూ! నువ్వు కొత్తగా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో మొన్ననే చేరానని మాత్రం చెప్పకు" అన్నాను.

మధు వెంకట్రామయ్య దగ్గరకు వెళ్లాడు. ఆయన తాలూకాఫీసుకు వెళ్లాడని భార్య చెప్పింది. అక్కడికి వెళ్లాడు. వెంకట్రామయ్య కనిపించాడు. వెంకటేశ్వర స్వామి కనిపించినట్లయింది. ఫలానాచోట నుంచి వస్తున్నానని అర్జెంటు. పదిహేనేళ్లనాటి స్టాంపు కావా



# టోపీల వ్యాపారం

లన్నాడు మధు". పదిహేను రెట్లు ఎక్కువైతేగాని దొరకదు సార్. నా దగ్గర లేవు. ఒకాయన వున్నాడు సత్యనారాయణపురంలో. ఆయన దగ్గర కనుక్కోండి. నా పేరు చెప్పండి. పదిరూపాయిలది వందకివ్వవచ్చు" అన్నాడు.

సత్యనారాయణపురంలో వున్న సత్యనారాయణని మధు కలిశాడు. ఆయన కాఫీ ఇచ్చి మర్యాద చేశాడు. తప్పకుండా స్టాంపు సంపాయించి పెడతానని వాగ్దానం చేశాడు. అర్జంటు స్టాంపుకు కారణం అడిగాడు. మధు దాచుకోకుండా చెప్పాడు. "మీకు మీ అమ్మమ్మ రాసే పొలం ఆరోజు ఎకరం పదివేలు. ఇప్పుడు లక్ష. కాబట్టి మీకు రెండు లక్షలు లాభం. కాబట్టి సాయంత్రం 4 గంటలకు రాఘవయ్యపార్కుకి రెండు వేలు తీసుకు రండి. స్టాంపు ఇస్తాను. అమ్మమ్మ ఆస్తి రాయించుకుని ఆనందం పొందండి" అన్నాడు సత్యనారాయణ.

మధుకి కోపం వచ్చింది. పట్టలేక "నేను పోలీసాఫీసర్ని" అన్నాడు. వెంటనే "నేను విజిలెన్స్‌లో ప్లైపిస్టుని" అన్నాడు సత్యనారాయణ. మధుకి మతిపోయింది.

"సారీ" అంటూ రెండు వేలు అతని చేతిలో పెట్టాడు మధు.


"బీ హాపీ" అంటూ సొంత స్టాంపు పేపరు మధుకిచ్చాడు సత్యనారాయణ రాఘవయ్య పార్కులో.

—చెరువు ఆంజనేయశాస్త్రి


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj
The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372




While You Are in India Visit:
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


## కరెంట్


కన్నె మనసు
కరెంట్ లాంటిది
వలపనే వైరుగుండా
ప్రవహించి అది
మగవాడి జీవితంలో
వెలుగులూ నింపగలదు
వంచనకే "షాక్"తో
ఒక్కోసారి అది కన్నె
ప్రాణాలూ తీయగలదు

—తాతినేని తులసీమోహన్

## బార్బరు పద్ధతి

వేటి పరీక్షల్లో
పోలీసు జేబులు స్టూడెంట్లకి
"స్లిప్" బ్యాంకులు
స్టూడెంట్ల జేబులు పోలీసోళ్ళకు
"మనీ" బ్యాంకులు

—జె. యస్. ఏ. రామశర్మ



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా తెలుగువారి ముద్రిత సాహిత్య పత్రిక

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

సంపుటి: 8 ఏప్రిల్ 1991. సంచిక: 4



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah
(718) 720-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

జులై 5, 6 వ తేదీలలో బాల్టిమోర్ లో ఎనిమిదవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళన ప్రతినిధులు కన్వెన్షన్ లోనూ, ఇప్పటివరకు 17వ పేజీలో మా న్యూస్‌లో. ఎంతో ఉత్సాహంగా డా. పావులూరి మంగరాజు నాయకత్వంలో ఈ సమ్మేళనము పెద్ద ఎత్తుగా మహా తృప్తిగా జరుపుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. మీరందరూ పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

ఈ నెల 20 Questions మన యువ సభ్యురాలు లక్ష్మీ శరణ్య రవ్వ ఎంపిక చేసింది. ముఖ్యంగా యువతరం ముందుకు వచ్చి మన తెలుగుజ్యోతికి రచనలు పంపగలరని కోరుతున్నాము.

మే, జూన్ నెలలో మన యువ సభ్యుల వివాహములు పెక్కు జరుగుతున్నాయి. మన తెలుగు జీవితంలో మరో అధ్యాయం మొదలవుతున్నది. వివాహ విషయములలో అందరి అభిప్రాయములు ప్రచురించవలెనని అనుకొంటున్నాము. సమకాలీన నాగరికతకు, అనుగుణంగా, మన గత సంస్కృతిని విలీనం చేసి జీవితం నడుపగలరని మా అభిప్రాయం???

కి.ర.

[illegible]

రాసేటలు.

విషయసూచిక


1. టూ ప్లేట్ల వ్యవహారం.. కథ.. చెరువు ఆంజనేయ శాస్త్రి ........ 3
2. అర్థరు పద్ధతి ... గేయం.. కే. యస్. వి. శర్మ ........ 3
3. కరెంట్ ! గేయం.. లాలిపేని తులసీమోహన్ ........ 3
4. మా మాట ........ 4
5. విశ్వాసఘాతుక్య... గేయం... పి. వి. జె ........ 5
6. TANA CONFERENCE NEWS ........ 5
7. ప్రేమ పరీక్ష... నాటిక... శ్రీరమణ ........ 6,7
8. అమెరికా జీవితం.. సిరిపురపు రామకోటేశ్వరరావు ........ 7
9. కర్తవ్య... కథ... ఉపద్రష్ట సాయి ........ 8
10. 20 Questions.. లక్ష్మీ శరణ్య రవ్వ ........ 9
11. Question of the Month ........ 9
12. సుప్రభాతమే.. కథ.. స్వామి ఋతానంద ........ 11,13
13. జారుడు మెట్లు.. కథ... స్నేహ ........ 12,13
14. అది న్యాయమేనా... కథ.. వద్దమూడి దుర్గాంబ ........ 15,16,17
15. ఆదర్శానికి ఆవలివైపు.. కథ.. సోమయాజుల సోదరులు ........ 17
16. ఈకాలంలో ముషాయిరా.. గేయం.. పి. రామ్ నారాయణ్ ........ 17
17. NEWS ........ 19
18. FROM THE PRESIDENT ........ 20,21
19. ఇప్పుడు, ఇక్కడా.. కథ. పాణిని శివశంకర్ ........ 22,23,24,25
20. మాటా, మన్నన.. కథ... జానమద్ది హనుమచ్ఛాస్త్రి ........ 25
21. MATRIMONIAL ........ 26
22. వేదములలో స్త్రీ గురించి.. కనుపర్తి వలపతి శర్మ ........ 27
23. ఆనందం బ్రహ్మ... పుట్టపర్తి సత్యసాయిబాబా గారు ........ 29
24. [illegible]... గేయం... కాంపల్లి రామకృష్ణ మూర్తి ........ 29
25. పెళ్ళిమెడలో గంట... కథ... రాకొండల రావు ........ 30
26. ANSWERS TO 20 QNS. QN. OF MONTH ........ 31
27. అన్నమయ్య కీర్తనలు.. అడిమెన్ ........ 33
28. రెండు ఉంగరం కథ.... శ్రీ గిరిరాజు [illegible] ........ 34
29. తెలుగుతల్లి... కథ... [illegible] ........ 35
30. కథ కథ... మల్లాది వెంకటకృష్ణ మూర్తి ........ 36
31. రాత... కథ... [illegible] ........ 37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


******************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# The 8th North America Telugu Conference

## July 5 - 6, 1991

## The World Congress Center, Atlanta, Ga.

## మనసంస్కృతి - మనప్రగతి

## "Our Culture - Our Progress"

Keynote Speaker: Sri Ramoji Rao, Chief editor of *Eenadu*
Distnguised Guest: Hon'ble Abid Hussain,Indian Ambassador to USA
Visiting Movie Artists: Murali Mohan, Gummadi, Satyanarayana, Sarat Babu, Janaki, Rallapalli and others
Visiting Scholars and Poets from Andhra Pradesh; Music concert by Smt. Vedavathi Prabhakar and Party; *Ashtavadhanam* by Sri Medasani Mohan

*** Performances by Telugu artists from North America * Telugu America Pageant * Panel discussions for youth and Adults * Alumni Meetings * Youth Mixer * Exhibits ***

**Commercial Exhibits**

The rental rates are $300,$500, and $1,000 per booth depending upon the size and location . Those who are interested in renting a booth to sell jewelry, sarees, arts and crafts can call Smt. Sheela Lingam at (404) 882-8596.

**Art Exhibits**

Entries of paintings or drawings and photographs from youth and adults are invited . Prizes will be awarded for the best entries. For additional information, please contact Sri Rama Rao Meka at (404) 643-7576.

**Souvenir**

Advertisements are invited for publication in the conference souvenir.The rates are as follows: Back Cover - $1,000, Inside front cover - $750, Inside back cover-$750, Full page - $350, Half Page - $200. Finished page size is 8.5" X 11". Please send the camera ready copy with a check payable to the 8th North America Telugu Conference. For further information on Souvenir, please call Sri P.Ravi Sarma (404) 491-9305

**Hotel Reservations**

Please call the Omni Hotel directly at (404) 659-0000 or (800) THE OMNI and ask for special rates for TANA conference .

**Cultural Programs**

Those who wish to particpate in the cultural programs must call as early as possible and make the necessary arrangements. We particularly solicit entries by our talented children and youth. For further Information, please call Smt. P. Seshu Sarma (404) 491-9305

**Registration and Donation**

| | |
|---|---|
| Grand Benefactor(includes Registration): | $1000 or more |
| Benefactor(includes Registration): | $500 |
| Early Family Registration(post marked by 4/30/91) | $160 |
| Early Single registration(post marked by 4/30/91) | $50 |
| Family Registration(after 4/30/91) | $200 |
| Single Registration(after 4/30/91) | $60 |

For Further Information Call
**Convenor: Mangaraju Vanapalli (404) 471-7928**
**Co-Convenor: Ranakumar Nadella (404) 973-0436**
**Co-Convenor: T.Ramachandra Reddy (404) 863-5558**
P.O.Box 870250 Morrow, Georgia 30287-0250

# విశ్వాస ధాతువు

పి.వి.జి

నలుపు తెలుపను
తారతమ్యములెరుగక
ఇరుగు పొరుగులు తప్ప
ఇతర భేదము లెరుగక
ఎదురుప్రశ్నలు మాని
ఇచ్చినది పుచ్చుకొని
మానడుమ నడచినది
విశ్వాస ధాతువు.

లోకానికి జంతువయిన
మాకొక మాణిక్యమయి
మాయింట తిరిగినది
నల్ల కాకర్ స్పేనియల్
ఎల్లరెరిగిన 'ఆలి'
కల్లోల లోకపు
ఎత్తు పల్లములెరిగి
ఎల్లవేళల మమ్ము
కనిపెట్టి చూచినది

అద్వైత బ్రహ్మమునకు
నామరూపములిచ్చు
గుణత్రయ సంయోగములు
సంకర్షణ వికర్షణ
అనురాగం ఆనందం
విశ్వాసం విశ్లేషణం
మూలధాతువులలో
ముఖ్యమయిన ధాతువు
విశ్వాస ప్రకృతికి
విశిష్టమగు ఆకృతి
విశ్వాంతరాళంలో
శాశ్వతమును జేరింద
మామనసుల మక్కువకు
నామరూపములిచ్చు.

రావు బహద్దూర్ రంగారావు గారిల్లు.
హాల్లో రంగారావు, వాళ్ళమ్మాయి 'రాణి' వుంటారు.
నౌకరు బల్లలు తుడుస్తూ వుంటాడు.

రంగా: చూడమ్మా! నువ్వీ కుర్రాళ్ళ చెప్పే ప్రేమ కథలు నమ్మొద్దు. వాళ్ళు ప్రేమించేది నిన్ను కాదమ్మా! నీ డబ్బుని-

రాణి: కాదు డాడీ! చంద్రమోహన్ అలాంటివాడు కాదు. మేమిద్దరం ఒకర్నొకరు బాగా అర్థం చేసుకొన్నాం- మనసిచ్చి పుచ్చుకున్నాం.

రంగా: ఆహా! గ్రంథం అందాకా వచ్చిందన్నమాట. (బాధగా) తల్లి లేని పిల్లవని, కొడుకైనా, కూతురైనా నువ్వేనని నిన్ను అల్లారుముద్దుగా పెంచాను.

రాణి: ఇప్పుడేమైంది డాడీ-

రంగా: ఇంకా ఏం కాలేదు- అవుతుంది- ముక్కూ మొహం తెలియనివాళ్ళే, వంశం గోత్రం తెలియనివాళ్ళే తెచ్చి కొంపలో పెడితే ఏం అవుతుందో నాకు బాగా తెలుసమ్మా-

పెళ్ళంటే నూరేళ్ళ పంట. బాగా ఆలోచించు రాణీ-

రాణి: ఆలోచించే చెబుతున్నాను డాడీ- ఈ సంబంధం కాదంటే నేనసలు పెళ్ళే చేసుకోను.

రంగా: (దగ్గరకు తీసుకుంటూ... బాధగా) రాణీ!

రాణి: (తండ్రిపై వాలిపోతూ) డాడీ!

నౌకరు: (నవ్వుతూ) మొన్న చూసిన పిక్చర్‌లో మొదటి సీను అచ్చం ఇలాగే నడిపిందండీ- ఇవే డైలాగ్సులూ- అంతా ఇదే కథ- తర్వాత ఏమైందోనండీ...

(రంగారావు సోఫా తుడుస్తూ నౌకరులా అభినయిస్తున్నాడు.
చంద్రమోహన్ ప్రవేశం. స్టైల్‌గా ప్రవేశించి సోఫాలో దర్జాగా కూచున్నాడు.)

చంద్ర: (నౌకరు వేషంలో వున్న రంగారావుగారితో) రంగన్నా- ఓయ్ రంగన్నా!

రంగా: సిత్తం. నా పేరు తమరికెలా తెలుసండీ-

చంద్ర: పెద్ద కొంపల్లో నౌకరు పేరు రంగన్నా అనే వుంటుందిలేవోయ్. అదొక సైన్సులే-

రంగ: ఆయ్.

చంద్ర: మీ అమ్మాయి గారెక్కడ?

రంగ: రాణి గారండీ?

చంద్ర: కొంపదీసి ఇంకో అమ్మాయి వుందేటి?

రంగ: రంగారావుగారికి అమ్మాయైనా, అబ్బాయైనా రాణమ్మగారు ఒక్కరే కదండీ-

చంద్ర: తెలుసు లేవోయ్. ఆ పాటి తెల్సుకోకుండానే వచ్చానేంటి?

రంగ: తమరు బలే తెలివైన వోరండీ. బంగారు పిచికని వల్లో ఏసేసినారండీ.

చంద్ర: ఊఁ! ఇంతకీ మీ అయ్య గారెక్కడ?

రంగ: (నవ్వి) రేపట్నుంచి తమరే గదండీ మా అయ్యగారు-

చంద్ర: (సిగ్గు పడిపోయి) అనాలి కదా- ఆ ముసలి పీనుగ ఏమంటాడో తెలీదు.

రంగ: (రియాక్షన్)

చంద్ర: ఏవోయ్ రంగన్నా! మీ అయ్యగారు-అదే రాణి వాళ్ళ

తోటలో పూలమొక్కలూ- గులాబీలు, నైట్

# ప్రేమపరీక్ష

## శ్రీరమణ

నిత్య జీవితంలో హాస్యం, లాస్యం బొత్తిగా కరువైపోతున్నాయని అందరూ గగ్గోలుపెడుతున్నారు కానీ చూసే కంటికి చురుకుంటే అడుగడుగునా చమత్కారం, వ్యంగ్యం, హాస్యం, వెటకారమే! మనిషిలోని సూక్ష్మాతి సూక్ష్మమైన బలహీనతల్ని సుతారంగా వెక్కిరించే యీ చిరునాటిక రచన శ్రీ శ్రీరమణ.

రంగా: (కోపంగా) ఏడిశావ్ వెధవ- నువ్ నోర్ముయ్.

(రంగారావు నిట్టూర్చి ఒక ఐడియా తట్టినట్టు అభినయించాడు.)

రంగా: చూడమ్మా! అయితే ఓ పని చేద్దాం.

రాణి: చెప్పు డాడీ- నువ్వా పెళ్ళికి ఒప్పుకుంటే నేను దేనికైనా రెడీ-

నౌక: అహహ.. ఇక్కణ్ణుంచి డైలాగులు మారిపోనాయండీ. అల్లిట్టా అనుకోలేదు.

రాణి: (కోపంగా) నీకెందుకు మా గొడవ?

నౌక: ఆయ్. సిత్తం.

రంగా: చూడమ్మా. ఇప్పుడు ఆ కుర్రాడు-అదే చంద్రమోహన్-వస్తున్నాడు కదూ-

రాణి: (వాచీవైపు, గుమ్మం వైపు చూస్తూ) ఔను డాడీ. మీతో మాట్లాడి... అసలీపాటికి వచ్చేస్తూ వుండాలి.

రంగా: సరే... అతను నీ డబ్బును ప్రేమిస్తున్నాడో, నిన్ను ప్రేమిస్తున్నాడో ఓ చిన్న పరీక్ష పెట్టి తేల్చుకుంటాను. పరీక్షలో అతను నెగ్గితే పెళ్ళి జరిపిస్తాను. లేదంటే లేదు..

రాణి: ఒ.కె. డాడీ- ఇంతకీ ఏమిటా పరీక్ష?

రంగా: (నవ్వుతూ) చెబుతాగా-

(నౌకర్ని పిలిచాడు.)

ఒరే ఇలారా!

నౌకరు: (దగ్గరగా వచ్చి వినయంగా) అయ్యా

రంగా: నువ్వు కాసేపు అవతలకి పో. ఆ తలపాగా ఇటిచ్చి వెళ్ళు.

రాణి: ఏమిటి డాడీ- ఇదంతా.

రంగా: చూడమ్మా! నేనిప్పుడు ఈ ఇంటి నౌకర్ని. ఆ చంద్రమోహన్ వస్తాడు కదా. నేను నౌకర్ లాగా నటించి వాడి నిజ స్వరూపం తెలుసుకుంటాను.

రాణి: (గతుక్కుమని) అవన్నీ దేనికి డాడీ. ఆయన మంచివారు.

రంగా: డైలాగులు వద్దు- తొరగా... నువ్ అట్లా చూస్తుండు- ఒరే నువ్ బయటికి పో-

నౌకరు: (కండువా ఇస్తూ) ఎందుకొచ్చిన ఖర్మ బాబూ తమరికి ఇదంతా-

రంగా: పోరా- పో- ఆ అబ్బాయి వచ్చే వేళైంది. నువ్వెళ్ళు.

నౌకరు: (బయట్నుంచి పరుగెత్తుకు వస్తూ) ఆ అబ్బాయెవరో గాని వచ్చేత్తన్నారండీ.

రంగా: (గుసగుసగా) నువ్ లోపలికి పోరా- అమ్మాయీ నువ్ కూడా వెళ్ళు- వెళ్ళమ్మా.

నాన్నగారు పుత్ర పీనాసి వెధవ పీనుగని విన్నాను- నిజమేనా?

(రంగారావు రియాక్షన్)

రంగా: (రోషంగా) ఎవడూ చెప్పింది- ఆయన మారాజు- మారాజు.

చంద్ర: ఎవరో అన్నార్లే- ఆయనకు అనుమానపు రోగం వుందనీ.

రంగా: ఆఁ!

చంద్ర: పుత్ర ఛండాలపు మనిషి అనీ

రంగా: (తడబాటు) ఆఁ!

చంద్ర: (నొత్తి పలుకుతూ) ఛస్తే పుట్టడనీ, పుడితే చావడనీ,

రంగా: (తల మీద చెయ్యి పెట్టుకుంటాడు.)

చంద్ర: లోగడ దాయాదుల ఆస్తి చాలా అప్పనంగా కలుపుకున్నాడనీ...
అహ అయినా అవన్నీ మనకి అనవసరం అనుకో-

(తలుపు పక్కన నిలబడ్డ రాణి ఇక భరించలేక బయటికి వచ్చింది- అతని మాటలకి అడ్డం పడుతూ)

రాణి: హాయ్! మోహన్-

చంద్ర: హాయ్! రాణీ- సారీ రాణీ- కొంచెం లేటైంది. ఆ! బైదిబై ముసిలోడు కొంపలో లేడుటగా. నే వస్తానని చెప్పలేదా-

(భయం భయంగా తండ్రి వంక చూసింది. మోహన్‌కి సైగలు చేసింది. కాని అతను అందుకోలేదు.)

రాణి: మా డాడీ- మా నాన్నగారు ఇక్కడే వున్నారు. ఇంతకు ముందు...

చంద్ర: ఉంటే కనబడ్డేం- వాడేం వల్లపూసా- యమకింకరుడిలా వుంటాడు కదా-

రాణి: మోహన్... మోహన్-!

రంగా: (గొంతు సకిలించి) అబ్బాయి గారికి కాఫీ తెచ్చివ్వండి అమ్మగారూ- వచ్చి శానా సేపైంది.

(రాణి మెల్లగా వెళ్ళలేక వెళ్ళలేక లోపలికి వెళ్ళింది.)

చంద్ర: ఇంతకీ మీ అయ్యగారు మంచివాడే నంటావ్-

రంగా: చిత్తం. దాన కర్ణులండీ-

చంద్ర: అబ్బో- ఇంకా

రంగా: మంచి మనిసండీ- బాగా డబ్బు కూడా వుందండీ-

చం(ద: వుంది కానీ ఏం లాభం- ఖర్చు పెట్టే బుద్ధి వుండద్దూ- ఇంత డబ్బుండి- ఇంత
పెద్ద కొంప వుండి ఏమిటి లాభం? సోఫాలు, కుర్చీలు, (ఫిజిడేర్ లూ, ఫ్యాన్లూ- దర్జాగా వుండద్దూ-
రంగా: పిత్తం- ఆరికి భేషజాలు వచ్చవండీ-
చం(ద: అఘోరించాడులే- పీవాపివెధవై వుంటాడు- ఇదుగో రంగన్నా-
రంగా: అయ్-
చం(ద: మనం ఈ ఇంట్లో అడుగు పెట్టాక చూడు- దీవి వరసే మార్చేస్తాం. వేల వుండదు-
రంగా: మరి ఎట్టాగండీ-
చం(ద: అంతా తివాసీ పరిచేస్తాం-
రంగా: అయ్.
చం(ద: ఈ పవ్వాపి కుర్చీలు విసిరి పారేస్తాను.
రంగా: బాబో వద్దండీ- నా కిస్తే ఇంటికి తీసికెళ్తానండీ-
చం(ద: పో- తీసుకుపో- కావలిస్తే ఇప్పుడే పట్టుకుపో-
రంగా: మరీ అంత పేరాశ వద్దులెండి. తర్వాతే తీసికెళ్తా.
చం(ద: పులి చర్మంతో సోఫాలు కుట్టించి, ఏనుగు దంతంతో కిటికీలు చేయిస్తా-
రంగా: అయ్ బాబోయ్
చం(ద: గు(రపు జూలుతో కంబళ్లు వేయిస్తా-
రంగా: (ఆశ్చర్యంగా) అమ్మో- అమ్మో
చం(ద: (కుర్చీలోంచి లేచాడు.)
క్వీన్, మల్లె, మరువం, చేమంతి-
చిన్న పొదరిల్లు- అందులో అమ్మాయి గారు- బుల్ బుల్ సంగీతం- నేను మధువు తాగుతూ... తాగుతూ... పాడుతూ... ఆడుతూ... తూలుతూ... చందమామని చూస్తూ-
రంగా: వున్న మామని ఏం చేస్తావ్ బాబూ-
చం(ద: ఛీ! వాడి సంగతి ఎత్తకు- పానకంలో పుడకలా వాడెందుకు మధ్యన-
రంగా: అదేటండీ! ఆయనే కదా యజమాని పాపం!
చం(ద: యజమానీ, గిజమానీ జాన్తా నై. మనం వచ్చాక మనమే అన్నీ. ముసలి పీనుగ ఏదో మూల పడుంటాడు.
రంగా: అంతేనంటారా-
చం(ద: రంగన్నా- నిన్ను మా(తం జా(గత్తగా చూసుకుంటా- నాకో చిన్న సహాయం చేసి పెట్టాలి.
రంగా: ఏమిటి బాబూ-
చం(ద: ఎట్లా మాట్లాడితే మీ అయ్యగారు బోల్తా పడతాడో చెప్పాలి- రాణికి నేను రాజుని కావాలి-
రంగా: చెబుతా- చెబుతా!
చం(ద: కావాలంటే ఈ వందా అడ్వాన్స్‌గా వుంచు.

(రంగారావు రియాక్షన్)

రంగా: అబ్బే వద్దు... వద్దు-
చం(ద: తీసుకో... తీసుకో
రంగా: దక్కిందే దక్కుడు దొంగ రాస్కెల్ (అనుకుంటూ వంద జేబులో పెట్టుకున్నాడు) అయ్య గారికి నా మాటంటే మహా చెడ్డ గురండీ!
చం(ద: అవన్నీ తెల్సులేవోయ్. సంగతి చెప్పు.

(రాణి వాలిక కరుచుకుంటోంది. కానీ ఏమీ చెయ్యలేక పోతోంది. చివరికి ఏమీ పాలుపోక)

రాణి: (లోపల్నుంచి) రంగన్నా- రంగన్నా!
రంగా: (ఉలిక్కిపడి) వస్తున్నానమ్మగోరూ-
రాణి: అయ్యగారికి కాఫీ ఇవ్వు.

(రంగారావు నినుక్కుంటూ లోపలికి వెళ్తాడు. ఇంతలో రాణి దూసుకు వచ్చి మోహన్ చెవి కొరికి వెళ్ళింది. రంగారావు కాఫీ కప్పుతో బయటికి వచ్చాడు. చం(దమోహన్ ప్లేటు మార్చాడు.)

రంగా: ఇదిగోనండీ కాఫీ-
చం(ద: నేను కాఫీ తాగను-
రంగా: కాఫీ తాగరా? భలే వారండీ!
చం(ద: కాఫీ- టీ- సిగరెట్ యివేం అలవాట్లు లేవు.
రంగా: విచి(తమే-
చం(ద: చూడు రంగన్నా- నువ్విక్కడ ఎన్నేళ్ల నుంచి పని చేస్తున్నావ్?
రంగా: పుట్టినకాడ నుంచి-
చం(ద: నువ్వు యిన్నేళ్లుగా వీరి ఉప్పు, పులుసు తింటూ- వాళ్లంటే ఎంత అభిమానంగా వుండాలి?
రంగా: అభిమానం లేకేమండీ- భలేవోరే-
చం(ద: కాదు రంగన్నా- నువ్వు వయసులో పెద్దవాడివి. నీకు నేను చెప్పతగినవాణ్ణి కాదనుకో- ఇందాకట్నుంచి మీ అయ్యగారిని నేను నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే నువ్వు వింటూ వూరుకుంటావా? తప్పు కదూ?
రంగా: అదేటండీ-
చం(ద: నేను ఎవరో పరాయివాణ్ణి. మీ అయ్యగారి మీద ఈగవాలితే చంపెయ్యద్దూ. పైగా వంద లంచం ఇస్తే తీసుకుంటావా?
రంగా: అయ్ బాబోయ్.
చం(ద: నేను ఈ ఇంటికి అల్లుడిగా రాబోయే ముందు ఇక్కడి మనుషుల్ని, వాళ్ల తత్వాల్ని జా(గత్తగా తెల్సుకోవాలనుకున్నాను. అందుకే ఈ నాటకం ఆడాను- నీ బండారం తెలిసిపోయింది. వంద రూపాయిలు ఇస్తే నువ్వు ఇంటి గుట్టంతా బయట పెడ్తావ్. ఏం?
రంగా: ఆ(! (నివ్వెరపోయాడు)
చం(ద: నీ లాంటి నౌకర్లని క్షణం కూడా వుంచకూడదు.
రంగారావుగారు దేవుడి లాంటివాడు. వాళ్లమ్మాయి దేవత-
రంగా: నాయనా చం(దమోహన్-
చం(ద: ఇహ నువ్వేం చెప్పద్దు. నిన్ను క్షణం కూడా పనిలో వుండనివ్వను. నీ సంగతంతా వారికి చెప్పేస్తాను. యు ఆర్ డిస్మిస్డ్.

(లోపల్నుంచి రంగన్న గాభరాగా పరుగెత్తుకువచ్చాడు.)

నౌకర్: అయ్యా! నా పొట్ట కొట్టకండి. నాకేం తెలియదు. రేపొద్దున మీరు నన్ను తీయించేస్తే నా పని బజారౌతుంది. అయ్యగారే ఈ నాటకం ఆడారు.
చం(ద: ఆ(! ఏమిటి నువ్వనేది-
రంగా: ఔనల్లుడు- నీకు చిన్న పరీక్ష పెట్టాను. నేనే రాణి తం(డిని- రంగారావుని.
చం(ద: నమస్కారం. కాదు పాదాభివందనం.
రంగా: ఛ. ఊరుకోవోయ్- ఆ మాటకొస్తే నీ కాళ్లు కడగాల్సింది నేను.

(రాణి ఫక్కున నవ్వింది)

---

## అమెరికాలో జీవితం: నవ్వులు - పువ్వులు

1. నేను రొటీన్ గా పరీక్షించుకోవడానికి డాక్టర్ గారి ఆఫీసులో వుండగా మా వారు నన్ను కలుసుకున్నారు. మేము అక్కడినుండి బయటకు పోయి ఏదైనా తిని యింటికి వెళ్ళిపోదామని నిశ్చయించుకుని మా వి వేర్వేరు కార్లు అవటంచే నేనే ముందు రెస్టారెంటుకు రావడం జరిగింది. నన్ను చూసి వైట్రెస్ 'మీ ఒక్కరికేనా డిన్నర్' అడిగింది. "నేను! నేను! మేము యిద్దరం. ఒక్క నిముషం ఆగండి! అనగానే ఆవిడ ముఖంలోని తబ్బిబ్బు చూసి నా ఆకారం గుర్తుకొచ్చింది. కారణం: నేను 8½ మాసముల గర్భవతిని కనుక.

2. ప్రశ్న: తాజమహల్ కట్టడానికి అయిదు సంవత్సరములు ఎందుకయింది?
సమాధానం: అది ప్రభుత్వంచే కట్టబడింది గనుక.

3. "బేస్ బాల్ గేము మొగవాళ్ళకే సాధ్యమైనది? ఎందువల్ల?
"వాళ్ళకు నిదానంగా అర్థం అయ్యే స్పోర్ట్సు అదొక్కటే గనుక."

— సిరిపురపు రామకోటేశ్వరరావు.. FLUSHING, NY.

న్యూజెర్సీ కథల పోటీలో 150/- గెలుచుకున్న రచన

# కర్ఫ్యూ

—ఉపద్రష్ట సాయి

ఎప్పుడూ రణగొణ ధ్వనులతో రద్దీగా కనిపించే నగరం వీధులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎవరి గూళ్ళలో వాళ్ళున్నారు. మత కలహాల పర్యవసానంగా జరిగిన హత్యలవల్ల చెలరేగిన కల్లోలాన్ని అదుపులోకి తేవడానికి కర్ఫ్యూ విధించారు. ఉన్న ఫళాన కర్ఫ్యూ ప్రకటించడంతో వున్న వాళ్ళు ఇబ్బంది పడక పోయినా బీద బిక్కీ, బిచ్చగాళ్ళు, కూలీలు మాత్రం విలవిల లాడిపోతున్నారు. ఏనాటి కానాడు రెక్కల కష్టం చేసి చేతిలో పడిన డబ్బుతో కడుపులో కొంత పడేయడానికి వెచ్చాల కొట్లకు పరుగెట్టే జనం, అటు కూలీ పోయి, ఇటు డబ్బూ లేక పోవడంతో ఆకలితో విలవిలలాడుతున్నారు. ఎందు కొచ్చిన ఈ గొడవలు అని విసుక్కుంటున్నారు. పెద్ద వాళ్ళువెలాగో సర్దుకున్నా పిల్లలు మాత్రం ఆకలి దెబ్బకు తట్టుకోలేక పెద్దగా ఏడుస్తున్నారు.

ఈ నేపథ్యంలో పోలమ్మ దిక్కుతోచకుండా కూర్చుంది. ఇప్పుడో మరో క్షణమో కూలిపోయేలా వున్న పాడుబడ్డ భవనం వాకిట్లో పిల్లలతో కూర్చున్న పోలమ్మ అక్కడికి వచ్చి నెల రోజులే అయింది. రోడ్డు మీద మూటలు మోసే భర్త ఐదేళ్ళ క్రితం లారీ క్రింద పడి పోయాడు. తర్వాత అక్కడక్కడా ఇంటి పనులు చేస్తూ బతికే పోలమ్మ మూడు నెలల క్రితం తీవ్రంగా జబ్బు పడి పని చెయ్యలేని స్థితిలో, మరో గత్యంతరం లేక పిల్లల కోసం ముష్టెత్తుకోవడం ప్రారంభించింది. వున్న ఏరియాలో అడుక్కోవడానికి మనసు అంగీకరించక పోవడంతో కొత్త ప్రాంతానికి వచ్చిన పోలమ్మ ఒక నిర్మానుష్యమైన పాడుపడిన భవనంలో ఒక వారగా ఆశ్రయం ఏర్పరుచుకుని బతుకుతోంది.

పోలమ్మ పిల్లలు గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్నారు.

వారి బాధ చూస్తే ఆకలితో చచ్చిపోయేలావున్నారు. ఒక రోజు... కాదు... రెండు రోజుల బట్టీ తిండిలేని వాళ్ళు ఏడవడం సహజమే. పైగా కొడుకు ఏడేళ్ళవాడు, కూతురు ఐదేళ్ళపిల్ల. ఇద్దరూ ఆకలి తట్టుకోలేని పిల్లలు. కడుపు కింత పెట్టడానికి పోలమ్మ దగ్గర ఏమీ లేదు. నిన్న పొద్దున్నించి కర్ఫ్యూ అమలులో వుండడం మూలాన అడుక్కోవడానికి వీలుపడ లేదు. నిల్వ వుంచుకుని తినే పరిస్థితి కాదు పోలమ్మది.

మరిప్పుడెలా? ఎలాగైనా పోలీసుల కళ్ళు కప్పి, జవాన్ల కళ్ళు కప్పి వీధిలో ఏ చెత్త కుండీలోనైనా వెతికి రెండు ముద్దలు పిల్లలకు తెచ్చి పెట్టవచ్చు. మరి పోలీసుల కంట పడితే... చావు ఖాయం. తర్వాత తన పిల్లలు అనాధలై పోతారు. వాళ్ళ అదృష్టం బాగుంటే పోలీసుల కంట పడకుండా రెండు ఎంగిలాకులు దొరికినవి తీసుకు వస్తే పిల్లలు బతికి పోతారు. ఒక వేళ తను పోలీసుల కంట పడి చనిపోయినా తల్లిగా తన కర్తవ్యం చేస్తూ చచ్చి పోయానన్న తృప్తి మిగులుతుంది అనుకుంది పోలమ్మ.

అప్పటికే చీకటి ముసురుకు వచ్చేసింది. ఆలస్యం చెయ్యకూడదనుకుని మెల్లగా అటూ ఇటూ చూస్తూ గోడవారగా జరుగుతూ దూరంగా కనిపించే ఒక పెద్ద కాంపౌండ్ గేటు దగ్గరున్న చెత్త కుండీల దగ్గరికి వెళ్ళింది పోలమ్మ. ఆ కాంపౌండ్‌లో ఇరవై ఫ్లాట్స్ వున్నాయి. కనుక తప్పకుండా తినడానికి దొరుకుతుందని పోలమ్మ నమ్మింది. పోలమ్మ చేతులూ కాళ్ళూ వణుకుతున్నాయి. గుండె వేగంగా కొట్టుకుంటూంది. ప్రాణాలను అర చేతిలో పట్టుకుని వేగంగా చెత్త కుండీలో వెతుకుతున్న పోలమ్మ ఠక్కున ఆగింది. ఆ క్షణంలో పోలమ్మ కళ్ళు మెరిసాయి. అరిటాకులో చుట్టచుట్టి కొంచెం అన్నం, కూర, పచ్చడి, గారెలు కనిపించాయి. ఎవరింట్లోనో తినలేక పారేశారు. అదృష్టవంతులు- ఎంత గొప్ప వాళ్ళో వాళ్ళు. అనుకుంటూ ఆ ఆకును చుట్టి చీరలో దాచుకుంది- నిజానికి పోలమ్మ కూడా బాగా ఆకలిగా వుంది. అందులో కొంచెం తను తినేస్తే... అనుకుంది. కానీ మనసు ఒప్పుకోలేదు. ముందు పిల్లలు... తర్వాతే... మిగిలితేనే తను... అనుకుంది పోలమ్మ... ఇంతలో ఎక్కడో దూరంగా పోలీసు విజిల్ విని పించింది. పోలీసు జీప్ హెడ్ లైట్లు కనిపిస్తున్నాయి. కనిపిస్తే కాల్చేస్తారు. ఠక్కున డస్ట్ బిన్‌లో దాక్కుంది పోలమ్మ.

మరి కొంచెం సేపట్లో విజిల్ చప్పుడు ఆగింది. జీపు వెళ్ళిపోయింది. మెల్లగా డస్ట్ బిన్ లోంచి బయటపడ్డ పోలమ్మ తన గూటికి చేరుకుంది.

మరి కొంచెం సేపట్లో, ఆకలితో ఏడుస్తున్న పిల్లలు ఏడుపు మానేశారు. కానీ, ఆకులో ఒక్క మెతుకు కూడా లేకుండా తినేశారు.

పోలమ్మ కడుపులో ఆకలి మంట లేచింది.

'రెండు ముద్దలు తనకు మిగిలుంటే బాగుండేది' అనుకుంది. కానీ ఏ తల్లైనా, బిడ్డల ఆకలి తీర్చి, మిగిలితే తను తినాలనుకుంటుంది.

మర్నాడు మహానగరానికి తెల్లవారింది.

ప్రొద్దునే కర్ఫ్యూ సడలించడంతో నగరంలో మళ్ళీ రణగొణ ధ్వనులు ప్రారంభమయ్యాయి. జనం వేగంగా తిరుగుతున్నారు. కానీ పాడుపడిన భవనం వరాండాలో పడుకున్న పోలమ్మ పిల్లలు మాత్రం లేవలేదు. పొద్దెక్కినా లేవని పిల్లలను లేపడానికి ప్రయత్నించిన పోలమ్మకు తెలియదు, వాళ్ళు రాత్రే చచ్చిపోయారని.

తను వాళ్ళకి పెట్టిన అన్నంలో విషం కలిసుందని.

విషయం తెలిసిం తర్వాత పోలమ్మ గుండెలు బాదుకుంది. ఆ రెండు ముద్దలూ తిననందుకు తనను తాను తిట్టుకుంది. ●



సమాజంలో సంస్కృతి ఏ కొద్దిమంది చెప్పు చేతల్లో వశమైనప్పుడు కంటే, ప్రజలందరి సొత్తూ ఎప్పుడవుతుందో, అప్పుడే కళ, విజ్ఞానం, సారస్వతం వికసించి రాణిస్తాయి. శాస్త్రం, సాహిత్యం సామాన్య జనుల నిత్య జీవితంలో ఒక భాగమైపోయి, వారి ఆశలతోనూ, ఆశయాలతోనూ, కోర్కెలతోనూ ప్రతిబింబిస్తుంది.

— పుప్పల లక్ష్మణరావు

సేకరణ: తవుటు నాగభూషణం

YOUTH FORUM 1sr

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and has answers elsewhere in this issue. The focus this month is India's many Fairs and Festivals. There is perhaps not a single day in the Indian calendar that a fair or festival is celebrated. Some are confined to remote villages and some are so big the whole country participates, adding to India's vast diversity and way of life.

1. What is the significance of Vasanta Panchami?
2. The Khajuraho Dance Festival is set against what backdrop?
3. What is the "color throwing" festival?
4. Which former Portugese colony is the site of many Chrisitian festvals?
5. What is the significance of Baisakhi?
6. During Ramzan, muslims are permitted to eat at only what time of the day?
7. In Kerela, which festival involves at least 30 elephants?
8. On Raksha Bandhan, brothers and sisters reaffirm their bonds. How?
9. During the ten days od Dussera, which battle is comemorated?
10. What is the significance of the lights on Deepawali?
11. The Rajasthani festival of Teej honors which Gods?
12. In the Jagannath temples of Orissa, the Rathyathra festival honors what event?
13. What unique fair coincides with the wedding of Arjuna and Draupadi?
14. Which other unique festival is celebrated by both Hindus and muslims?
15. Which festival lends itself entirely to snakes?
16. Lord Rama's birth is celebrated by which festival?
17. What is promised to the devotee who stays up all night on Shivaratri?
18. During Makar Sankranti, which festival makes people run to their rooftops?
19. Why are bonfires lit at dawn on the first day of Pongal?
20. In the northern region of Ladakh, the Hemis Festival celebrates whose birthday?

ANSWERS ON P. 31

---

Telugu Jyothi's Question of the month

Q : Which city in the world attracts most visitors in the world ? ANSWER IN MAY 91

**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*


# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)
Morristown**

## 539-7433

**FINE EXOTIC INDIAN CUISINE**
**A MAGICAL DINING EXPERIENCE**
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
• • • • •
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
• • • • •
We Arrange For Private Parties, Birthdays, Weddings
• • • • •
Full-Service On & Off-Premise Catering
• • • • •
Parties & Corporate Functions - All Occasions
• • • • •
Complete Take-Out Service




## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

"కౌసల్యా సుప్రజా రామా
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూలా
కర్తవ్యమ్‌దైవమాహ్నికమ్"

అని కమ్మని కంఠంతో శ్రీ రామచంద్రునికి మేలుకొలుపు పాడతారు - శ్రీమాన్ కిళాంబి జానకి రామాచార్యులవారు ఆయన నిత్యవిధుల్లో అదే ప్రథమం. తూరుపు తెలవారక ముందే లేచి, అవశిష్టాలన్నీ ముగించుకుని, గోదావరిలో స్నానం చేసి అక్కడే సంధ్యావందనం చేసి, గోదావరి జలంతో కలశం తీసుకుని ఆ కొండపై వేంచేసి వున్న శ్రీరామచంద్రుణ్ణి మేలుకొలిపి, అభిషేకిస్తారు. అప్పటికే వారి శ్రీమతి లేచి, దేవాలయ సింహద్వారం ముందు వాకిలి తుడిచి, కడిగి, ముగ్గులు పెట్టి, పతిరాకకోసం ఎదురు చూస్తూ వుంటుంది. వారి సుప్రభాత సేవతో శ్రీ సీతారాములూ, వారితోపాటు ఆ గ్రామ ప్రజలూ లేచి వారి వారి కర్తవ్యాలకు వుపక్రమిస్తారు.

ఆ ఊరిపేరు కోవెలకొండ, గోదావరి ఒడ్డున కొండమీద వుంది కోవెల. దాని కిందవున్నది వూరు. ఆ కోవెలను బట్టే ఆ వూరికి ఆ పేరు. ఆచారి గారంటే ఆ వూళ్ళో అందరికీ అమిత భక్తి, గౌరవం. ఎవరింట శుభం వచ్చినా, కష్టం వచ్చినా, ఆచారిగారే నడుం కట్టాలి. ఎవరికి ఏ మాత్రం నలత చేసినా ఆచారి గారే మందు ఇవ్వాలి. ప్రేమతో ఎవరు ఎంత ఇచ్చినా ఆనందంగా స్వీకరించేవారు.

భక్తితో శ్రీరాముడికి ప్రజలు అర్పించే కానుకలూ, చేయించే సేవలతో ఆలయం ఆదాయం బాగా పెరిగింది. స్వామి వారికి నగలు చేయించారు. ఆచారి గారు కూడా రెండు పూటలా తింటున్నారు. ఇదంతా 'ఆ శ్రీరామచంద్రుడి దయ' అని ఆయన నమ్మకం.

"మనూరిలా బాగుపడిందంటే ఆ కొండరాముడి దయ" అని ప్రజల నమ్మకం. ప్రజల్లో భక్తి పెరిగింది. దేవాలయాన్ని కూడా వృద్ధి చేశారు. కొండపైకి వెళ్ళడానికి మెట్లు వేయించారు. స్వామివారి నిత్య సేవల కోసమని కొంత భూమినీ, అర్చకుల భుక్తికోసమని కొంత భూమినీ దానం చేశారు కొందరు శ్రీమంతులు. రెండు పూటలా స్వామివారికి సేవలూ, ప్రతి ఏటా కళ్యాణం బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.

** ** **

ప్రభుత్వాలు మారాయి. ప్రజలే ప్రభువులయ్యారు. 'దేవుడి నగలూ భూమీ పూజారి దగ్గర వుండకూడదు' అవన్నీ ప్రభుత్వానివే అన్నారు. పూజారికి నెలకు యింత జీతం అని ఏర్పాటు చేసి - రెండు పూటలా సేవలు చేయమన్నారు. ప్రజల్లో కూడా వెనకటి భక్తి తగ్గి, భయం పెరిగింది. వారు చేసిన నేరాలకూ, పాపాలకూ ఈ జన్మలోనే శిక్ష అనుభవించాల్సి వస్తుందన్న భయం కలిగినప్పుడు అది భక్తిగా మారేది. అలా ఎక్కువగా భయపడేవారిలో ప్రథముడు ఆలయ ధర్మకర్త. పూజారికి జీతాలు ముట్టవు. అర్చనలు మాత్రం జరగాలి. గుడికి ఒక్క భక్తుడురాకపోయినా, రోజుకు 8 గంటలు ఆలయం తెరిచి వుంచి - పూజారి అక్కడ వుండాలన్నారు. ఇవన్నీ అమలులోకి వచ్చే నాటికి పెద్ద ఆచారిగారికి వయసు మళ్ళింది. వారి అబ్బాయి రాఘవాచారి హయాం వచ్చింది. తండ్రికి రాముడి మీద భక్తి సన్నగిల లేదు. కొడుక్కి సన్నగిలడం మొదలైంది. ఇల్లు గడవడం దుర్భరం అయింది. ఈ తరాల భేదాన్ని చూస్తున్న వారి అబ్బాయి జానకి రాముడు ఎప్పుడూ తండ్రినీ, తాతనీ ఎదిరించేవాడు. "ఆ కొండరాముడు ఎవరికీ ఏమీ చేయడు, మనమే మనకు చేసుకోవాలి. వేరే మార్గం చూసుకోవాలి. ఈ కొండనీ, వూరినీ వదలి పోదాం" అనేవాడు.


"పోదామయ్యా... ఆ రోజువస్తే ఆ శ్రీరామచంద్రుడిలా మనమూ ఏ అడవులకో పోదాం" అని వూరడించేవారు పెద్ద ఆచారిగారు.

** ** **

వారు పస్తులుంటున్నారని ఆ శ్రీరామచంద్రుణ్ణి పస్తులు వుంచలేరు గదా! ఊరినిండా అప్పులు చిల్లర కొట్లో బాకీలు - అయినా, వున్నంతలో స్వామికి ఏ లోటూ రానిచ్చేవారు కాదు.

"వెచ్చాలకొట్లో అప్పు ఇవ్వనన్నాడు" అంటూ మనవడు వచ్చాడు.

"సరేనయ్యా. ఆ రాముడితోపాటు మనమూ




వనవాసం వుంటాం" అన్నారు తాతగారు.

"మీరుంటే వుండండి. నేను మాత్రం ఈవూళ్ళో వుండలేను" అన్నాడు మనవడు.

"లేదు నాయనా - తరతరాలుగా ఆ శ్రీరామచంద్రుణ్ణి సేవిస్తున్న వంశం మనది. మా తాతగారి నించి మా నాన్నగారూ- ఆయన్నించి నేనూ - నానించి మీ నాన్న - మీ నాన్న నించి నువ్వూ స్వామిని సేవించాలి."

"నేను మాత్రం అది చేయలేను. నా బతుకు నే బతగ్గలను" అని వూరువదిలి పెట్టి పోయాడు.

"పిచ్చిగారూ!" అంటూ వెనకింటి కరణంగారి కోడలు పిలిచింది గోడ అవతలనించే - ఆచారి గారి భార్య వెళ్ళింది ఆమె దగ్గరకు.

"ఈ బియ్యం తీసుకోండి - డబ్బులు నేను పుట్టింటికి వెళ్ళేప్పుడు ఇస్తే చాలు" అని రెండు కుంచాల బియ్యం ఇచ్చింది - అత్తచాటు కోడలు - దొంగతనంగా.

ఆది తెలిసిన పెద్ద ఆచారిగారు -

"చూశావయ్యా! ఆ రామయ్య పంపాడు" అని పొంగి పోయాడు.

"కానీ - ఇలా ఎంత కాలం జరుగుతుంది? జీతాల్లివ్వరు - నౌకరీ చెయ్యాలి. పూజారి ఏం తింటున్నాడో ఎవ్వరికీ అక్కరలేదు. ఈ వుద్యోగంలో వుండలేం - వేరే వుద్యోగానికి పోలేం" అని బాధపడ్డాడు తండ్రి.

"పోనీరా, ఆ రామయ్యకి మన సేవలు అక్కర్లేదు - అని ఆయనే అనుకుంటే, మనల్నే ఎక్కడికైనా పంపి, వేరే మార్గం చూపించకపోడు" అన్నారు పెద్ద ఆచారి గారు.

"ఎలాటి రోజులు వచ్చాయి?" అని వాపోయింది శ్రీమతి. ఆమెకి యిప్పుడు కొండపైకి ఎక్కి వెళ్ళి గుమ్మం కడిగే ఓపిక లేదు.

అందుకని మెట్లు కడిగి, ముగ్గు పెట్టడానికి ఓ పని మనిషినికుదిర్చారు ధర్మకర్తగారు. జీతం ఆమె అడక్కుండానే ప్రతి నెలా ఒకటో తారీఖు రాకుండానే ఆమెకు ముట్టచెప్పేవారు ధర్మకర్తగారు. ఆమెను వదిలేసి భర్త దుబాయ్ వెళ్ళి పోయాడని - ఆమె మీద ధర్మకర్తగారికి ప్రత్యేకమైన జాలి, అభిమానం.


ఉన్నట్టుండి ప్రభుత్వ విధానాల్లో మార్పువచ్చింది. దేవుడికీ, భక్తుడికీ మధ్య పూజారి అనవసరం అని శాసనం వచ్చింది. వచ్చే భక్తులు కానుకలు ఎలాగూ హుండీలో వేస్తారు. గుమ్మం కడగడానికి పని మనిషి వుందా! చాలు. ఈ పూజారి సుప్రభాతమ్ పాడకపోతే ఆ దేవుడు నిద్రలేవడా? అసలు అందుకోసం ఓ మనిషి ఎందుకు? జీతం దండగ - టేపు రికార్డరు ఆన్ చేయడానికి ఆ పనిమనిషి చాలు అని ప్రభుత్వానికి రాశారు ధర్మకర్తగారు (దేవాదాయ మంత్రి ఆయనకు స్వయంగా అల్లుడే!). ఆయన సూచన ప్రభావమే ఆ శాసనం.

** ** **

ఆరోజు కోవెలకొండ గ్రామంలో శ్రీరామాలయంలో సుప్రభాత క్యాసెట్ ప్రారంభం!

ధర్మకర్తగారితో వుండే మొహమాటంతో వూరంతా గుడి దగ్గర చేరారు. వుద్యోగం పోయినా, 'రామదాసు'గా రాఘవాచారిగారూవచ్చారు. జానకి రామాచార్యులు గారు - కదల్లేక రాలేదు.

తెలుగు కళాసమితి న్యూజెర్సీ కథల పోటీలో
సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ




"ఏమండీ, పాప గొలుసు పోయిందండీ" శ్రీమతి ఇల్లు అదిరిపోయేలా కేక పెట్టింది. నా గుండె ఆగిపోయింది. గొలుసు పోయిందా? ఇందాకనే కదా. పాప బారసాల కోసం గొలుసు బయటకు తీసింది. బారసాల అయిన తరువాత ఇద్దరం పాపను తీసుకుని గుడికి వెళ్ళొచ్చాం. ఇంతలో ఈ ఉపద్రవం.

"ఏమండీ! గొలుసు పోయిందండీ. మా నాన్నగారు మన పాపకి ప్రేమతో చేయించిన గొలుసు పోయిందండీ. ఇందాక పాపకు పెడుతూ పరీక్షగా చూశాను. ఎంత బాగుందో. నా దృష్టే తగిలి వుంటుంది."

"అబ్బా, కాసేపాగు. నన్నాలోచించనీ. అసలు గొలుసు ఎన్ని గంటలకు పెట్టావు?"

"అయిదుగ ంటలకు"

"బారసాల సమయంలో చూసిన గుర్తుందా?"

"వుందండీ. నేను చూశాను. ఒకసారి గొలుసు గొనుకు పట్టుకుంటే నేనేతీసి సరిగా సర్దాను"

"మనం గుడికి వెళ్ళేముందు వుందో, లేదో చూశావా?"

"ఏమో! అప్పుడు చూడలేదండీ? ఎక్కడ పడి పోయిందో ఏమో?"

శ్రీమతి కళ్ళవెంట నీళ్ళు. అవునుమరి. నాలుగు గంటలలో దగ్గర దగ్గరగా నాలుగు వేలు నష్టం. ఎక్కడన్నా పడిపోయిందేమోనని ఇల్లంతా వెదికాను. దొరకలేదు. ఎన్నో ఆలోచనలు. అసలు బారసాలకొచ్చిన వాళ్ళు ఎవరన్నా పాప మెడలో నుండి గొలుసు తీసివేశారేమో? ఛ. అలా జరిగి వుండదు!! కాకపోతే చుట్టు పక్కల పిల్లలందరూ వచ్చారు. అందరూ సరదాగా అల్లరి చేశారు. ఎవరన్నా పిల్లలు తీసుకుపోయారేమో? ఎవరినని అడుగుతాం? ఏం చేయాలో పాలు పోవటం లేదు. గొలుసు గుడికి వెళ్తున్నప్పుడు కాని, గుడిలో కాని పడిపోయిందేమో? అదే అయి వుంటుంది. ఇప్పుడయితే రోడ్ల మీద అంత జనం వుండరు కాబట్టి దొరకడానికి అవకాశం వుంది. మళ్ళీ తెల్లవారితే ఎవరికి దొరికితే ఎవ్వరు తెచ్చిస్తారు? శ్రీమతికి చెప్పి టార్చ్‌లైట్ తీసుకుని గొలుసు కోసం వెతుకుతూ గుడికి బయలుదేరాను. దగ్గర దగ్గరగా మా ఇంటికి ఒక అరకిలోమీటరు దూరం వుంటుంది గుడి. ప్రపంచంలోని నీరసమంతా నన్నే ఆవహించింది. ఎంత సరదాగా గడిచింది సాయంత్రం! ఇలా జరుగుతుందని అనుకున్నాడా తను? అంతా కలలోలా వుంది. నిజంగా కల అయితే ఎంత బావుంటుంది. మళ్ళీ నాలుగు వేల రూపాయిలు సంపాదించి పాపకి గొలుసు చేయించాలంటే ఎంత కష్టం. ఒకవేళ చేయించినా ఈ నష్టం ఎలా పూడుతుంది? ఈ గొలుసు కూడా వుంటే. అప్పుడు రెండవుతాయి కదా. బుర్రలో ఆలోచనలు సుడులు తిరుగుతున్నా కళ్ళు మాత్రం రోడ్డును నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఇదేమి ఖర్మమో. ఏది చూసినా గొలుసులాగానే కన్పిస్తుంది. అయినా గొలుసు ఇప్పటికే ఎవ్వరికన్నా దొరికిందేమో? నాదంతా అనవసర ప్రయాసేనా? ఎవ్వరో ఆ అదృష్టవంతుడు? అవును మరి. ఒక్క క్షణంలో నాలుగు వేల రూపాయిలు అప్పనంగా చేతిలో పడుతుంటే అదృష్టం కాక ఏమిటి? అదృష్టమా, పిండాకూడా? ఎవ్వరో కష్టపడి కడుపు కట్టుకుని డబ్బులు సంపాదించి తమకు వస్తువులు చేయించుకుంటే అది దొరికింది కదాని స్వంతం చేసుకోవటమేనా? స్వంతం చేసుకుని వాళ్ళేం సుఖపడతారు? అది ఆ వస్తువు స్వంతదారుకి అప్పగిస్తే వచ్చే తృప్తి ముందు ఆ సుఖం ఏపాటి? అలాంటి మంచి బుద్ధున్న వ్యక్తికి ఆ గొలుసు దొరికితే? అబ్బా నాదెంత అదృష్టం? అయినా ఒకవేళ అలా దొరికినా అది అతను నాకెలా అందచేయగలడు? పోలీస్ స్టేషన్‌లో అప్పగిస్తే సరి. పోలీసులు గొలుసు దొరికిందని ఊరంతా ప్రకటించి నాకు అప్పగించుతారు. అబ్బా ఎంత బాగుంది ఈ ఆలోచన? అయినా నా పిచ్చికాని ఇదేమన్నా రామరాజ్యమా? గొలుసు దొరకగానే పోలీస్ స్టేషన్‌లో అప్పగించటం పోలీసులు దానిని తనకివ్వటం. గొలుసు దొరికినవాడే దాన్ని కాజేస్తాడు. లేదంటే వాడు ఒకవేళ నిజాయితీగా పోలీస్ స్టేషన్‌లో ఇచ్చినా పోలీసులు దాన్ని నొక్కేస్తారు. కలికాలం. ఒకవేళ నిజంగా నాకు ఒక గొలుసు దొరికితే నేనేం చేస్తాను? పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలా? అమ్మో . అలా ఎప్పటికీ చేయకూడదు. పోలీసులు తినేస్తారు. తనే వూరంతా ఎనౌన్స్‌మెంట్ ఇప్పించి గొలుసు సొంతదారు రాగానే గుర్తులు అడిగి వాళ్ళదే ఆ గొలుసు అని ఖచ్చితంగా తెలుసుకుని వాళ్ళకప్పగిస్తాడు. అవును తను అలాగే చేస్తాడు. నిజంగా చేస్తాడా? ఒకవేళ ఈ రోజు దొరికితే తను అలా చేయగలడా? ఒక్క క్షణం ఆలోచన. ఉహూ. అలా కాదు. ఇవ్వాళ నా గొలుసు పోవటం కారణంగా నాకు నాలుగు వేల రూపాయిలు నష్టం వచ్చింది. అందుకని వాళ్ళ దగ్గర నాలుగు వేలు తీసుకుని వాళ్ళ గొలుసు వాళ్ళకిచ్చేస్తాడు. అవును మరి. ఇతరులు నిజాయితీగా లేకపోవటం కారణగా నాకు నాలుగు వేలు నష్టం వచ్చింది. ఆ నాలుగు వేలను నేను నా నిజాయితీ పెట్టుబడితో సంపాదించటం తప్పు కాదు.

గుడి దగ్గరికి వచ్చేసింది. గుండె వేగం హెచ్చింది. గుడిలో మేము తిరిగిన ప్రదేశాలన్నీ వెతికాను. చెప్పులు పెట్టిన చోట, కాళ్ళు కడుక్కున్న బావి దగ్గర, ప్రదక్షిణం చేసిన దారిలో నవగ్రహాల దగ్గర, అన్ని చోట్లా వెదికాను. గొలుసు దొరకలేదు. నిరాశే మిగిలింది. ఇవ్వాళ లేచినవేళ బాగోలేదు. కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి బయలుదేరాను. అన్నట్లు ఆ పక్క మండపములో కూర్చుని ప్రసాదం తిన్నాం.

అక్కడ వెదకలేదు. అప్పుడు గుర్తుకొచ్చింది. గబాగబా వెళ్ళి వెదికాను. ఉహూ లేదు. మళ్ళీ వెనక్కి బయలుదేరాను. అప్పుడు కన్పించింది. ధగ, ధగా మెరుస్తూ మండపం మెట్ల మీద, మా గొలుసుకాదు, కాసులు పేరు చీకట్లో కూడా తళతళలాడి పోతూంది. నా గుండె ఒక్క క్షణం ఆగిపోయి మళ్ళీ కొట్టుకోవటం ప్రారంభించింది. చాలా క్యాజువల్‌గా వంగి గబుక్కున తీసుకుని జేబులో వేసుకున్నాను. అరచేతుల్లో కూడా చెమట్లు పడుతున్నాయి. చుట్టు పక్కల చూశాను. ఎవరన్నా నన్ను గమనించారేమోనని ఎవ్వరూ నన్ను చూడలేదు. పరుగు పరుగున గుడిలో నుండి బయటకు వచ్చాను. ఇంటికి వచ్చేవరకూ మనసు, మనస్సులో లేదు. ఇంట్లోకి వచ్చి తలుపులు వేసేసి అమ్మయ్య అనుకున్నాను. శ్రీమతి హడావుడిగా ఎదురు వచ్చింది. "ఏమండీ! గొలుసు దొరికిందా?" అప్పుడు జేబులో నుండి బయటకు తీశాను కాసుల పేరును. "దగ్గర, దగ్గర ఆరు కాసులకంటే ఎక్కువ వుంటుంది. మన గొలుసు కోసం వెతకటానికి వెళితే ఇది దొరికింది. లేచిన వేళా విశేషం"

శ్రీమతి కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూస్తోంది. కాసుల పేరును వేలికి తగిలించుకుని విలాసంగా వూపాను. "అంటే మనమే దీన్ని వుంచుకుందామనీ పాపమేమోనండీ!"

"పిచ్చిదానా! వుంచుకుందామా ఏమిటి? వుంచేసుకుంటున్నాం. మన గొలుసు పోయింది. ఎవ్వ రికో దొరికింది. కానీ వాళ్ళు దాన్ని మనకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారా, చేశారా? చేయరు. దాన్ని ఆనందంగా దాచి పెట్టుకుంటారు. ఆ డబ్బుతో చక్కగా ఎంజాయ్ చేస్తారు. ఎవ్వరికో లేని నిజాయితీ కారణంగా మనం నష్టపోతున్నాం. మనం నిజాయితీగా వుండి ఎవ్వరినో ఎందుకు లాభ పర్చాలి? పోయిన మన వస్తువు చిన్నదే కావచ్చు. దొరికింది పెద్దదే కావచ్చు. కానీ నిజాయితీకి చిన్నా, పెద్ద అనే తారతమ్యాలు లేవు. నిజాయితీ అంటే నిజాయితీనే. పిచ్చి, పిచ్చి ఆలోచనలు కట్టి పెట్టు. నాకు అన్నం కూడా తినాలనిపించటం లేదు. పక్క వేసెయ్యి" ఆనందాన్ని ఎంత దాచుకుందామన్నా దాగటం లేదు. శ్రీమతి పక్క సర్దుకుని కెవ్వున

కేక వేసింది. "ఏమండీ! మన గొలుసు మంచం మీదే వుందండీ" పరుగున బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాను. మా గొలుసు ఇంట్లోనే వుంది. ఇల్లంతా మూలమూలలా వెతికాం కానీ మంచం మీద చూడలేదు. "ఇందాక నిజాయితీ గురించి ఉపన్యాసం ఇచ్చారు కదా. ఇప్పుడేం చేస్తారు?" అన్నట్లు వుంది శ్రీమతి చూపు. నవ్వేస్తూ చెప్పాను. "మన అదృష్టం మన ముఖాన ఈ కాసుల పేరు దొరకాలని వ్రాసి వుంది కాబట్టి అది దొరికింది. లేకపోతే మన గొలుసు ఇంట్లో వుంటే మనకి కన్పించక పోవటం ఏమిటి? దాని కోసం నేను గుడి దగ్గరికి వెళ్ళటం ఏమిటి? అక్కడ ఇది దొరకటం ఏమిటి? అంతా మన అదృష్టం. సిరి తానంతట తాను వస్తుంటే వద్దంటారా ఎవరైనా?"

* * *

తెల్లవారింది. నాకు హడావుడి ఎక్కువయింది. ఆఫీసుకు వెళ్ళేముందే కాసుల పేరును, నాకు తెలిసిన కంసాలికి చూపించి విలువ కట్టించాలి. దాన్ని వీలయినంత త్వరగా అమ్మేయాలి. సరిగ్గా భోజనం కూడా చేయకుండా బంగారం షాపుకి పరిగెత్తాను.

"కొంచెం. ఈ గొలుసు విలువ కట్టండి" కంసాలికి అందిస్తూ చెప్పాను. అందుకుంటూనే అన్నాడు అతను "దొరికిందా ఇది?" 'అవును, కాదు' అన్నట్లుగా తల వూపాను. "ఇది బంగారం కాదండీ. పైన బంగారం పూత పూయించారు. అంతే. ఈ మధ్య ఇటువంటివి ఎక్కువయ్యాయి" దాన్ని తిరిగి నా చేతిలో పెడుతూ అన్నాడాయన. రోడ్డు మీదకు వచ్చాను. మత్తంతా దిగిపోయింది. నిస్సత్తువగా వుంది. ఎందుకింతలా దిగజారిపోయాను? మా గొలుసు పోయినప్పుడు. నిజాయితీ గురించి వున్నతంగా ఆలోచించాను. ఏదన్నా గొలుసు దొరికితే అనుకోగానే, నాకు జరిగిన నష్టాన్నీ భర్తీ చేసుకోవాలనుకున్నాను. నిజంగానే దొరకగానే నెపం ఎదుటి వాళ్ళ మీద పెట్టి నా నిజాయితీని సమర్థించుకున్నాను. మా గొలుసు కూడా దొరకగానే అదృష్టం విధి అంటూ నా నిజాయితీని చంపేశాను. అన్నిటికంటే ఆఖరి మెట్టు. ఆ గొలుసు బంగారందీ కాదు అని తెలియగాన్నే నేను నిజాయితీని గురించి మళ్ళీ వున్నతంగా ఆలోచించటం ప్రారంభించాను. ఆలోచనలను అణగదొక్కేస్తూ, ఆఫీసుకు బయలుదేరాను.

---

## || వపన్షే తరువాయి

గుడి మెట్ల దగ్గర వేదిక. దానిపైన టేపు రికార్డరు. బస్తీనించి వచ్చే టేపును దానిలో వుంచి స్విచ్ 'ఆన్' చేస్తే వూరంతా వినబడేలా లౌడ్ స్పీకర్లు. అన్నీ సిద్ధంగా వున్నాయి. ఆ కార్యక్రమం పూర్తయ్యే వరకూ విద్యుత్ సరఫరాను ఆపడానికి వీల్లేదని ప్రభుత్వ హుకుం. రాజధాని నుంచి అధికారులు వచ్చి, తాము తెచ్చే టేపుతో ప్రసారాన్ని ప్రారంభించాలి.

రావలసిన కార్లూ జీపులూ రావలసిన వేళకన్నా రెండు గంటల ఆలస్యంగా వచ్చినా జనం అంతా అలాగే వున్నారు. అది భక్తికాదు. ఆ 'వింత' కళ్ళారా చూద్దామని ఆశ. మార్గ మధ్యలో మంత్రిగారిని ఎవరో కిడ్నాప్ చేశారట! అంచేత వారి కింది అధికారి కె.జె. రోమన్‌గారు (ఓ మంత్రిగారి అల్లుడు) స్విచ్ ఆన్ చేస్తారట.

ఆయన జీపుదిగారు. వారిని రాఘవాచారి చూశారు. ఆయనా రాఘవాచారిని చూశారు. కానీ ఈయనలో చలనం లేదు. రాఘవాచారి చకచకా ఇంటికి కదిలాడు.

"ఏం నాయనా! వచ్చేశావు?" అని ..గారు తండ్రి.

"ఇంకా ఎందుకక్కడ? ఆ భ్రష్టుడు నీ మనవడు వచ్చాడు. డబ్బుకోసం, హోదా కోసం దాన్నెవత్తినో పెళ్ళాడేసివాడు! జానకి రాముడు - జాన్ రోమన్ గా - పేర్చు మార్చుకుని, మతం మార్చుకుంటే గుర్తు పట్టలేమనుకున్నాడు!" అని విసుక్కున్నారు రాఘవాచారి.

"ఎవరు? నా జానకి రాముడా?" అని పొంగిపోయారు పెద్ద ఆచారిగారు.

"ఆ... ఆ... ఆయనగారే ఈ ప్రసారాన్ని ప్రారంభించేది!"

"రామయ్యా! బాలయ్యా! ఈ దయ చాలయ్యా. నిన్ను సేవించే భాగ్యం ఈ తరానికూడా ప్రసాదించావు" అని చేతులెత్త మొక్కారు ఆచారిగారు. దూరం నించి స్పీకరులో వినబడింది ఎవరో, ఎక్కడో, ఎప్పుడో పాడిన సుప్రభాతమ్.

కవుసల్యా సుపరజా రామా - పూరవా సందియా పరవర్తతే
ఉత్తిష్ట నరసార్దూలా కర్తవియం దైవమాన్నికమ్-"

---

కల్పనా సాహిత్యం తీపి వస్తువులా వుంటే బాగా చెల్లిపోతుంది. కారంగా వుంటే ఫరవాలేదు. కాస్త మెల్లగానైనా పోతుంది. ఎటొచ్చీ చేదుగా వుంటే చెల్లడం కష్టం. ఎంచేతంటే నిజం చేదుగా వుంటుంది. చేదు తిని జీర్ణించుకున్నవాళ్లే ఆరోగ్యవంతంగా వుంటారు.

— బలివాడ కాంతారావు


# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

## LAKSHMI PALACE
*********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics
(Limited to infants; children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# అది న్యాయమేనా!

''నలుగురూ ఏమన్నా అనుకుంటారేమోనని ఈ అక్కని చూడడానికి యింత దూరం రానక్కర్లేదురా! నువ్వు రాకపోయినా నేనేమీ అనుకోను''

వచ్చినప్పటినుండీ మొహం మాడ్చుకుని కూర్చున్న తమ్ముణ్ని చూసి చివరికా మాటంది విమల. వెంటనే మాట్లాడలేదు విశ్వనాథ్. అతని మొహం ఇంకా అలానే వుంది. తను కూర్చున్న గదిని పరిశీలించి చూస్తున్నాడు. గోడలు ఎన్నేళ్ళనాడో కట్టినట్టు పెచ్చులూడిపోయాయి. ఆ రూమ్‌లో తను కూర్చున్న కుర్చీ, ఓ పాత చెక్క బీరువా. అందులో ఏవో పుస్తకాలు, ఓ పక్కగా ఓ మడత మంచం. అంతకంటే మరేం లేవు. వెనక వంట గది వుంది.

ఇంటికి ఎదురుగా వున్న వేపచెట్టు నీడలో గోనె సంచి మీద కూర్చుని చదువుకుంటున్నారో, ఆడుకుంటున్నారో మరి, అక్క పిల్లలిద్దరూ! చాలా అనీజీగా వుంది విశ్వనాథ్‌కి! అక్కడ ఎదురుగా తన వైపే ఆప్యాయంగా చూస్తున్న అక్క మొహంతో సహా అన్ని చెప్పలేనంత అసహనాన్ని కలిగిస్తున్నాయి అతనికి. ఆ ఇద్దరు పిల్లలయితే మరీనూ. అసలు అక్కనొక్కదాన్నే అయితే ఎలాగోలా తను పోషించేవాడు కానీ ఈ ఇద్దరు పిల్లలూ!

''ఏంటిరా ఆలోచిస్తున్నావ్? పద్మ, పిల్లలూ బావున్నారా?'' ఎంతకీ మాట్లాడని తమ్ముణ్ని చూస్తూ అడిగింది విమల. ''ఆ'' అన్నాడు ముభావంగా. ''నువ్వీ అడవి మనుషుల మధ్య వుండడం నాకేం నచ్చలేదు-'' వున్నట్టుండి అన్నాడు. చిన్నగా నవ్వి వూరుకుంది విమల. ''మొన్న ఏలూరు నుంచి పెదనాన్న వచ్చారు. 'ఏంటిరా మగదిక్కు లేనిదాన్ని అలా వదిలేశావ్? నీకంత బరువైతే నాకు చెప్పకపోయావా నలుగురం కలసి మన మధ్యే దాని బతుక్కోదారి చూపించేవాళ్ళం...' అంటూ నన్ను చెడామడా అన్నాడు ''

విమలకి పట్టరాని కోపం వచ్చింది అతని మాటలకి. ''నలుగురూ కలిసి చందాలు వేసుకుని నా బతుకు బాగు చేయనక్కర్లేదు. నేనంత దిగజారిపోయి లేను. ఎక్కడైతేనేం నా ఉద్యోగం నేను చేసుకుంటున్నాను. నా పిల్లలను నేను పోషించుకుంటున్నాను. వాళ్ళకేంటి మధ్యన బాధ?'' విశ్వనాథ్ మళ్ళీ నోరు మెదపలేదు. పెదనాన్నతో పాటు తనకూ చివాట్లు పడినట్లు అర్థమయింది.

విమల భర్త ఈ మధ్యే ఓ యాక్సిడెంట్‌లో పోయాడు. అతని టీచర్ ఉద్యోగం ఆమెకి వచ్చింది. నాలుగయిదు నెలలు ఆ వూర్లోనే చేసిన విమల తనక్కడ ఒంటరిగా వుండలేనన్న విషయం తొందరగానే కనిపెట్టింది. ఆమెకి తననీ, తన పిల్లల్నీ పోషించుకోగల శక్తి వుంది. సంఘంలో తనూ ఓ మనిషిగా బతకగల మనస్థైర్యం వుంది. కానీ 'అయ్యో పాపం ఒంటరి ఆడది' అంటూ జాలి ఒలకబోస్తూ ఆమె ఆత్మవిశ్వాసాన్ని చిన్న బుచ్చే సమాజం! ''మీకేమన్నా అవసరం వుంటే నన్నడగండి! మొహమాటపడొద్దు. మనం మనం ఒకటే'' లాంటి మాటలతో దగ్గరకి రావాలని ప్రయత్నించే కొలీగ్స్... ఇంటి చుట్టు పక్కల మగవాళ్ళూ! ''నీకో పెద్ద దిక్కులా పడుంటాం'' అంటూ లేని బంధుత్వాలు కలుపుకుని వచ్చి తిష్ఠ వేసే బంధువులు! ఈ బాధలన్నీ పడ్డాక ఆమె ఈ నిర్ణయానికి వచ్చింది. అదిలాబాద్ జిల్లాలో వున్న ఓ చిన్న పల్లెటూరికి కావాలని ట్రాన్స్‌ఫర్ చేయించు కుంది.

ఎప్పుడో అయిదారు నెలలకోసారి అక్కని చూసిపోడానికి రావాలన్నా చిరాకు విశ్వనాథ్‌కి ఆ ఊరు రావాలంటే! అక్క ఏమనుకోదని తెలుసుకానీ నలుగురూ ఏమన్నా అనుకుంటారేమోననే భయంతోనే అతనప్పుడప్పుడూ అలా వస్తుంటాడు. ఆ రాత్రి భోజనం కూడా సరిగ్గా చెయ్యలేదతను. ఆ బియ్యం, కూరలూ బాగున్నట్టనిపించలేదు. రాత్రంతా ఆ మడత మంచం మీద అటూ ఇటూ దొర్లుతూనే వున్నాడు నిద్ర పట్టక. విమల మాత్రం చెరో పక్క పిల్లల్ని పడుకోపెట్టుకుని కింద చాప మీద నిశ్చింతగా నిద్రపోయింది.



వడ్లమూడి దుర్గాంబ

తెల్లారి లేచాక ఒళ్ళంతా నొప్పులుగా వున్నట్టనిపించింది విశ్వనాథ్‌కి. తన బ్రీఫ్‌కేస్ తెరచి బ్రష్ తీసి దాని మీద పేస్ట్ వేసుకుని బయటకొచ్చి తోమడం మొదలు పెట్టాడు. అతని మేనల్లుళ్ళిద్దరూ విచిత్రంగా చూస్తున్నారు అతన్నే! విశ్వనాథ్‌కి ఆ ఇద్దరూ కూడా ఆ మురికి మనుషుల్లో వాళ్ళలానే కనబడుతున్నారు.

హఠాత్తుగా అతనికో విషయం స్ఫురించింది. అక్క వున్న ఇల్లు పక్కమ్మటే దాన్ని ఆనుకుని అలాంటిదే మరో వాటా వుంది. అది మరీ పాడుబడినది లాగుంది. నిన్న తలుపు మూసి వుండడం వల్ల తను గమనించలేదు. ఈ రోజు తలుపు తెరిచి వుంది. ఆ బయట వున్న మట్టికుండలో చెంబుతో నీళ్ళు ముంచుకుని మొహం కడుక్కున్నాడు. తరువాత లోపలికెళ్ళి తన బ్రీఫ్‌కేస్ లోంచి టవల్ తీసి తడుచుకున్నాడు.

విమల తమ్ముడి చర్యలుగమనిస్తూనే వుంది. అవకాశముంటే క్యారియర్‌లో భోజనం కూడా తెచ్చుకునేవాడు! అతని మాటలలో, చేతలలో స్పష్టంగా కనబడుతోంది తన పట్ల, తన పిల్లల పట్ల అనాసక్తత! ఏదో తప్పనిసరి స్థితి! ఒక్కసారిగా చెప్పలేనంత నిస్పృహ ఆవరించిందామెని.

''అవునూ అక్కా, ఈ పక్క వాటాలో ఎవరైనా వున్నారా? తలుపు తీసి వుంది!'' తమ్ముడి ప్రశ్నతో ఆలోచనల్లోంచి తెప్పరిల్లిందామె.

''తలుపు తీసుందా! నిరంజన్ గారొచ్చినట్టున్నారు'' తనలో తనే అనుకుంటూ ''అవునురా! నిరంజన్ గారని.. ఏం పని చేస్తారో తెలీదు. ఎక్కువ వూళ్ళు తిరుగుతుంటారు... బాగా చదువుకున్న మనిషే! ఐదారేళ్ళ క్రితం లెక్చరర్‌గా చేశారట కూడా... మరి ఆ జాబ్ ఎందుకు వదిలేసారో తెలీదు...'' యథాలాపంగా అతని వివరాలు ఉత్సాహంతో చెప్పుకుపోతున్న అక్క వైపు అలాగే చూస్తున్నాడు విశ్వనాథ్.

అతని మనసులో ఏవో ఆలోచనలు! అక్క ఏ వ్యక్తి గురించీ ఇంతగా మాట్లాడదసలు. అసలామెకి మను

---

సమాజాన్ని గురించి మథనపడే వాళ్ళెప్పుడూ స్వార్థపరుల్లాగా సుఖంగా బతకలేరు. తమ సుఖం మాత్రం చూసుకునేవాళ్ళే సాధారణంగా సుఖంగా వుంటారు. అయితే, మొదటి రకం వాళ్ళ త్యాగాలతోనే ఎప్పటికైనా మంచి సమాజం అవతరించేది. ఆ సమాజ ఫలితాలను స్వార్థపరులుగా బతికిన వీళ్ళూ అనుభవిస్తారు. అటువంటప్పుడు, 'అది న్యాయమేనా' అనే ప్రశ్న కలగడం న్యాయమే.

షుల మధ్య వున్న బంధాల పట్ల నమ్మకం చాలా తక్కువ. అలాంటిది అతన్ని గురించి అంత ఇష్టంగా, ఉత్సాహంగా ఎందుకు చెబుతోంది? ఆమె ఇంకా చెబుతూనే వుంది...! ఒకవేళ తన తమ్ముడు ఈ క్షణంలో తన గురించి ఇలా ఆలోచిస్తున్నాడనే విషయం ఆమెకి తెలిస్తే... అలా మాట్లాడలేకపోయేది! అసలు మళ్ళీ తమ్ముడి మొహం చూడటానికి కూడా ఇష్ట పడేది కాదేమో!

"ఒరేయ్! నిరంజన్ గారి దగ్గర మంచి బుక్స్ వున్నాయి. నేను స్కూల్‌కి వెళ్తే నీకు మంచి కాలక్షేపం. చూస్తావా?" చివరగా అడిగింది. తలూపాడు! పుస్తకాల మీద ఇంట్రస్ట్‌తో కాదు, అతన్ని చూడాలని. అదీగాక తను ఇక్కన్నుంచి బయల్దేరేందుకు సాయంత్రం వరకూ బస్ కూడా లేదు.

విమల పిల్లలకి స్నానాలు చేయించి తనూ తయారయింది. అన్నం తినమంటే పొద్దున్నే ఆకలిగా లేదు అన్నాడు విశ్వనాథ్. పిల్లలకి పెట్టి, తను తిని, విశ్వనాథ్‌ని తీసుకుని పక్క వాటా వైపు దారి తీసింది విమల. వీళ్ళిద్దరూ లోపల అడుగు పెట్టగానే ఏదో రాసు కుంటున్న నిరంజన్ తలెత్తి చూశాడు. విశ్వనాథ్ చక చకా అతన్నీ ఆ రూమ్‌నీ ఓ క్షణంలో కలియజూశాడు.

అతనికి ముప్పై, ముప్పయి అయిదు మధ్యలో వుండొచ్చు వయసు. నిశ్చల తటాకంలా ఏ భావాలనూ పలికించని గంభీరమైన మొహం. గోధుమరంగు లాల్చీ, లుంగీలో వున్నాడు. మొత్తానికి ఆకర్షణీయమైన రూపం అనిపించింది విశ్వనాథ్‌కి. అతను కూర్చున్న కుర్చీ ముందు ఓ టేబుల్, దాని ముందు మరో కుర్చీ వున్నాయి. ఆ పక్కనే ఓ చెక్క బీరువా. దానికి రెండు అరల నిండా ఏవో బుక్స్ వున్నాయి.

విమల అతన్ని చూడగానే ప్రశాంతంగా చిర్నవ్వు నవ్వుతూ "నమస్తే నిరంజన్ గారూ! వీడు మా తమ్ముడు విశ్వనాథ్! నన్ను చూసి పోదామని కాకినాడ నుండీ వచ్చాడు" అంది విశ్వనాథ్‌ని చూపిస్తూ. అతన్ని చూడగానే అక్క మొహం ఒక్కసారిగా వెలిగినట్టని పించింది విశ్వనాథ్‌కి. "నమస్తే" అన్నాడు మర్యాద పూర్వకంగా నిరంజన్ మొహంలోకి చూస్తూ. "నమస్తే! కూర్చోండి" మిగిలి వున్న ఒక్క కుర్చీని చూపిస్తూ చెప్పాడు నిరంజన్. విమల తలుపునానుకుని నిలబడే వుంది. ఆ విషయం తనొక్కడే గుర్తించినట్టని పించింది విశ్వనాథ్‌కి. వాళ్ళిద్దరూ గమనించనట్టే వున్నారు.

"మా వాడికి బోర్‌గా వుందటండీ. మీ దగ్గర బుక్స్ వున్నాయి కదా! చూపిస్తాను రమ్మని తీసుకొచ్చాను" విమల చెప్పింది.

"మీరేం చేస్తుంటారు?" నిరంజన్ అడిగాడు.

"ఏదోలెండి! ఓ ప్రయివేట్ కంపెనీలో క్లర్క్" చెప్పలేక చెప్పినట్టుగా చెప్పాడు- అసలు చెప్పడం ఇష్టం లేనట్టుగా- చిన్నతనంగా కూడా ఫీలయ్యాడు విశ్వనాథ్.

"మరి నాకు టైమయింది. నేనెళ్తాను విశ్వం" తమ్ముడికి చెప్పి "వెళ్ళొస్తానండీ" అంటూ నిరంజన్‌కి కూడా చెప్పి వెళ్ళిపోయింది విమల.

"మీరే కాలేజీలో చేశారు లెక్చరర్‌గా! అక్క చెప్పింది లెండి మీరు లెక్చరర్‌గా చేశారని" విశ్వనాథ్ అడిగాడు.

"మీరుండే వూళ్ళోనే!" కాలేజీ పేరు చెప్పాడు నిరంజన్.

"అరె! నా భార్య చదివింది ఆ కాలేజీలోనే! మీరు అయిదారేళ్ళ క్రితం చేశారని చెప్పింది అక్క. బహుశా ఆమె మీ స్టూడెంట్ అయుండాలి"

"అలాగా! ఏం పేరు?"

తనేదో హడావుడి పడి పోతూ ఆశ్చర్యంగా మాటాడుతుంటే అతను నిదానంగా అలా ప్రశ్నించడం చూసిన విశ్వనాథ్ మొదటి సారిగా కొంచెం జంకాడు అతని మొహంలోకి చూసి.

"పద్మ! పూర్తి పేరు పద్మరాగిణి"

నిరంజన్ ఉలిక్కిపడినట్టు చూశాడు. ఆ పేరు అతని హృదయాన్నో కుదుపు కుదిపినట్టు అతని మొహమే చెబుతోంది. "తేనె రంగులో వుంటాయి కదూ ఆమె కళ్ళు!" అనుకోకుండా వచ్చిందా ప్రశ్న అతని నోటి వెంట.

"అవును" అన్నాడు విశ్వనాథ్.

"వెరీ బ్రిలియంట్ గాళ్! డిగ్రీతోనే ఆపేసిందా రాగిణి!"

మళ్ళీ అవునన్నట్టుగా తలూపాడు విశ్వనాథ్. రాగిణి ఇంకా చదవనందుకు నిరంజన్ ఎంత బాధ పడుతున్నదీ అతని మొహమే చెబుతోంది.

"స్టూడెంట్‌గా వున్నపుడు రాగిణిని చూసిన వాళ్ళెవరైనా ఆమె తరువాతి కాలంలో ఒక సాధారణ గృహిణిగా స్థిరపడుతుంది అంటే నమ్మరు! నేనింతవరకూ ఏ ఆడపిల్లలోనూ చూసి ఎరుగని ఆవేశాన్నీ, ఆశయాల్నీ, పట్టుదలనీ రాగిణిలో చూశాను..." అతను చెప్పుకుపోతున్నాడు కలలోలా! విశ్వనాథ్ మెదడులో ఏవో పొరలు విచ్చుకుంటున్న భావన! రాగిణికీ, ఇతనికీ అంత సాన్నిహిత్యముందా! రాగిణికి తనను పెళ్ళిచేసుకోవడం (అప్పుడు అసలా అమ్మాయికి పెళ్ళే ఇష్టం లేదట! అన్నారు!!) ఏ మాత్రం ఇష్టం లేదు. తల్లిదండ్రుల బలవంతం, అప్పటి వాళ్ళ ఆర్థిక పరిస్థితులూ ఆమెను ఒప్పుకునేలా చేశాయి.

రాగిణి తనతో పెళ్ళికి అంగీకరించకపోవడానికి కారణం ఈ నిరంజనేనా? అతని మనసులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. రాగిణిని ఎంతగా ప్రేమించక పోతే ఉద్యోగం కూడా వదిలేసి వైరాగ్యంతో ఈ అడవులెంట తిరుగుతాడు?

"బుక్స్ కావాలన్నారుగా!"

"ఆ!" ఉలిక్కిపడి సర్దుకుని లేచి ఆ బీరువా దగ్గరకెళ్ళాడు. "కింద వున్నాయి చూడండి తెలుగు నవల్స్! పైవన్నీ ఇంగ్లీషు బుక్స్!" నిరంజన్ ఆ మాట న్నాక విశ్వనాథ్ ఇంగ్లీషు పుస్తకాల వైపు కన్నెత్తయినా చూడకుండా తెలుగు పుస్తకాలు చూడసాగాడు. ఆ పుస్తకాల పేర్లూ వాటి రచయితల పేర్లూ ఎక్కడో విన్నట్టు వుంది గానీ అందులో ఒక్కటీ అతను చదివింది కాదు. చలం, కొడవటిగంటి, గోపీచంద్ నవలల నుండి శ్రీశ్రీ కవిత్వం, ఇంకా ఎవరెవరో అసలు తను పేర్లు కూడా వినని వారి కవిత్వం. పుస్తకాలన్నీ తిప్పుతున్న విశ్వనాథ్ చేతులు చలం 'మైదానం' దగ్గర ఆగిపోయాయి.

ఆ నవల గురించి రాగిణి తన ఫ్రెండ్‌తో చర్చించడం గుర్తొచ్చింది. అతను దాన్ని బయటకి తీయడం చూశాడు నిరంజన్. "!" రాగిణికి ఆ పుస్తకమంటే ఎంత ఇష్టమో! ఎన్నిసార్లు చదివి వుంటుందో లెక్కలేదు" ఒక్కసారిగా శరీరంలోని రక్త మంతా వేడెక్కినట్టనిపించింది విశ్వనాథ్‌కి. "చదివి తెచ్చిస్తాను" అంటూ అక్క ఇంట్లోకి వచ్చేశాడు. ముందు విమల అతని గురించి చెప్పినపుడు చాలా ఆసక్తి కలిగింది. అతని వివరాలన్నీ తెలుసుకోవాలనుకున్నాడు. కానీ ఇంకో క్షణం అతని ముందే వుంటే రాగిణిని గురించి అతను చెబుతుంటే తను వింటూ వుండలేడు. ఆవేశాన్ని ఆపుకోలేడు. అందుకే లేచి వచ్చేశాడు.

మధ్యాహ్నం విమల వచ్చేవరకూ ఆలోచనలతో పిచ్చెక్కిపోయింది విశ్వనాథ్‌కి. విమల కూడా నిరంజన్ కోసమే ఈ అడవిలో వుంటోందా! నిరంజన్ రాగిణి దక్కలేదనే ఇలా ఒంటరిగా వుండిపోయాడా! అతని ఆలోచనలన్నింటికీ ఈ రెండు అంశాలే కేంద్రం.

ఆ సాయంత్రం విమల రాగానే బట్టలు సర్దుకుని బయల్దేరాడు. వచ్చేస్తూ పుస్తకం ఇచ్చేయబోయాడు నిరంజన్‌కి. "వద్దు. నా గుర్తుగా దీన్ని రాగిణికి ఇవ్వండి" అంటూ తీసుకుని ముందు పేజీలో ఏదో రాసి ఇచ్చాడు. తనతో పాటు వస్తున్న ఆ పుస్తకం పరమ శత్రువులా కనబడుతోంది విశ్వనాథ్‌కి. వచ్చేసేప్పుడు అక్కతో కూడా పెళుసుగా మాట్లాడాడు "నీ కోసం నేనేదవడమే గానీ నీకేం మహారాణిలా బానే వున్నావ్" అంటూ.

'నీ మాట తీరే అంతలే!' అన్నట్టు ఆమె నవ్వి వూరుకుంది.

ఇంటికి రాగానే ఆ పుస్తకాన్ని రాగిణిముందు విసురుగా పడేశాడు. "ఏమిటిది? ఎక్కడిది?" అంది రాగిణి ఆశ్చర్యంగా.

ఆశ్చర్యంతో విశాలమై అమాయకంగా వున్న ఆమె తేనె కళ్ళను చూస్తోంటే అతనికి నిరంజనే కనిపిస్తు న్నాడు. "నీ ఫ్రెండ్ ఇచ్చాడు" అన్నాడు కసిగా.

ఆ మాట సరిగ్గా వినలేదు రాగిణి, పేజీ తిరగేస్తూనే.

చిరంజీవి రాగిణికి...

ప్రేమతో మాస్టారు

అని వుండడం చూసి కేకేసింది. "మా మాస్టారు కనిపించారా? ఎప్పుడు? ఎక్కడ?" అతన్ని వూపేస్తూ అడుగుతోంది. అతని మనసు లోపలికి తొలుచుకుంటూ పోతున్న అనుమానపు పురుగు! పైగా ఆ పురుగు 'నేనూహించింది నిజమే, చూశావా?' అంటూ రొద పెడుతోంది.

ఎప్పుడో ప్రేమించుకున్నది కాక, తన ప్రేమికురాలి భర్త సమక్షంలోనే "ప్రేమతో" అంటూ పుస్తకం కానుకగా పంపుతాడా? ఎంత ధైర్యం వాడికి? అటు వంటి కానుకను స్వయంగా తెచ్చి ఇవ్వడమెందుకంటే... ఈవిడ ప్రతిస్పందన ఎలా వుంటుందో చూడాలనే. చూశాడు. ఇక అనుమానం అక్కర్లేదు.

ఈ ఆలోచనలతో ఇంకా కసి పెరిగింది. "కనపడ్డాడు. నీ కోసం అడవుల వెంట విరహగీతాలు పాడుకుంటు న్నాడు" రాగిణి విప్పుక్కున అతని ముఖంలోకి చూసింది. ఆ ముఖం వికృతంగా వున్నట్టనిపించింది. "మా మాస్టార్ని గురించి ఇంకో మాటంటే వూరు కోను. మాస్టారులాంటి వాళ్ళుంటారని నీకు అర్థం కాదులే. నీలాంటి వాళ్ళు అంతా నీలాంటి వాళ్ళనే అనుకుంటారు..."

"ఆహా.. ఎంత గొప్ప మాస్టారు దొరికాడో! పెళ్ళయిన ఆడదానికి 'ప్రేమతో' అని రాసేవాడు మాస్టారా?"

"ఛీ!ఛీ! ఆడదాన్ని ప్రేమనీ ఒకే అర్థంలో చూసే నీలాంటి వాళ్ళతో మాట్లాడ్డమే అనవసరం" ఆమె కళ్ళలో కనిపించిన అసహ్యాన్ని చూసి మరీ మండి పోయింది అతనికి. మీద పడి కొట్టలేని పిరికితనంతో పిడికిళ్ళు బిగిస్తూ, పళ్ళు కొరుకుతూ వుండిపోయాడు.

మిగతా 17వ పేజీలో

....

---

మూర్ఖపు పట్టుదల కల బుద్ధిహీనుణ్ణి చివాట్లు వేయడం, మందమతికి బోధించడం- రెండూ నీటి మీద రాతలు వంటివి.

## ఆదర్శానికి ఆవలివైపు

సోమయాజుల సోదరులు

ఆ అనాథ శరణాలయం లోకి అడుగు పెడుతూ నాలుగవసారి తనని తాను ప్రశ్నించుకున్నాడు విశ్వపతి. "నేను చేస్తున్నది సరైన పనేనా" అని. అంతలోనే "ఎందుకు కాదు? ఒక అనాథకి తను ఆశ్రయం కల్పించాలనుకుంటున్నాడు. అదెంత గొప్ప ఆలోచన!" అని సమాధాన పరచుకున్నాడు.

నేరుగా వెళ్ళి దుమ్ముపట్టిన ఒక ఫైలు తిరగేస్తున్న ముసలాయన్ని అడిగాడు. "నేను ఇక్కడ నుండి ఒక అనాథని నాతో తీసుకువెళదామనుకుంటున్నాను మీ అనుమతితో"

ఆ ముసలాయన తన సర్వీస్‌లో ఇలాంటి వాళ్ళని చాలామందిని చూసాడు. నడి వయస్సు వచ్చే వరకూ పిల్లలు పుడతారేమోనని ఎదురుచూసి, విసిగి పోయి, అనాథ శరణాలయం నుండి పిల్లలను తీసుకువెళ్ళిన దంపతుల నెందరినో చూసాడు. కాని విశ్వపతి వయసు ముప్ఫై కూడా దాటలేదు. ఈ చిన్న వయసు లోనే అనాథని చేరదీసి పెంచాలనుకుంటున్నాడంటే ఇతడెవరో చాలా ఆదర్శవంతుడన్న మాట" అనుకున్నాడు.

విశ్వపతిని కూర్చోమని కుర్చీ చూపించి అడిగాడు.

"మీకు పెళ్ళయిందా?"

"అయింది. ఆరేళ్ళ క్రితం"

'ఓహో అయితే ఇతడు కూడా ఆరేళ్ళు ఎదురు చూసే వచ్చాడన్నమాట" అనుకున్నాడు.

"మీకు ఆడపిల్ల కావాలా, మగపిల్లాడు కావాలా?"

కొద్దిసేపు ఆలోచించి చెప్పాడు విశ్వపతి

"ఆడపిల్లే"

"ఓహ్! తల్లితండ్రులు ఆడపిల్లని కనడానికి భయపడుతున్న ఈ రోజుల్లో కావాలని ఆడపిల్లని కోరుకోవడం! నిజంగా ఇతడు చాలా ఉత్తముడు!"

ముసలాయన దృష్టిలో విశ్వపతి వ్యక్తిత్వం క్షణక్షణానికీ ఉన్నతమౌతోంది. అప్పుడే ఆ ముసలాయన టేబుల్ మీద గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి పెట్టింది ఒక పదేళ్ళ అమ్మాయి.

"ఏ వయస్సులో ఉన్న అమ్మాయి కావాలి?" అడిగాడు ముసలాయన ముంచి నీళ్ళగాసు అందుకుని.

"ఇప్పుడొచ్చింది చూసారా! ఆ అమ్మాయంత ఉండాలి" సాధారణంగా ఆ వయసు లో ఉన్న పిల్లలనే ఎందుకు తీసుకువెళతారో కూడా ముసలాయనికి తెలుసు. ఒకటి ప్రేమ అవసరం ఆ వయసులో పిల్లలకు బాగా తెలుస్తుంది. అటువంటి వాళ్ళని పెంచుకుంటే భవిష్యత్తులో తమ పట్ల ఎక్కువ విశ్వాసం, కృతజ్ఞత ఉంటుందనే హామీ. మళ్ళీ విశ్వపతే అన్నాడు.

"ఎవరినో ఎందుకూ? ఆ అమ్మాయినే తీసుకు వెళ్తాను" అని.

ఆ ముసలాయనకేం అర్థం కావడం లేదు. ఎవరు తీసుకెళ్ళినా, పిల్లలందరినీ పిలిచి లైన్లో నిలబెట్టి, కన్నూ, ముక్కు, తడిమి, ఒకసారి అటూ ఇటూ నడిపించి సకల పరీక్షలు చేసి తీసుకువెళతారు. అలాంటిది! ఇతడేమిటి ఇంత త్వరగా నిర్ణయం తీసుకున్నాడు?

"ఏమండి! నేను ఆ అమ్మాయని తీసుకెళ్ళ వచ్చా?"

"ఉండండి! మీకు కావాలన్నారు కాబట్టి నలుగు రైదుగురిని చూసి నచ్చిన పిల్లని తీసుకెళ్ళండి" అన్నాడు అతడు. వీలైనంత వరకూ విశ్వపతికి మేలు చేయాలని ఉంది ఆ ముసలాయనికి.

"వద్దులెండి. ఆ అమ్మయినే తీసుకువెళతాను" చెప్పాడు విశ్వపతి.

"ఆ అమ్మాయిని మీరు తీసుకు వెళ్ళలేరు"

"అదేం?"

"మరేం లేదు. ఆ అమ్మాయి మూగది. చూస్తు చూస్తూ అవిటిపిల్లని తీసుకు వెళ్తారా?"

"పర్వాలేదు. నేను ఆ అమ్మాయినే తీసుకు వెళ్తాను" స్థిరంగా చెప్పాడు విశ్వపతి. ఇక విశ్వపతి కేం చెప్పదలచుకోలేదు. అతడు డెస్కులోంచి ఒక అప్లికేషన్ ఫారం ఇచ్చి "ఇది నింపండి" అన్నాడు.

విశ్వపతి అప్లికేషన్ నింపుతుండగా అతడడిగాడు మీరొక్కరే వచ్చారేం? మీ భార్యను కూడా తీసుకు రావలసింది కదా?" నిజమేనేమో అనిపించింది విశ్వపతికి. తన భార్య రేణుని కూడా తీసుకు రావలసింది. ఈ అమ్మాయి రేణుకి నచ్చుతుందో లేదో! అంతలోనే సర్దుకున్నాడు. "ఏం పర్వాలేదు. తనకి ఈ సలహా ఇచ్చింది రేణు కాదూ! ఛాయిస్ ఈజ్ యువర్స్ అని కూడా అంది. ఇప్పుడు మాత్రం ఎందుకు అభ్యంతరం చెప్తుంది?' అనుకున్నాడు.

"పర్వాలేదండి నా నిర్ణయమే మా ఆవిడ నిర్ణయం" అని అప్లికేషన్ పూర్తి చేసి అతడిచేతి చేతికిచ్చాడు.

"సరే అయిదు వందల రూపాయలు చెల్లించి, మీరా అమ్మాయిని తీసుకు వెళ్ళవచ్చు"

విశ్వపతి అయిదు వందల రూపాయలు ఆ ముసలాయన చేతికిచ్చాడు. ఆ ముసలాయన లోపలికి వెళ్ళి పావుగంట తర్వాతఆ అమ్మాయితో బయటికి వచ్చాడు.

"నేను ఈ అమ్మాయికి అంతా వివరించాను. ఆనందంగా మీతో రావడానికి అంగీకరించింది. కనుక మీరు నిరభ్యంతరంగా ఈ అమ్మాయిని తీసుకు వెళ్ళవచ్చు" అని చెప్పాడు.

విశ్వపతి అతనికి థాంక్స్ చెప్పి ఆ అమ్మాయిని స్కూటర్ మీద ఎక్కించుకుని వెళ్ళిపోయాడు.

'ఒక క్షణం ఆ ముసలాయనికి దేవుడే ఆ రూపంలో వచ్చి తనని పరీక్ష చేస్తున్నాడా అనిపించింది. ఏమైనా ఇంతటి ఆదర్శవంతులని ఎక్కడా చూడలేదు' అనుకున్నాడు.

* * *

"రేణూ! చూడవోయ్! ఎవర్ని తీసుకొచ్చానో! నెలకి ఏభై రూపాయలిచ్చినా సరైన పనిమనిషి దొరక లేదని బాధపడుతున్నావు కదా! నీ సలహా ప్రకారమే అయిదు వందల రూపాయలకి పర్మనెంట్ పనిమనిషిని తీసుకొచ్చాను. నువ్వేమన్నా నీ నోట్లో నోరు పెట్ట డానికి ఈ అమ్మాయి మూగది కూడాను" ఇంట్లోకి అడుగు పెడుతూ భార్యకి చెప్పాడు విశ్వపతి. ○

---

భార్య:
"మీ పేరున ఒక కవరు వచ్చింది- 'పర్సనల్ అండ్ అర్జంట్ అని స్పష్టంగా రాసి వుంది"
భర్త:
"అలాగా ... అందులో ఏం రాసి వుంది?"

-వై. విజయ, విజయవాడ

---

## ఆకాశంలో ముషాయిరా

పి.రావ్ సారాయణ్

తొలకరి జల్లుల కవితలతో విన్న రాత్రి
ఆకాశంలో ముషాయిరా!
మేఘుడు సభదీర్చగా ప్రతి మేఘం
పాడి ఆడింది స్వేచ్ఛగా
మెరుపులే క్రొవ్వొత్తులై సభా వభాన్ని వెల్గించగా

'వహ్వా! వహ్వా!'లతో ఊగిపోతున్నాయ్ గుంపులు గుంపులు చెట్లు
చేతులు విరిగేట్లు కొమ్మలు కొడుతూనే వున్నాయ్ చప్పట్లు
ముషాయిరాను మోస్తున్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ గాలి
ఈదర పెడుతోంది; ఈలలు వేస్తోంది

ధరిత్రి 'బాలెంతరాలు' అభ్యంగన స్నానం పిదప
వీస్తున్న మట్టి తడిపిన వాసన
ఇప్పుడిప్పుడే తొంగి చూస్తున్న సూర్యుడి తొలికిరణం
భూమాత తడి తుడుస్తున్నది; పసుపు రాస్తున్నది

తడారవేసిన ప్రకృతి
తలలూపుతూ నీటి బిందువులు రాల్చుకునే చెట్లు
ఇక వాతావరణానికి 'పడిశం' పడితే చాలు
వర్షాకాలం వచ్చినట్లు
ఆకాశంలో ఎక్కడా కనబడడేం సూర్యుడు?
ఏ వల్లమబ్బుల గొడుగుల క్రింద తలదాచుకున్నాడో ఆ ధీరుడు?
ఒక్క చిరుజల్లుకే భూమి భూమంతా
మెత్తటి పిండిముద్ద
తొలి స్పర్శకే పులకరించిపోయిన ముగ్ధ!

రాత్రల్లా కవితాధారల్లో
తడిపి ముద్దయిన నల్లపక్షి ఎగరలేక
ఈ ఎర్రపూల చెట్లలో ఇరుక్కుపోయి
ఫ్లవర్ వాజైపోయింది
వర్షం యిప్పుడే ఆగిపోయినట్లుంది —
లోకం గుమ్మడి పాదై ఊగిపోయింది

---

16 వ పేజీ తరువాయి

మరుసటి రోజు పేపర్లో పడిన వార్త రాగిణిని తీవ్రంగా 'షాక్' చేసింది. "ఎదురు కాల్పులలో నక్సలైట్ నిరంజన్ మృతి" అతని దగ్గర పెన్నూ పుస్తకాలే తప్ప తుపాకీ తూటాలూ వుండవు. మెదడులో హృదయంలో స్వచ్ఛమైన స్పష్టమైన భావాలే తప్ప కుట్రలూ, కుహకాలూ వుండవు. సమాజాన్నీ, ప్రజల్నీ, జీవితాన్నీ అమితంగా ప్రేమించిన మనిషే తప్ప ఎవరికీ శత్రువు కాదు.

విశ్వనాథ్ రాగిణి పక్క నున్న పేప ... రాగిణిని 'షాక్' చేసిన వార్తేమిటో కనిపెట్టాడు.

నింపాదిగా. "అతని వాలకం, ఆ కొండ వుండడం నా కప్పుడే అనుమాన మొచ్చింది..." రాగిణి వొళ్ళు కంపించే అసహ్యంతో అతనికేసి చూడను కూడా చూళ్లేదు.

"ఇలాంటి విశ్వనాథాలున్న ఈ సమాజాన్ని బాగు చేయాలని మీ లాంటి అమూల్యమైన వ్యక్తులు ఇంత త్యాగాలు చేయాలా మాస్టారూ? ఇది న్యాయమే అనుకుంటున్నారా?" అన్న ఆలోచనతో రాగిణిలో ఒక దుఃఖ వీచిక ఎగిసింది. ఆ దుఃఖంలో అలా అనుకోవడం సక్రమమో కాదో ఆమె ఆలోచించలేకపోయింది. ●

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

---

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS


IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## NEWS



Sanjay Mudigonda, son of Dr. Krishnamoorthy Mudigonda, M.D., and Shakuntala of 10 Foxcroft Rd. Woodbury Hill, New Hartford, NY 13143 has stood third rank in New Hartford High School with SAT score of 1500 and ACT score of 31. He has also been a National Merit Scholar in 1990 and a member of the National Honor Society 9 - 12th grades. In addition, he has won History Award and Academic All American Awards and also a recipient of Presidential Academic Fitness Award. Sanjay has attended Cornell University Summer School and graduated with A and A+ grades. He plays for Varsity tennis in school, does volunteer work in Faxton Hospital and is a member of the Key Club. TFAS congratulates Sanjay and wish him good luck. Sanjay is our Youth Member.

---

8వ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనం జూలై 5,6 వ తేదీలలో జార్జియా రాష్ట్రంలోని అట్లాంటా నగరం లోని WORLD CONGRESS CENTER లో (Conference Hotel OMNI HOTEL at CNN CENTER) జరుగుచున్నట్లు మీకు విదితమే. పెక్కు సారస్వత, సాంస్కృతిక, కార్యక్రమముల ఏర్పాట్లు జరుగుచున్నవి. మీరందరూ తప్పక పాల్గొనగలరని విశ్వసిస్తున్నాము. కోరుతున్నాము వివరములకు: డా॥ వానపల్లి మంగరాజు, (404) 471-7928 శ్రీ కుమార్ నాదెళ్ళ (404) 973-0436, టి. రామచంద్రారెడ్డి (404) 863-5558 గార్లను పిలవండి: ఇందులో పాల్గొనడానికి మన సంఘ సభ్యురాలు శ్రీమతి ప్రభ మరువాడ (ITS services) ద్వారా ఏర్పాటు చేసిన బస్సు వివరాలు ఈ క్రింద ప్రచురించబడ్డవి. అందరూ ఈ ఏర్పాటును ఉపయోగించగలరని కోరుతున్నాము

Lv: New Brunswick Area: 7/4, Thursday at 7:00 AM
Ar: Valley Forge Area: 7/4, Thursday at 8:00 AM
Lv: Valley Forge Area: 7/4, Thursday at 8:30 AM
Ar: Atlanta, GA: 7/4, Thursday Night
Lv: Atlanta, Georgia: 7/6, Saturday evening
Ar: New Brunswick, NJ
Valley Forge, PA 7/7, Sunday in the morning

Rate:- Bus: $99 per person round trip.
Please Call: Prabha Maruvada, 1111 Independence Ct. West Lawn, PA 19609, (215) 670-2668 soon.
50% deposit by April 20th and with no refund.
You can also call for her for Hotel Reservations: Holiday Inn, I-85, Monroe Dr. 1944 Piedmont Circle N.E., Atlanta, GA 30324, (404) 875-3571.
$69/room, 2, 3 or 4 people. The hotel is only 5 minutes from the convention place.

తెలుగు కళా సమితి ద్వారా శ్రీ కొమరవోలు శివ ప్రసాద్ (ప్రఖ్యాత ఈల పాట కర్ణాటక సంగీత విద్వాంసుడు), పేరిణి నృత్య ప్రవీణుడు శ్రీ కళాకృష్ణ (శ్రీ నటరాజ రామకృష్ణ శిష్యుడు) గార్ల పర్యటన ఏప్రిల్ 27, 1991 నుండి న్యూయార్క్/న్యూజెర్సీ నుండి ప్రారంభమగుచున్నది. వారికి ఏప్రిల్ 2 నాటి కంతా H-1 వీసాలు వచ్చియున్నవి. వారితో పాటు వయొలిన్ పై పేరి శ్రీరామమూర్తి, మృదంగంపై డి.వి.యస్. సాయి రాం, తబలాపై ముక్కు శ్రీనివాసరావు గారలు కూడా పర్యటిస్తున్నారు. మీ ప్రాంతంలో ప్రదర్శన ఏర్పాటు చేయుటకు: శ్రీ కే.వి. రెడ్డి (718) 886-4647, శ్రీ భాస్కరరావు మూర్తి (201) 334-4586/ (201) 627-8245 గార్లను పిలవండి

A grand carnatic music tour of Mr. KOMARAVOLU SIVA PRASAD, the Whistle Wizard and the Perni Dance Exponent KALA KRISHNA (Disciple of Nataraja Ramakrishna of Hyderabad) accompanied by PERI SRIRAMAMURTHY on Violin, D.V.S. SAIRAM on Mridangam and MUKKU SRINIVASA RAO on Tabla, is being organized by the Telugu Fine Arts Society. They have received the H-1 visas as of April 2, 1991 and the tour will start with a program in New York/New Jersey on April 27, 1991. Details of the performances in other cities are being worked out. Please call: ( [illegible] 627-8245.

---

మన తెలుగు జ్యోతి నిధికి మీ అభిప్రాయములను వెలిబుచ్చారా? నిధి సేకరణలో తోడ్పడుతున్నారా?? మీ సహాయమును ఎల్లవేళలా ఆశిస్తున్నాము — తె.క.స.


Special offer: Get $5 off regular price of $29.95 per tape up to 3 hrs. with this coupon (limit 1 coupon per conversion. Offer expires 3/31/91). Extra copy $15.00 only.

RK VIDEO DUB PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
DIGITAL SYSTEM
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")

ASK FOR BELANI
R.K. VIDEO DUB, INC
60-15 ROOSEVELT AVE., WOODSIDE. N.Y. 11377
(718) 639-2881 • 1-800-734-0880 (Within N.Y.S.)
1-800-851-8514 (Outside N.Y.S.)

Or visit any of our following locations
QUEENS: R.K. VIDEO DUB. INC at SAM & RAJ 37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU
MANHATTAN: 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001 (212) 213-8457 11AM-5PM
BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP

FROM THE PRESIDENT.....

Let me start this note by thanking everyone who helped to make our Ugadi function on March 23 a successful one. Some of your names got into my list and I sent a thank you note to you, but some of you helped "casually" without being noticed. So, my dear "casual, anonymous, behind-the-screen" helpers, we are grateful to you! Like JFK's famous words, you are providing service to TFAS (community) rather asking what TFAS can do for you.

Like a tradition, last year's situation repeated again. We had to change the venue from Franklin High School (which had to be closed) to Sampson G. Smith School at the last minute. Fortunately, it was smooth because the schools were close to each other. We are grateful to the principals of the schools, Mr. Wade of Sampson G. and Mr. Westfield of Franklin High for prompt help in this matter. Also, thanks to Officer Mylo Thompson for watching our safety at the function, and Paul Lukas for enthusiastic help with arrangements, cleanup etc.. As I mentioned previously, Ramakrishna Chalikonda, being in close contact with these Somerset community folks, has been able to get excellent cooperation from them. He and his children, Uma and Sricharan, waited in the pouring rain and redirected people from Franklin.

The program started with the Ugadi feast that included Ugadi pacchadi (with sweet, bitter and sour tastes to remind us of the realities of life), tomato rice, mixed vegetable "koora", cucumber "pappu", "majjiga pulusu", coconut "pacchadi", potato "bonda", colorful "burfee", "perugu", pickles and potato chips; coffee and soda later. It was colorful, tasty and received good grades from most (there were a few who didn't like some items and told us so - sorry, I guess there is no such thing as 100% perfect). Towards the end, we were short of plates because we took only 500 plates expecting 350 attendees, the usual for Ugadi. There were 35 women who prepared food (I know there was atleast one gentleman who cooked but he was embarassed so he gave his wife's name instead of his; I think he should be proud) and many volunteers who served and cleaned.

We had a half-hour general meeting after the feast at which I gave an overview of TFAS objectives, activities, and some difficulties. In a nutshell, I said the objective is to facilitate the continuation of our great (Indian) values here through our second and future generations. We have identified several activities to achieve this and there are possibly other formulas we can consider. Some of our difficulties are getting building facilities to hold events and encouraging new volunteers to help and give relief to the overworked. Mahesh Saladi followed me with his remarks asking annual members to renew their membership or, even better, to become life members. Krishna Vemuri gave the financial status of TFAS. Srilata requested for "new faces" to come forward to participate in the cultural program. This has been a sensitive issue because it requires us to defer some programs by repeat artists to acommodate new blood. We hope members understand the difficulty.

Two questions came from the audience: one on our role in community activities and the other on the construction of our own building. Our role in local community activities has been limited since our clients are primarily the Telugu community. Telugu Jyothi is being used to facilitate help to the Telugu community and TFAS has the potential to do more. We welcome your ideas regarding this. As far as the building facilities are concerned, I believe this would be a big project for TFAS and there are other non-profit organizations pursuing such multi-million dollars projects. TFAS as an organization is not a member on these projects but provides any publicity or cooperation needed, and also some of our members are active in those projects.

The program started with a children's play "mastaru patlu", written and directed by Surendra (Bujji) Reddy. Then there were dances by children, light vocal, Ugadi poem, Panchanga Sravanam, and drama "Endaro Bandhuvulu - Andarikee Vandanamulu" directed by A. Sathyanrayana. At the end, momentoes were distributed to the participants by Ramakrishna Jonnada.

We had some bad news as well: the hall accoustics, possibly audio system problems, some folks who were anxious to exchange notes about life in general, some children free to do their jogging routine or try their paper airplane hobby -- these phenomena created an "at home" feeling during the program. Officer Thompson watched the children running through the corridors but wasn't sure what to do. I don't see a simple solution to this problem; such informality is a part of our culture and perhaps most don't mind it. It was suggested that we charge full price from children to discourage their presence but by doing so we may be missing the whole point of these activities. What do you think?

Because of some questions raised at the function, I want to clarify that we permit non-profit organizations free to publicize their cause at these functions. However, any commercial organizations can only do so by making some contribution to TFAS. We use our best judgment to follow these guidelines. Please note that at the Ugadi function, we had two non-profit and two commercial organizations in the foyer publicizing their products.

Some TFAS members asked me why TFAS did not sponsor the Nedunuri concert. We did consider holding the concert but not alone due to the past experience with Carnatic music concerts. We explored the opportunities to join others but could not. By the time you read this note, some of you would have attended the concert on March 31 sponsored by New Sounds and the North Jersey Music Lovers. As usual, we encourage your feedback on these matters. Thanks again for your participation.

Murty P Bhavaraju
President-TFAS

VOLUNTEERS FOR DINNER

Nirmala Akkapeddi
Sita Atluri
Vijaya Lakshmi Balu
Bharati Bhavaraju
Vijaya Chalikonda
Sridevi Chari
Krishna Dama
Sunanda Duggirala
Syamala Eleswarapu
Suchitra Irukulla
Savitri Jonnada
Santi Juluru
Lakshmi Kamalakar
Lakshmi Karra
Bharathi Kondisetty
Yamini Korpal
Leila Krishna
Chandrika Kumar
Bala Madduri
Bharathi Murthy
Jyothi Pamidimukkala
Anasuya Ramachandran
Prabha Raghunath
Jyothi Rao
Roja Dharma Rao
Satyaveni Rao
Prema Reddy
Thulasi Sadasiviah
Vijaya Lakshmi Saladi
Susila Sannuti
Srilata Rao Shah
Uma Sharma
Vasu Tadikonda
Lakshmi Vanguri
Sudha Viswam
Padam Yadavalli

HELP FROM YOUTH

Sastry Appajosula
Rajita Bhavaraju
Vasudha Bhavaraju
Sricharan Chalikonda
Uma Chalikonda
Padma Jonnada
Madhavi Karra
Ramesh Karra
Aparna Kolli
Anitha Murthy
Lakshmi Rao
Usha Raghunath
Gayathri Yadavalli

OTHER HELP

Ramakrishna Chalikonda
Kalpana Chamarthi
Ramana Munagala
Malathi Nair
Kidambi Raghunath
Mahesh Saladi
Krishna Vemuri
Eswara Venugopal
AND MANY OTHERS
WHO ARE UNLISTED!

PROGRAM MC

Geeta Viswam

CHILDREN'S PLAY

Surendra (Bujji) Reddy
Praşanthi Reddy
Padmaja Bommareddy
Krishna Atluri
Anju Rao
Lata Ballem
Chetana Gupta
Pranathi Reddy
Vamsi Atluri
Vinay Krishna
Sriram Kosuri
Sunil Irukulla
Laxmi Sharma

DANCES

Radhika Akkapedi
Jyothi Rao
Jayanthi Rao
Lata Ballem

MUSIC


B. Srinivas

PANCHANGA SRAVANAM

Chalapathi Sarma

DRAMA

Appajosyula Sathyanarayana
K.V.R. Chary
Devulapalli Sudha
Murukutla Rajagopal
Yerraguntla Raghunatha Rao
Ravinoothala Ramana Rao
Burra Nagendrudu
Eleswarapu Ramakrishna
Manikonda Venkata Chalapathi
Madduri Bala
Avatapalli Seetha
Avatapalli Srisudha





# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Chains
Rings
Coins
Bars
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE


**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Excellent Workmanship**
- **Reasonable Price**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# ఇప్పుడూ ఇక్కడా



—పాపినేని శివశంకర్

**నీలిమ తీవ్రంగా ఆలోచిస్తోంది తన గదిలో కూర్చుని. రేపు స్కూల్లో బొమ్మల పోటీ. ఏం బొమ్మ వెయ్యాలి? ఎంత ఆలోచించినా తట్టటం లేదు. ఇంతకు ముందు వేసిన బొమ్మలు చాలా వున్నాయి. కొన్నిటికి బహుమతులు కూడా వచ్చాయి.**

ఈసారి ఇంకా మంచి బొమ్మ వెయ్యాలి. పాత బొమ్మలన్నీ ఒక్కసారి తిరగేసింది నీలిమ. వాటిల్లో పెన్సిల్ స్కెచ్‌లే ఎక్కువ వున్నాయి. నీటి రంగుల్తో వేసినవి తక్కువ. తనకి పెన్సిల్ స్కెచ్‌లే బాగా ఇష్టం. ప్రకృతి దృశ్యాలూ, మనుషుల బొమ్మలూ చెరిసగంగా వున్నాయి. అన్నిటిలోనూ — సముద్ర కెరటాల నేపథ్యంలో ఒక మనిషి, కుక్కా సరదాగా పోటీపడి పరుగెత్తుతున్నట్టు వేసిన బొమ్మ తనకెంతో ఇష్టం. మేనమామ గోపీ కూడా ఆ బొమ్మ చూసి ఎంతో ముచ్చటపడ్డాడు. ప్రకృతిలోని సామరస్యం అందులో వుందన్నాడు. మావయ్యే తనకి బొమ్మలు వెయ్యడం నేర్పింది.

నీలిమ ఆలోచనలు సాగుతుండగానే వరండాలో తండ్రి జగదీశ్వరరావు ఎవరితోనో గట్టిగా మాట్లాడుతున్నాడు. కిటికీలోంచి చూసింది నీలిమ. తండ్రి కెదురుగా వరండా మెట్ల కింద కన్నయ్య నిలబడి వున్నాడు. రోజూ తనని రిక్షాలో స్కూలుకి తీసుకెళ్ళే మనిషి.

''ఇంకా ఫస్ట్ తారీకే రాలేదు. పైగా రెండొందలివ్వాలా? బావుందిరా నీ వరస'' అంటున్నాడు జగదీశ్వరరావు.

''కాదయ్యా! మా ఇంటిది కడుపుతో వుంది. ఆస్పటల్లో జేర్పిచ్చా. రొండ్రోజుల్లో నీళ్ళాడుద్దని డాట్టరు జెప్పాడు. జేబులో సిల్లిగవ్వ లేదు. ఎట్టాగైనా తమరు...''

''నీ పెళ్ళాం నీళ్ళాడితే నాకేం? పాలాడితే నాకేం? ఫస్ట్ తారీకు రాక ముందు డబ్బు అడగొద్దని ఏడాది మొదట్లో రిక్షా మాట్లాడుకున్నప్పుడే చెప్పాను. చెప్పానా లేదా?''

కన్నయ్య తలూపాడు.

''మరిప్పుడు డబ్బడిగితే ఎలా కుదురుతుంది? పద్ధతంటే పద్ధతే'' అన్నాడు జగదీశ్వరరావు. చేతిలో పేపరు విసుగ్గా టీపాయ్ మీదికి విసిరేసి టైం చూసుకున్నాడు. అర్జంటుగా బయటికి వెళ్ళాలి.

పంక్చువాలిటీని ఖచ్చితంగా పాటించే వ్యక్తి జగదీశ్వరరావు. ఆరు నూరైనా అనుకున్న టైంకి అనుకున్న పని జరగాల్సిందే. ఫ్రెండ్సంతా తన పంక్చువాలిటీని అభినందిస్తుంటారు, ఒక్క మనోహర్ తప్ప. వాడు మాత్రం 'నీ పంక్చువాలిటీ అంతా నీకు లాభించే విషయాల్లోనే లేవోయ్' అంటాడు. దానికేమిటి? లైఫంటే గొప్ప ప్లాన్ (ఇది తనకి చాలా ఇష్టమైన వాక్యం). మరి ఏ ప్లానైనా పకడ్బందీగా వుండాల్సిందే.

తను పట్టణంలో మంచి ఆర్కిటెక్ట్‌గా ఇప్పుడిప్పుడే లైమ్‌లైట్‌లోకి వస్తున్నాడు. ఆ రోజు తొమ్మిదింటికి పెద్ద పార్టీ వస్తుంది ఆఫీసుకి. త్రీస్టార్ హోటల్ ప్లాన్ ఇవ్వాలి. అసిస్టెంట్స్ సహాయంతో రాత్రింబగళ్ళు కష్టపడి ఖచ్చితంగా మూడు రోజుల్లో మూడుప్లాన్స్ సిద్ధం చేసి వుంచాడు. అన్ని డిటెయిల్సూ వర్క్ అవుట్ చేశాడు. ఎలివేషన్ బ్రహ్మాండంగా వచ్చింది. ఎవ్వరూ వంక పెట్టే వీల్లేదు. వాళ్ళు ఓకే అన్నారంటే ప్లాన్స్, ఎస్టిమేట్స్, సూపర్‌విజన్లలో కనీసం డెబ్బై ఎనభై వేలన్నా దక్కుతాయి. త్వరగా వెళ్ళాలి. కానీ సరిగ్గా ఎనిమిదీ నలభైకి ఈ అపశకునపక్షి పట్టుకున్నాడు. ఓ పట్టాన వదలడాయె.

''అట్టాగంటే ఎట్టా బాబూ? నేనం మీదకొచ్చి అడిగాను కానీ వొట్టప్పుడు అడిగే వోణ్ణి గాదు. అక్కడికీ మందులికీ ఆటికీ బాకీ చేశా. ఆపరేసను జెయ్యాల్సుంటదన్నారు డాట్టరుగారు. ఇంకెక్కడా అప్పు బుట్టదు. వుప్పుడు మీరు దప్ప దిక్కు లేదు'' అన్నాడు కన్నయ్య. హాస్పిటల్లో భార్య గుర్తుకొచ్చి కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి.

కన్నయ్య మొహం చూసేకొద్దీ జగదీశ్వరరావుకి చిరాకు ఎక్కువవుతోంది. శుభమాంటూ తను బయల్దేరబోతుంటే ఈ ఏడుపులేమిటి? 'ఈ లేబరు వెధవల్తో ఇదే న్యూసెన్స్, పట్టుకుంటే వదిలిచావరు గదా?' అనుకున్నాడు. 'అయినా వీడికి లొంగిపోతానా?' ఎందుకో జగదీశ్వరరావుకి వాడికి డబ్బిస్తే హోటల్ పార్టీ వ్యవహారం బెడిసిపోతుందని శకునం తోచింది. తక్షణం కన్నయ్యతో ఖరాఖండీగా చెప్పేశాడు.

''ఒరే, నువ్వు వందసార్లడిగినా లాభం లేదు. ప్రస్తుతం నా దగ్గర కూడా డబ్బు లేదు... అదే పని మీద పోతున్నా. ఇంకెక్కడన్నా చూసుకో. స్కూలుకి టైమవుతోంది. అమ్మాయిని తీసుకెళ్ళు'' అంటూ గబుక్కున లేచాడు — ''నీలూ! గెట్ రెడీ'' అంటూ స్కూటర్ బయటికి తీశాడు.

స్కూటర్ ఒక పట్టాన స్టార్ట్ కాలేదు. జగదీశ్వరరావులో గాభరా పెరిగింది. 'ఆలస్యమైతే అవతల పార్టీ ఏమనుకుంటారు? నాన్సెన్స్!! ఈ వ్యవహారం సెట్‌రైట్ అయితే వెధవది, స్కూటర్ అమ్మేసి కారు కొనాలి.' బర్... బర్‌ర్‌ర్... 'థాంక్ గాడ్! స్టార్టయింది' స్కూటర్ స్పీడుగా వెళ్ళిపోయింది.

నీలిమకి కన్నయ్యని చూసేకొద్దీ జాలేసింది. అతని మొహంలో కళాకాంతుల్లేవు. నిర్లిప్తంగా రిక్షా తుడుచుకుంటున్నాడు.

జగదీశ్వరరావు రాత్రే వెయ్యి రూపాయలు బీరువాలో దాయడం చూసింది నీలిమ. అందులో రెండు వందలిస్తే ఏం? కాకపోతే ఈ నెలా, వచ్చే నెలా రిక్షా డబ్బు లివ్వకపోతే సరిపోతుంది గదా! మనిషికి డబ్బు నిజమైన అవసరాలు తీర్చుకోవడానికేనంటాడు గోపీ మావయ్య. నిజమైన అవసరాలంటే ఇలాంటివే గదా! కన్నయ్య ఎంత మంచివాడు? ఏడాదిలో ఒక్క రోజు కూడా నాగా పెట్టలేదు. రిక్షా మీద ఎంత జాగ్రత్తగా, నిదానంగా తీసుకెళ్తాడో తనని? ఎప్పుడన్నా తను తొందరపెట్టినా 'ఆలిస్యమైతే అయింది లేమ్మా! స్పీడుగా ఎల్తే పెమాదం' అంటాడు. పాపం, అతని భార్య కెట్లా వుందో?... నీలిమ ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి. తనకా తండ్రితో చెప్పే ధైర్యం లేదు. ఊరికే కోప్పడతాడు.

నీలిమ భోంచేస్తూ తల్లితో కన్నయ్య సంగతి చెప్పింది.

''నేనూ విన్నాన్లే. ఏం చేస్తాం?'' అంది అరుంధతి తేలిగ్గా.

''అమ్మా! పోనీ, నీ దగ్గరేమీ డబ్బు లేదంటే?'' అడిగింది నీలిమ.

''ఉన్నాయిగానీ నిన్న మోహినికి త్రీహండ్రెడ్ ఇవ్వాల్సి వచ్చింది. ఇవాళన్నా ఇవ్వాలి.''

ఎందుకివ్వాల్సి వచ్చిందో నీలిమకి తెలుసు. లేడీస్ క్లబ్‌లో ప్రతి రోజూ ప్లేకార్డ్స్ ఆడుతుంది అరుంధతి.

''ఇంకొక రోజు ఇవ్వొచ్చులేమ్మా! పాపం, కన్నయ్య కెంత అవసరంగా వుందో?''

''ఉంటే మాత్రం? ఊళ్ళోవాళ్ళ అవసరాలన్నీ నువ్వూ, నేనూ తీర్చాలా ఏమిటే? ఇవ్వాళ మోహినికి డబ్బివ్వకపోతే ప్రిస్టేజ్ పోదూ?... నువ్వు క్విక్‌గా కానిచ్చి స్కూల్‌కి పద'' అంది అరుంధతి విసుగ్గా.

ఏదో అనబోయి మానేసింది నీలిమ. మరింత చనువు తీసుకోవడాన్ని తల్లి సహించదు. చెయ్యి కడుక్కుని స్కూల్‌కి బయల్దేరింది.

ఆ రోజంతా క్లాసు పాఠాల మీద మనస్సు నిలవ లేదు. సెకండ్ పీరియడ్‌లో నోటీస్ వచ్చింది, రేపటి చిత్రలేఖన పోటీలో పాల్గొనేవాళ్ళ పేర్లిమ్మని. అన్యమనస్కంగానే పేరిచ్చింది నీలిమ. 'ఏం బొమ్మ వెయ్యాలి రేపు? వాటర్ కలర్స్‌లో వేస్తేనే బావుంటుందేమో?... కన్నయ్య భార్య కెలా వుందో? ఆపరేషన్ ఏమవుతుందో...'

ఈ ఆలోచనల్లో పడిపోయి ఇంగ్లీష్ టీచర్ ప్రశ్నకి సరిగ్గా జవాబు చెప్పలేకపోయింది.

"వాట్ ఆర్యూ థింకింగ్ నీలిమా?" ప్రశ్నించింది టీచర్.

"నథింగ్ మేడమ్" తడబడుతూ అంది నీలిమ. క్లాసులో నలుగురైదుగురు నవ్వారు.

"సైలెన్స్" అంది టీచర్. తర్వాత నీలిమ జవాబు చెప్పలేకపోయిన ప్రశ్నని శ్రీవిద్య నడిగింది. శ్రీవిద్య క్లాసులోకల్లా బ్రిలియంట్ స్టూడెంట్‌గా పేరుతెచ్చు కుంది. దానికి తగినట్టుగానే నాజూగ్గా, కించిత్తు హుందాగా లేచి నిలబడి సమాధానం చెప్పింది.

"ఐ షల్ హేవ్ పాస్‌డ్ బి.టెక్. బై దెన్."

"వెరీగుడ్. సిట్ డౌన్" అంది టీచర్.

శ్రీవిద్య సంతోషంగా చుట్టూ చూస్తూ కూర్చుంది. తనూ చెప్పగల ఉదాహరణే. కానీ మనస్సులో వేరే ఆలోచనలు. ఫ్యూచర్ ఫర్‌ఫెక్ట్ టెన్స్. నిజానికి ఫ్యూచర్ టెన్స్ అనేదుందా? ఫ్యూచర్ గురించి ఎవరికి తెలుసు? శ్రీవిద్య బి.టెక్. పాసవుతుందా? ఆలోగా పెళ్ళయి చదువాగిపోతే? కన్నయ్య భార్యకి ఆపరేషన్ జరుగుతుందో లేదో? ఆమె కేమవుతుందో ఎవరు చెప్పగలరు? రేపేం జరుగుతుందో అనేది కాక ఇప్పుడేం చెయ్యాలనేది చాలా ముఖ్యమైంది గదా? మరి అమ్మా, నాన్నా ఎప్పుడూ తన భవిష్యత్తు గురించి ఆందోళన పడుతుంటారు.

క్లాసులో శ్రీవిద్యకీ, కుమారికీ ఎప్పుడూ పోటీనే. ఫస్ట్ మార్క్స్ సంపాదించడం కోసం ఎంత తాపత్రయమో ఇద్దరికీ! ఒకళ్ళు ఇంజనీర్ అవుతానని, మరొకళ్ళు డాక్టర్ అవుతానని! ముందు ముందు నేనింకా మంచి మనిషినవుతానని మాత్రం ఎప్పుడూ చెప్పరు. స్కూల్ కాగానే ట్యూషన్లే ట్యూషన్లు. ఆన్సర్ పేపర్ మీద ఫస్ట్ మార్క్స్ చూసుకున్నప్పుడు వాళ్ళ కెంత గర్వమో? వాళ్ళిద్దరూ ఎప్పుడన్నా మాట్లాడుకోవడం తనింతవరకూ చూళ్ళేదు. తనకీ ఎప్పుడన్నా ఫస్ట్ మార్క్స్ వస్తుంది, ముఖ్యంగా మేథమేటిక్స్‌లో. అయినా అందులో తన కెందుకో ఆనందం కలగదు. ఆమధ్య స్కూల్‌కి ఒక అనాథ కుర్రాడు వచ్చాడు. దుస్తులు చిరిగిపోయున్నాయి. బలహీనంగా దీనంగా వున్నాడు. క్లాసులో తలా రూపాయో, అర్థో ఇచ్చారు. తన దగ్గర ఐదు రూపాయలున్నాయి. ఐదూ ఇచ్చేసింది. ఆ పిల్లాడి కళ్ళు మెరిశాయి. అప్పుడు తనకెంత సంతోషం కలిగిందో...!

సాయంత్రం నీలిమ స్కూల్ నుంచి ఇంటికి వచ్చేసరికి ఐదయింది. అదే సమయానికి అరుంధతి కూడా క్లబ్ నుంచి వచ్చింది. ఎంతో కొంత సొగొట్టుకునే వుండాలి ఈ రోజు కూడా.

"ఏమిటే అలా వున్నావు?" కూతురి మొహం చూసి అడిగింది అరుంధతి.

"ఏం లేదమ్మా!" అంది తను నిర్లిప్తంగా.

నేరుగా డాబా మీదకి వెళ్ళి కూర్చుంది. పొద్దుకుంకుతోంది. సాయంకాలాన పడమటి ఆకాశంలో వ్యాపించే రంగులంటే ఎంతో ఇష్టం తనకి. అంత స్వచ్ఛమైన రంగులు ఏ బొమ్మల్లోనూ కనబడవు. ఇంతకీ రేపు పోటీలో ఏం బొమ్మ వెయ్యాలి?

"నీలూ!"

తిరిగి చూసింది నీలిమ. నాన్న ఇవాళ ఆఫీసు నుంచి త్వరగా వచ్చాడు.

"ఇక్కడ కూర్చున్నావేమిటి?"

"సూర్యాస్తమయం చూస్తున్నా నాన్నా!"

"ఏ మొహం. ఏముందే అందులో చూడ్డానికి? ప్రతి రోజూ వుండేదే గదా? ఎగ్జామ్స్ దగ్గరపడుతున్నాయి గదా? డోంట్ వేస్ట్ యువర్ టైమ్. టైమ్ ఈజ్ మనీ. కమాన్, కిందికి పద. చదువుకుందువుగానీ."

నీలిమ మాట్లాడలేదు. నిజమే. సూర్యాస్తమయం రోజూ వుండేదే. కానీ ప్రతి రోజూ ఎంత కొత్తగా వుంటుంది? ఎన్నెన్ని రంగులు! మబ్బులు మెల్లగా కదుల్తూ, పిట్టలు ఎగురుతూ ఆకాశం ఎంత అందంగా వుంటుంది? నాన్న కివేం తెలివా?

మెల్లగా కిందకి దిగి వచ్చింది. స్నానం చేసి చదవడానికి కూర్చుంది. స్టడీ రూమ్. టెడ్ బుక్స్. ఏ పుస్తకంలోనూ బొమ్మల గురించి కానీ, సంగీతం గురించి కానీ వుండదు. అయినా చదవాలి. నాన్న ఇష్టం ప్రకారం ఇంజనీరే కావాలి. ఆ తర్వాత... చదువు మీద మనస్సు నిలవడం లేదు. బెడ్‌రూంలోంచి నాన్న మాటలు వినిపిస్తున్నాయి.

"అయామ్ వెరీ హాపీ. నేను చెప్పానే, త్రీస్టార్ హోటల్ సంగతి? మన ప్లాన్ ఓకే చేశారు. ఇదుగో అడ్వాన్స్. టెన్ థౌజండ్!"

"టెన్ థౌజండ్!" ఆశ్చర్యానందాలతో అంది అరుంధతి నోట్ల కట్ట అందు కుంటూ. "గ్రేట్! హౌ నైస్ యు ఆర్!"

"దిసీజ్ జస్ట్ ఎ బిగినింగ్. ఓవరాల్ ఎస్టిమేట్‌లో టూ పర్సెంట్ అడిగాను. వెంటనే ఒప్పుకున్నారు. ఈ వ్యవహారంలో ఎంత లేదన్నా ఎనభై వేలొస్తాయి."

"ఎనభై వేలే!! యు ఆర్ రియల్లీ గ్రేట్ జగ్గూ!"

"థాంక్యూ, కానీ తీరా వాళ్ళు అడ్వాన్స్ ఇచ్చింతర్వాత పశ్చాత్తాపం కలిగిందోయ్. ఇంకో పర్సెంట్ అడిగివుంటే బావుండేది."

"పోనీలెండి. ప్రస్తుతానికి సంతృప్తిపడదాం."

"నో నో.. నే నొప్పుకోను. ఎక్కడికక్కడ సంతృప్తి పడితే ఈ కాంపిటీషన్‌లో ముందుకేం వెడతాం? ఇంకా సంపాదించాలి. లేకపోతే మనిషి సామర్థ్యం ఏముంది? అంతా మన నీలూ కోసమే గదా? రెండు మూడేళ్ళలో దాని పెళ్ళి గ్రాండ్‌గా చెయ్యొద్దూ? మంచి బిల్డింగ్ ఇంకోటి కట్టాలి. చూస్తుండు. నీలూ పెళ్ళినాటికి ఇంకా నాలుగైదు లక్షలన్నా సంపాదిస్తాను."

"

'కొయ్య బొమ్మలు మెచ్చు కళ్ళకు కోమలుల సొరెక్కునా?' ఎక్కదు. అలాగే, ఎప్పటికప్పుడు తాము గొప్పననుకునే తప్పుడు ప్రమాణాల వైపు పరుగులెత్తే మనుషులకు సజీవ మానవ సంబంధాల సహజ స్పందన తెలీదు. వర్తమానం ఆ పరుగు పందెమే అయినప్పుడు, 'ఎప్పుడూ ఎక్కడా' అన్నది లేదు, 'ఇప్పుడూ-ఇక్కడా' తప్ప.

"



వాళ్ళెందుకు ఎప్పుడూ ఏళ్ళ తరబడి ముందు కాలోచిస్తారు? తనెందుకో ఒంటరిదై పోయినట్టు అనిపించింది నీలిమకి. నెమ్మదిగా లేచి పెన్నూ, ప్యాడ్ తీసుకుని మావయ్యకి ఉత్తరం రాయసాగింది.

“గోపీ మావయ్యా! ఇక్కడ నా కేమీ బాగుండడం లేదు. అమ్మా నాన్నా ఎంతసేపటికీ నన్నుగాక నా భవిష్యత్తునే పట్టించుకుంటారు. అన్నీ డబ్బుకి సంబంధించిన ఆలోచనలే. డబ్బునే ముఖ్యంగా కోరుకునేవాళ్ళు మనుషుల్ని ప్రేమించలేరు కదూ? ఈ మనుషుల మాటల్లో, చేష్టల్లో ఎక్కడో భలే అబద్ధం వుంది. మావయ్యా! నిన్ను మరీ మరీ చూడాలనిపిస్తోంది. నువ్వోసారి రావా?...”

## మాట-మన్నన

కుంటి తైమూర్‌గా చరిత్రకెక్కిన తైమూర్ చక్రవర్తి గొప్ప బలవంతుడు. అంతేకాక సంగీతం, నృత్యం అంటే అతనికెంతో ఇష్టం. తైమూర్ ఢిల్లీపై దాడి చేశాడు. నగరంలో పేరుమోసిన గాయకురాలిని పిలిపించి పాట కచ్చేరి ఏర్పాటు చేయించాడు. గాయని పేరు షహనాబేగం.

ఆమె కంఠ మాధుర్యానికి చక్రవర్తి ముగ్ధుడయ్యాడు. కోకిల గానాన్ని మరపించగల ఆ గాయనికి దైవం అందాన్నివ్వలేదు. ఆమె కురూపి.

ఆమె గానాన్ని విన్న తైమూర్ చక్రవర్తి సంతోషంతో “గాన విద్యా దేవత బహుశా గుడ్డిది కాబోలు, కాకపోతే నీలాంటి కురూపిని ఎందుకు వరిస్తుంది?” అన్నాడు.

చక్రవర్తి మాటల్లోని హేళనను గ్రహించిన షహనాబేగం “హుజూర్ తాము చెప్పిన మాట నిజం. గాన విద్యా దేవత గుడ్డిది. అట్లే సంపదలనిచ్చే దేవతకు కూడా కళ్ళు లేవు. అందువల్లనే తమ వంటి కుంటివారిని ఆశ్రయించి తమను గొప్ప ఐశ్వర్యవంతులను చేసిందనుకుంటాను’ అన్నది నిర్భయంగా.

తైమూర్ షహనాబేగం మాటల చమత్కారాన్ని మెచ్చుకున్నాడు. వెంటనే తన మెడలోని రత్నహారాన్ని ఆమెకు కానుకగా ఇచ్చాడు.

— ‘జానమద్ది హనుమచ్ఛాస్త్రి


ITS

**Independent Travel Services**

We Handle:

Itinerary Planning

Airline, Hotel, and Cruise Reservations

Special Package Tours, Group and Charter Reservations

International and Domestic Tours

Rail Travel, Corporate Travel, Car Rentals

Airport- Hotel Transportation

Visas and Passports

And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning

Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.

West Lawn, PA 19609

Prabha V. Maruvada

Travel Consultant


## NORTH SOUTH FOUNDATION

*Scholarships to promote excellence, support the needy and reduce dropouts in Andhra Pradesh*

*The best asset India has is its people. Even if only 5% are gifted by nature, it amounts to over 40 million people! Unfortunately, very few of these people ever reach their maximum potential because of lack of sufficient education, trade, or skill. This shortcoming is often caused by financial hardship or lack of encouragement rather than a lack of desire or ability. As a result, a vast majority of them drop out of schools.* BREAD and North South Foundation were set up in AP and USA, respectively, to provide financial assistance and encourage students towards reaching their maximum potential.

In 1990, using news paper ads, we invited top ranking Intermediate graduates (equal to 12th grade here), who have financial hardship, to apply for assistance regardless of cast, creed, religion, sex, or geographic origin. *So far, 10 students were awarded scholarships. They come from a variety of backgrounds: the son of a rickshawala, the son of a tailor, the daughter from a freedom fighter's family, and so on. They all have one thing in common: academic excellence, but lacking funds to continue their education.* They were carefully chosen after a personal interview that also included their parents. Their interests ranged from polytechnic to engineering to medicine. Upon completion, they pledged to either pay back BREAD or to sponsor another student.

A contribution of $150 will fund a student for one year, while $600 will help him graduate in a 4 year program. The interest from a $2,000 contribution will cover a scholarship every year, or it can cover one student through graduation every 4 years. Finally the interest from $8,000 will fund a new student every year. ***If each family in our community in the US sponsors one scholarship every year, we can probably cover all gifted, but financially needy students, in Andhra Pradesh!*** Lending a hand to such students will not only help them reach their maximum potential in their lives, but it will also have the potential to indirectly help the rest of the society.

Your generous contribution will greatly aid the recipients. ***If you would like to sponsor a scholarship at a school of your choice in your name, in the name of your parents or in the name of other loved ones, you are most welcome.*** If you like to help in fund raising, organizing, writing newsletters, etc., please give us a call. Finally, do not hesitate to contact us for further information.

---

Your Tax Deductible Contribution: Enclosed is a check for $______
(payable to North South Foundation)

Name ______________________________

Street ______________________________

City ____________ ST ___ Zip ______ Tel __________

To contribute in the name of a loved one at a school of your choice, to make a non-cash gift, or to give in some other form, please contact us.

Please mail to: Dr. Ratnam Chitturi, North South Foundation
2 Marissa Ct, Burr Ridge, IL 60521 (708) 323-1966

**MATRIMONIALS:**

**M9102143:** Correspondence for a 5'5",27 yrs. US Citizen, Employed by OH as a Programmer Analyst from Telugu Arya Vysya Family. Call sister, Mrs. Dhanalakshmi, (718) 898-1888.

**M9102153:** Immigrant parents invite correspondence from South Indian Brahmin Girls for a 32 Yr. MBA student here. Pl.Cl. (216) 779-5886.

**M9103162:** Correspondence invited from college educated girls around 25 for a 32 yr. 5'8", MBBS (Guntur), Master's in Public Health (Buffalo) in academic circle, Joining residency in July. Marriage before the end of summer. Write to P.O.Box 487, Throngsneck Stn. Bronx, NY 10465.

**F9102233:** Parents invite alliance from Telugu Brahmin Professionals for daughter 27, employed professional, Canadian Czn. Pl.w.r.t.address below.

**F9103242:** Correspondence invited from US PR/CT gentlemen for a fair,28 yr, 5'5", BA,Diplomate in Tourism, Air Ticketing, Swith board operating girl. Presently working in India. Atreya gothra, Aswini nakshatra. Pl.w.r.t. the flg. address.

****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

*****************************

PR=Permanent Resident
CT=Citizen of US

---


For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

---

కేవలం పిల్లలతో కురుక్షేత్రంలా వున్న రాజమలోచన ఇంటికి వచ్చి. "పాపం! మీకు ఇంట్లో కాస్తయినా ప్రశాంతత వుండదనుకుంటాను. పోనీ, మా ఇంటి కొచ్చి కూర్చోండి అప్పుడప్పుడు. మాకు పిల్లాజెల్లా ఎవరూ లేరుగా?" అని సానుభూతి చూపింది జమున.

వెంటనే రాజమలోచన అందుకొని "వస్తూ వుంటాం కాని, పాపం మా కోసం మీరు మరీ మడికట్టుకో వద్దు స్మీ!" అని నమస్కరించింది.

** ** **




ఆవిడగారి చెవులు పెద్దవి.

అందువల్ల మరి కాస్త బంగారం పెట్టి ఇంకొంచెం ¯ద్ద దుద్దులు చేయించవలసి వచ్చింది. డబ్బు ఎక్కువ ఖర్చయిందన్న ఏడుపు మనస్సులో పెట్టుకుని ఆమెని ఏడిపించడం కోసం, "ఏమైనా నీవి ఏనుగు చెవులు సుమా!" అన్నాడు ఆయనగారు.

ఆమె వెంటనే "ఏం చేస్తాం మరి! ఏనుగు తాలూకు అందాలు భగవంతుడు అందరికీ సమానంగా పంచినపుడు కొందరి వాటాకి కళ్ళు వస్తే నాకు చెవులు వచ్చాయి" అంది.

చిన్న కళ్ళున్న ఆ మగ మహారాజు దాంతో దొంగాడికి తేలు కుట్టినట్లు మరి మాట్లాడితే ఒట్టు!



ఇద్దరూ మాటకారులే!

పైగా పాతిక ముప్పైయేళ్ళు కలిసి కాపురం చేసినవాళ్ళు.


ఆయనోరోజున ఇంట్లోంచి బయటికి వెళ్తూ "బజార్నుంచి ఏమైనా తేవాలా?" అని అడిగాడు.

"మల్లెపూలు తెండి" అంది ఆమె.

ఆయన నవ్వుతూ "ఇద్దరు పిల్లల తల్లివైనా మల్లెపూలు మాత్రం మరిచిపోవు" అన్నాడు కొంటెగా.

"ఆ ఎన్నేళ్ళు కాపురం చేస్తేయేం? చెబితే కాని తెలియదాయె మీకు" అంది.

** ** **


and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• 'Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1, Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

'Subject to RBI regulations

# వేదములలో స్త్రీ గురించి.

కూనపులి వేంకట చలపతి శర్మ.. FLUSHING, NY.

నాగరికత పరంగా అభివృద్ధి చెంది స్త్రీకి సమాన హక్కులు, గౌరవం ఇచ్చామని చెప్పుకుంటున్న దేశాలు, నాగరికత వైపు కన్ను తెరచి చూడని కాలానికి ముందే భారతీయ వేద సంస్కృతి స్త్రీకి ఎంతో ప్రాధాన్యతను, విలువను పొందింప జేసినది.

వేదాలలో స్త్రీకి ఇచ్చిన ఔన్నత్యం ఒక్క భారత దేశానికే పరిమితం కాదు. అట్టి విలువ ప్రపంచంలో ఏ ప్రాంతపు స్త్రీకైనా చెందవలసి వలువ వంటిది. ఒక ఆంగ్లకవి చెప్పిన సూక్తి ప్రకారం — LIFE WITHOUT WIFE IS A NIGHT WITHOUT LIGHT- భార్యలేని పురుషుని జీవితం వ్యర్థం. ఈ విషయము వేదములలో పలుచోట్ల స్పష్టముగా విశదీకరింపబడినది. ఉదా॥ అయజ్ఞో వా ఏషః। యోపత్నీకః.

మోక్ష ప్రాప్తికి సాధన భూతములైన పురుషార్థములలో మొదటిదైన ధర్మాచరణమునకు స్త్రీ ప్రధానము. అపత్నీకుడు అనగా భార్యలేని పురుషుడు ధర్మాచరణమునకు అనర్హుడు. ప్రకృతి పురుషుల సంబంధము వంటిదే భార్యాభర్తల సంబంధము. పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వరత్వము వంటిదియు, శబ్దార్థముల సంబంధము వంటిదే భార్యాభర్తల సంబంధము. కాళిదాస మహాకవి తన మొదటి కావ్యమైన రఘువంశ మహాకావ్య ప్రారంభమునందు, భార్యాభర్తల అనుబంధమునకు ప్రతీకమైన అర్ధనారీశ్వరత్వ మనకందరకూ తెలిసిన యీ శ్లోకములో చక్కగా వివరించినాడు. —

శ్లో॥ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థః ప్రతిపత్తయే
జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥

వాక్కునకు, అర్థమునకు వున్న సంబంధమెట్టిదో, అట్టి సంబంధమే అర్ధనారీశ్వరులైన పార్వతీ పరమేశ్వరుల సంబంధము. వారు ఆనాటి దంపతులు. వారి దాంపత్యము మనకు ఆదర్శము.

వివాహములో ఉచ్చరింపబడు వేదమంత్రముల యొక్క అర్థమును ఒక్కసారి పరికించినచో స్త్రీకి పురుషుని పరంగా వేదములు ఇచ్చిన గౌరవము విదితమగును.

"ధర్మేచ, అర్థేచ, కామేచ నాతిచరామి." – ధర్మాచరణ యందు, ధన సముపార్జన యందు, సుఖములు పొందుట యందు నిన్ను అతిక్రమించను." అని భార్యకు వాగ్దానము చేయుచున్నాడు."

"మూర్ధానం పత్యురారోహ" - "సంరాజ్ఞీ శ్వశురే భవ", "స్నుషాణాం శ్వశురాణాం ప్రజాయాశ్చ ధనస్య చ, పతీనాం చ దేవృణాంచ సజాతానాం విరాడ్భవః"

విలువ కలిగిన వస్తువులను శిరస్సుతో స్పృశించుట గౌరవ సూచకం. అలాగే పత్నియైన స్త్రీకి శిరోధార్యపు ప్రపత్తిని పురుషుడు వివాహమునందు కల్పించుచున్నాడు. గృహములోని అత్తమామలకు, సమస్త సంపదకు, గృహ పరిపాలనకు, అధిపతిగా పత్నియైన స్త్రీని పురుషుడు గుర్తించుచున్నాడు. మరొక సందర్భములో వేదమే పత్నియైన స్త్రీని గృహములోని సంపదకు "ఈశురాలి"గా నియమించినది. "పారీణహ్యస్యేశే పత్నియూ ఏవ."

జీవితమును ఒక ప్రయాణముగా భావించినట్లయితే, భార్యాభర్తలైన స్త్రీపురుషులు, ఒకరికొకరు స్నేహితులుగా వ్యవహరిస్తూ, ప్రతిదానిలోనూ సఖ్యంగా మెలగుతూ, ధర్మాన్ని సమానంగా ఆచరిస్తూ, అర్థాన్ని (ధనాన్ని) సమంగా పొందుతూ, కోరికలను సమానంగా అనుభవిస్తూ, జీవిత పురోగాములై గమ్యస్థానమైన మోక్షాన్ని పొందటమే అట్టి జీవిత ప్రయాణ లక్ష్యం. ఈ సమానత్వాన్ని, వేదమే ఇలా గుర్తించింది.

"అర్ధో వా ఏష ఆత్మనః! యత్పత్నీ!"


భర్తయొక్క ఆత్మలో సగభాగమే భార్య.

ఇది వేదశాసనం. ఇలా చెప్పుకుంటూ పోతే, స్త్రీ పురుషుల సమానత్వాన్ని వ్యక్తిపరంగానూ, సంఘపరంగానూ, ఆధ్యాత్మిక పరంగానూ, ఎన్నో విధాలుగా చెప్పవచ్చు.

కానీ, దురదృష్టవశాత్తు కొంతమంది వ్యక్తిగత దౌష్ట్యానికి, స్వార్థానికి, పత్నియైన స్త్రీ బలియైన సందర్భాలు కాలక్రమంలో జరిగాయి. సంఘ సంస్కర్తలైన మహానుభావులెందరో అట్టి దురాగతాలను మాన్పి స్త్రీకి తగిన గౌరవాన్ని తిరిగి పొందింప జేయుటానికి కృషి చేశారు. అయినా ఈ దురాగతాలు సాగుతూనే వున్నవి. అట్టి వ్యవస్థ స్థిరంగా నిలబడినచో సమాజం అభివృద్ధి చెందును. అట్టి వ్యవస్థ విచ్ఛిత్తి కాకుండ, పురోగమింపజేయుటకు ప్రతి ఒక్కరి మీద బాధ్యత కలదు.

"ధర్మో రక్షతి రక్షితః"

ప్రస్తుత సమాజంలో - కాలమాన పరిస్థితులవల్ల, స్త్రీ మానసిక భావ పరిణతివల్ల, స్త్రీ పురుషుల సంబంధములలో మార్పులు కలుగుచున్నవి. స్త్రీలవల్ల పురుషులకు, పురుషుల వల్ల స్త్రీలకు కొంత అసౌకర్యములు కలిగే సందర్భాలు లేకపోలేదు. ఏమైనా మూలవ్యవస్థకు భంగం వాటిల్లకుండా, సమయ సందర్భాను సారంగానూ, వెసులుగుణంగానూ, వ్యవహరిస్తూ ఉభయతారకంగా మెలగటానికి కూడా మన సంస్కృతి ఎన్నో మార్గాలను మనకందజేసినది. వీటిని సమన్వయం చేసుకోవటంద్వారా వైవాహిక జీవితం సుఖమయమగును. తల్లిగా స్త్రీ, భార్యగా స్త్రీ, - ఈ రెంటి మధ్య సంఘర్షణ తలెత్తిన సందర్భాలలో పురుషుడు వివాదానికి గురవుతున్నాడు. సూక్ష్మధర్మాలు అట్టి స్థితులలో మనకు మార్గదర్శకములగుచున్నాయి. వీటిని మరో సారి ముచ్చటించుకోవచ్చు.









**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:
**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)
**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:
**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

## శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబాగారి కథలు

### ఆనందం బ్రహ్మ

అది ప్రాతఃకాలము. గంగాలహరి ధ్వని వీనుల విందుగ వినబడుతోంది. పిల్ల గాలులు శరీరమును పులకింపజేస్తోంది. బాలభానుని కిరణాలు భూమ్యాకాశాలను స్వర్ణమయం చేసింది. ఆ సమయమున భృగువునకు హృదయము నుండి ఒక ఉత్తేజమైన ఉల్లాసమైన ఊహ జనించింది. ఆహా! ఇంత చక్కని సృష్టిని అందించిన, ఆ బ్రహ్మ ఎవరు? అతని స్వరూప మెట్టిది? అని ఆలోచించడం ప్రారంభించాడు. ఈ ఆలోచన ఒక తీవ్రరూపం దాల్చింది. అతను ఈ ఆలోచనల తాకిడికి తట్టుకోలేక తన తండ్రియైన వరుణుని వద్దకు వెళ్ళాడు. అతనికి పాదాభివందనము చేసి "తండ్రీ! బ్రహ్మము అనగా ఎవరు? అతని స్వరూప మెట్టిది? ఈ సందేహమును దీర్చి నా ఆవేదనను చల్లార్చండి" అన్నాడు. వరుణుడు బ్రహ్మ తత్వమును గురించి కుమారునికి చెప్పగలడు. కానీ బ్రహ్మ తత్వమును ఎవరికి వారు అనుభవపూర్వకంగా తెలిసికొనుటకు ప్రయత్నించాలి. అంతే కాదు తండ్రి గురుస్థానమునందు వున్నప్పుడు తన శిష్యునకు సందేహ నివృత్తి మార్గమును చూపాలే గాని సందేహమునకు తానే సమాధానం చెప్ప కూడదు. ఆ విధంగా చేస్తే స్వయంకృషి వుండదు కదా. అందు కని కుమారునితో "బ్రహ్మ తత్వము ఇట్టిది అట్టిది అని వర్ణించుటకు వీలుకానిది. ఎవరికి వారే తీవ్రమైన తపస్సు చేసి విచారణ సలిపి తెలుసుకోవాలి. కాన నీవు కొంతకాలం తపస్సు చెయ్యి" అని భృగువు తన కుమారుని ఆశీర్వదించి పంపాడు.

భృగువు తన తండ్రి ఆజ్ఞానుసారము ఒక అరణ్యంలో అనువైన ప్రదేశమున కూర్చుని తపస్సు ప్రారంభించాడు. అప్పుడప్పుడు తనలో తానే విచారణ సలిపేవాడు. ఒక రోజు అతడీ విధంగా ఆలోచించాడు "ఈ సృష్టి కంతటికి మూలాధారము అన్నమే కదా. ప్రతి ప్రాణికి అన్నం అవసరం. ఈ దేహము అన్నముతోనే పెరుగుతుంది. కాన "అన్నం బ్రహ్మ" అని నిశ్చయించి తన తండ్రి వద్దకు వెళ్ళాడు. "తండ్రీ తెలుసుకున్నాను నేను బ్రహ్మ అంటే ఏమిటో అన్నమే బ్రహ్మ" అన్నాడు వరుణుడు శాంతముగ "కుమారా! కాదు కాదు నీ వింక విచారణ సలపాలి. ఇంకా కొంతకాలం తపస్సు చెయ్యి" అన్నాడు. భృగువు కొంతకాలం తపస్సు చేసి ఒకనాడిట్లు అనుకున్నాడు "అన్నమును భుజిస్తే ఈ దేహము పెరుగుతుంది. భుజించిన దానిని జీర్ణము చేసే శక్తి ఒకటి వుండాలి కదా. అది ఏమి? అదే ప్రాణశక్తి. కాన "ప్రాణం బ్రహ్మ" అని నిశ్చయించి తండ్రి వద్దకు వెళ్ళి "తండ్రీ ప్రాణం బ్రహ్మ అని తెలుసుకున్నాను" అన్నాడు. వరుణుడు అతనిని చేరదీసి "కుమారా! కాదు కాదు. నీ వింకా తపస్సు చెయ్యాలి, విచారణ సలపాలి" అన్నాడు. భృగువు మరల కొంతకాలం తపస్సు చేసి ఒక రోజు ఈ విధంగా అనుకున్నాడు "అన్నము అవసరమే, ప్రాణశక్తి ప్రధానమే కానీ అన్నము అరగించాలి అనే సంకల్పము కలగాలి కదా. సంకల్పములకు పుట్టినిల్లు మనస్సు కదా. కాన మనస్సే బ్రహ్మ" అని నిశ్చయించి తన తండ్రి వద్దకు వెళ్ళాడు. "తండ్రీ "మనస్సే బ్రహ్మ" అని తెలుసుకున్నాను" అన్నాడు. వరుణుడు "కుమారా! కాదు కాదు. మరల కొంతకాలం తపస్సు చెయ్యి విచారణ సలుపు" అన్నాడు.

భృగువు ఏ మాత్రం విసుగు చెందక మరల తపస్సు ప్రారంభించాడు. కొంతకాలమైన తరువాత ఈ విధంగా అనుకున్నాడు "మనస్సు సంకల్పించినంత మాత్రాన ప్రయోజనమేమి! ఇది మంచిదా కాదా అని నిర్ణయించే శక్తి వుంటే కదా, సంకల్పములకు బలము, సార్థకత" అని నిర్ణయించి "విజ్ఞానమే బ్రహ్మ" అనుకొని తన తండ్రి వద్దకు వెళ్ళి "తండ్రీ తెలుసుకున్నాను విజ్ఞానం బ్రహ్మ" అన్నాడు. వరుణుడు పరమ శాంతంగా "కాదు కాదు. మరల కొంతకాలం తపస్సు చెయ్యి విచారణ సలుపు" అని ఆశీర్వదించి పంపాడు. భృగువు మరల కొంతకాలం తపస్సు చేసి విచారణ సలిపి ఒకనాడీ విధంగా అనుకున్నాడు "అన్నము పుష్టినిస్తుంది. ప్రాణము శక్తినిస్తుంది, మనస్సు ఇచ్ఛను కలిగిస్తుంది. బుద్ధి వివేకము నందిస్తుంది, కాని వీటి పర్యావసానం మరో వుండాలి కదా అదేమిటో తెలుసుకోవాలి" అని తన తపస్సును కొనసాగించాడు. ఒక దినం అతని కొక అనిర్వచనీయమైన అనుభూతి కలిగింది. అతడొక ఆనంద సాగరమున మునిగి తేలుతున్నట్లు అతడా స్థితిలోనే వుండిపోయాడు.

వరుణుడు తన కుమారుని వెదుకుచూ ఒకానొక ప్రదేశమున సమాధి స్థితిలో నున్న కుమారుని చూచాడు. నిశ్చల నిర్మలానందమును అనుభవిస్తున్నాడని తెలుసుకున్నాడు. "ఆనందం బ్రహ్మ" ఇంక నా కుమారునికి ఎవరితోనూ అవసరం లేదు. అని అనుకుంటూ తన దారిన తాను వెళ్ళాడు.

ఈ విధంగా ప్రాచీన కాలంలో గురుకులమున గురువులు, గురువు స్థానమున వున్న తండ్రులు తమ శిష్యులకు స్వతంత్రంగా ఆలోచించే విధానమును విచారణ సలిపే అవకాశమును కల్పించే వారు.

సత్యాన్వేషణకు ఇదే మార్గము.

సేకరణ:
ఈశ్వరపేమగోపాల్
కెంబెల్‌పాలె.

## గుల్ మొహర్

కొంపెల్ల రామకృష్ణమూర్తి


పచ్చల పతకంలా మెరిసిన
నీ పసితనపు ఆకుపచ్చదనం
నాకు గుర్తుంది
ప్రతి తెమ్మెరకీ
పులకించిపోతూ ఎదిగి
నీడల నీలగోరింటలా
పవ్వవెలుగుల పవ్వజాజి చెండ్లా
నా మీద విసిరేదానివి!


నీ నీడలో నడుస్తున్నప్పుడు
ప్రత్యూష పవనం
శరీరం లేని నా మనస్సుకు
సిరి గంధం పూసేది
అప్పుడు నువ్వు కేవలం
కళాత్మక సాహిత్యానివి!

అంతర్ముఖంగా నీలో
నీ ప్రశ్నలు వెలిగించుకున్నావో
నీ జీవన విషమసమస్యకేలల్ని
రగిలించుకున్నావో తెలియదు
ఒక రోజు ఉదయాన్నే
నేను నిద్ర లేచేసరికి
నవారుణాలుగా
అంగార కణాలుగా నీ చూపులు!
సుడిగాలులను ఎదుర్కొంటూ
సుదృఢ సంకల్పాలై నీ చేతులు!

ఆకుపచ్చదనాన్ని
'అలంకారం'గా మిగుల్చుకొని
ఎర్రదనాన్ని
ప్రధాన 'వస్తువు'గా చేసుకున్నావు
నువ్వొక ఆధునిక సమాజకావ్యానివి!
మౌనంగా వినిపిస్తున్న
కర్తవ్య ప్రణవానివి!


బాబోయ్
ఎండలు!
ఎండలు!!








ఒకానొక ధనవంతుల భవంతుల్లో ఒక భవంతి. దాన్నిండా మనుషులు, వృద్ధులు, యువకులూ, శిశువులూ పశువులూ-చెప్పడానికి లేదు! వీళ్ళని చూడ్డానికి వచ్చేవాళ్ళూ పోయేవాళ్ళూ; వాళ్ళని పలకరించడానికి వచ్చే వాళ్ళూ వుండి పోయేవాళ్ళూ-ఇలా నిత్యం అక్కడ ఎంతో సందడి. అంత సందడీ ఆ ఇంటి భోజనాల గదిలోనూ వుంటుంది. ఇరవైనాలుగ్గంటలూ పాకశాల (పాక అన్నా, శాల అన్నా ఒకటే అర్థం అనుకోకండి, ఇదివేరు)లో పని జరుగుతూనే వుం టుంది. వంటవాళ్ళు డ్యూటీల ప్రకారం వంటలు చేస్తూ, వడ్డనలు గావిస్తూ నిరంతరం శ్రమిస్తూ వుంటారు. ఇంతటి వంటశాలకీ అంతటి వెచ్చాల గదీ వుంది. బియ్యం, పప్పులు, ఉప్పులూ కుప్పలు కుప్ప లుగా, కాయగూరలు గుట్టలు గుట్టలుగా గదినిండా వుంటాయి. అది, ఎవర్నీ ఏమీ పట్టించుకోని భవంతి గనక, వెచ్చాల గదినిండా ఎలుకలు నృత్య గానాదులతో వీర విహారం చేస్తూ తమకి కావలసినవి కడుపారా భుజి



స్తూ, ఎవరి ఆశీర్వచనం లేకుండానే 'పుత్రపౌత్రాభివృద్ధి'ని సాధిస్తూ, సంతానాన్ని పెంపొందించుకుం టున్నాయి.

"మరీ మన సంతానం దేశ జనాభా పెరిగినట్టు పెరిగిపోతోంది. కాస్త కట్టడి చేదాం" అని, వయసు మళ్ళిన ఓ ఎలుక సలహా ఇస్తే, "అన్నీ తెలిసిన మానవులే కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. అల్పులం, మనకేల?" అని తక్కిన ఎలుకలు కొట్టి పారేశాయి. మూషిక జనాభా 'ముక్కోటి'గా పెరిగిపోతోంది, వంట పదార్థాలూ, వంటకాలూ తరిగిపోతున్నాయి!

అప్పటికి తెలిసొచ్చింది ఇంటి వాళ్ళకి- ఎలుకలు అనేవి తమతో పాటే ఆ యింట బసచేస్తున్నాయనీ, వంట పదార్థాలన్నీ స్వాహా చేసేస్తున్నాయనీ! "ఇహ లాభం లేదు. ఈ ఎలుకలు బెడద వదిలించుకోవాలి" అని ఒక పిల్లిని తీసుకొచ్చి, ఇంట్లో తిరగనిచ్చారు ఇంటివారు. ఓ మూల ఈ పిల్లి, ఇంటివారి కళ్ళు కప్పి, తాను కళ్ళు మూసుకుని పాలు, వెన్నా ఆరగిస్తున్నా, మాంసాహారం కూడా వుండాలి గనక, దొరికినప్పుడల్లా మూషికభక్షణ చెయ్యసాగింది. పిల్లి ఎలుకలకి ప్రాణ సంకటమై పోయింది. వృద్ధిపరుచుకుంటున్న తమ సంతానాన్ని ఈ పిల్లి పొట్టన పెట్టుకుంటున్నది. పైగా తమ బతుకు దినదినగండం అయిపోతోంది! ఇది వరకు

## పిల్లి మెడలో గంట కట్టుట

లాగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు తావు లేకుండా పోతోంది. 'ఏం చెయ్యాలి?' అని ఎలుకలన్నీ 'మహానాడు' జరుపుకుని, చర్చ చేసుకున్నాయి. "ఈ పిల్లి ఎక్కడో పొంచి వుంటోంది. మనం మన కలుగుల్లోంచి బయటకి రాగానే, పట్టి ఫలహారం చేస్తోంది. లేదా, నిశ్శబ్దంగా నడిచివస్తూ, మనం ఏమరుపాటున వున్నప్పుడు పట్టేస్తోంది. దాని రాక మనకి తెలియడం లేదు. అది ఎప్పుడు వస్తుందో తెలిస్తే మనం మన బొరియల్లోకి- అదే-'హైడ్ అవుట్స్'లోకి పారిపోవచ్చు. అయితే, పిల్లి రాకను కని పెట్టడం ఎలా?" అని ఎలుకలు తీవ్రంగా తర్జన భర్జనలు చేసుకున్నాయి.

కొంత చర్చ, కొంత గంద్రగోళం, వాకొట్లూ అవీ జరిగిన తర్వాత, ఒక పిల్ల ఎలుక లేచి సలహా ఇచ్చింది. "పిల్లి రాక తెలియాలంటే, దాని మెడలో గంట కట్టాలి. అది వస్తున్నప్పుడు ఆ గంట, గణగణమంటుంది. ఆ శబ్దం వినగానే మనం మన కలుగుల్లో దూరిపోవచ్చు". ఈ సలహా బావుందంటే బావుందన్నాయి. కమిటీలో వున్న పెద్ద ఎలుకలు. అంతలో అధ్యక్ష స్థానంలో వున్న అనుభవశాలి లేచి, "సలహా చెప్పడం సులభమే. అది ఎంతవరకు ఆచరణ సాధ్యం అన్నదే ఆలోచించాలి. పిల్లి మెడలో గంట కట్టడం అన్న ఆలోచన గొప్పదే, నేను కాదన్ను. అయితే, ఆ పనిని ఎవరు చేస్తారు? ఎవరు వెళ్ళి పిల్లి మెడలో గంట కట్టగలరు? అదెలా సాధ్యం?" అని ప్రశ్నించింది. దాంతో ఎలుకలన్నీ నిరాశపడిపోయాయి. 'అది సాయింటే' అన్నట్టు ముఖాలు దీనంగా దించేసుకున్నాయి. "అంచేత, పిల్లి మెడలో గంటకట్టడం అన్నది కుదరనిపని. ఆ ఆలోచన మానుకుందాం" అని అధ్యక్షుల వారు సూచన్నారు. సభలో అలజడి, గుసగుసలూ చెలరేగుతు వుండగా కొన్ని యువ ఎలుకలు లేచి నిలబడ్డాయి.

"అధ్యక్షులవారు పిల్లి మెడలో గంట కట్టడం సాధ్యం కాదని చెప్పినందుకు మేము చింతిస్తున్నాం. మీరు అంతా అనుమతిస్తే, ఆ గంట మేం కడతాం!" అన్నాయి. కొందరు 'అలాగే' అన్నాయి, కొన్ని 'వద్దు వద్దు' అన్నాయి.

"కొన్ని వేల ఎలుకలు సురక్షితంగా వుండాలంటే కొన్ని ఎలుకలు బలయిపోవాలి. ప్రాణ త్యాగం, ఆత్మాహుతి చేసుకోగల కార్యదీక్షాపరులు వుంటే ఏదైనా సాధ్యమే. సాధ్యం కాదని ముసలమ్మల్లా కూచుంటే మొత్తం ఎలుక జాతే సమూలంగా నాశనమై పోతుంది. కావున సోదరులారా! మనజాతిని మనం రక్షించుకోవాలి. [illegible]వరకులాగే నిర్భయంగా, స్వేచ్ఛగా జీవిస్తూ మన సంతతిని మనం అభివృద్ధి చేసుకోవాలి. ఎవరు అనుమతించినా అనుమతించకపోయినా, ఆ బాధ్యతను మేము చేపడతాం. సంఘీభావం, ఐకమత్యం వుంటే సాధ్యం కానిది ఏదీ లేదు" అని ఆ బృందం బయల్దేరింది -"మార్జాలం! నశించాలి!" అని [illegible] నినాదాలు చేస్తూ.

సుమారు అరవై ఎలుకలు ప్రాణభయం లేకుండా ధైర్యంగా గంట పట్టుకుని ఓ మూల నించున్నాయి. మెల్లిగా పిల్లిలా నడుస్తూ ఆ పిల్లి వస్తూ వుంటే చూసి, అన్నీ ఒక్కసారిగా దాని మీద పడ్డాయి. ఆపిల్లి "మియ్యోమియ్యో" మంటూ వుండగా, కదలకుండా కొన్ని ఎలుకలు పట్టుకున్నాయి. కరవకుండా కొన్ని నోరు మూసేశాయి. తక్కిన ఎలుకలు గంట ఎత్తి దాని మెడలో గట్టిగా బిగించి కట్టేసి, ఆనందోత్సాహాలతో జయజయధ్వానాలు చేస్తూ వెళ్ళిపోయాయి. ఐతే, ఆ ఎలుకలు ఆశించినట్టు గంట చప్పుడు చేస్తూ ఆ పిల్లి తిరగడం జరగనేలేదు. గంట మెడకి గట్టిగా బిగించడంతో ఊపిరాడక, ఆ పిల్లి అప్పుడే చచ్చింది.


---

## అప్పుడే

బయట జోరుగా వర్షం కురుస్తోంది. పోర్షన్ చూపిస్తున్నాడు సూర్యచంద్రరావు.

అద్దెకొచ్చినాయన అదిరిపోయాడు. ఇల్లంతా ఎక్కడ పడితే అక్కడ కురుస్తోంది.

"ఏమిటిసార్! ఎప్పుడూ ఇలానే కురుస్తుందా ఈ



పోర్షను?" అని అడిగాడు.

"అబ్బె లేదండి! ఎప్పుడూ కురవదు. ఇలా ఎప్పుడైనా వర్షం వచ్చినప్పుడే కురుస్తుంది" పళ్ళు కుట్టుకుంటూ చెప్పాడు సూచంద్రనావ్.

***

1. Celebrated by Hindus all throughout India, Vansanta Panchami honors the goddess of learning, Saraswati, by placing " instruments of learning " before her and performing pooja. This is to insure a good education for the rest of the year.
2. This famous dance festival, perfomed by only the best artists in India, takes place in the Chandella temples of Khajuraho, near the ancient caves of Ellora.
3. The Holi festival is celebrated by throwing color dust and water on eachother. On the evening of the first day, bonfires are lit to symbolize the destruction of evil. Holi is known as the day that all inhibitions and civility are set aside as Krishna and Kama are presiding over the festival.
4. Goa, with its 50 persent Christian population is the sceneof many Christain holidays such as Christmas and Carnival ( like the one in Rio).
5. Celebrated by Sikhs, Baisakhi is the day the Guru Gobind Singh founded the Khalsa. This is one of the occasions that the vigorous Bhangra is performed.
6. The month long festival of Ramzan allows the devotee to eat only after sunset and before sunrise each day.
7. In this temple festival, 30 elephants face eachother in friendly rivalry to honor two parties known as Thiruvambadi and Paramekkavu. This festival is known as Trichu Pooram.
8. Sisters tie colorful bracelets onto the wrist of their brothers who in turn give them money and pledge to protect them.
9. Lord Rama's victory over Ravana is celebrated during Dussera.
10. Deepawali celebrated the of Lord Rama'a 14-year exile. Lamps are lit to illumiate the streets and homes and to welcome Lord Rama from the forest
11. Teej celebrated the reunion of Shiva and Parvati after a long separation. On this day, swings are hung and women honor Parvati in song and dance.
12. On Rathyathra, Lord Jagannath is taken from the temple to his summer home (orhis aunt's house). After ten days he brought back. Both days involve hugh chariot or "rath" processions.
13. Tarnetar Mela, celebrated by the tribes of Tarnetar and Saurashtra, is a fair that acts as a marriage market. This is held at Trineteshwar in which the wedding of Arjuna and Draupadi is also celebrated.
14. In the town of Mehrauli, near New Delhi, Hindu and Muslims come together for a flower festival, as a symbol of communal harmony.
15. Celebrated mostly in Bengal and south India, Nag Panchami is the festival of serpents. Live cobras and their images are worshipped by offering them milk.
16. Throughout India Rama Navami is celebrated as the birthday of Lord Rama. During the eight days receding the birthday it is considered auspicious to read and listen to the epic Ramayana.
17. If the devotee remains awake all night listening to sacred texts, then the Puranas promise the devotee material prosperity and paradise after death.
18. Mainly in the cities, the young and old take part in the Kite Festival. Colorful kites fill the sky and competion becomes fierce as kites are cut down by other kites specially flown with glass covered strings.
19. The bonfires lit on Boghi Pongal are symbolic of 'out with the old and in with the new'. On this first day after harvest, new housewares and clothing is bought for the start of the year.
20. The big fair held at Hemis Gompa, is to celebrated the birthday of padmasambhava, the founder of Lamaism.

---

Answer to last month's Question of the month

Q : Amongst all mammals/primates which one has the most nutritious milk ?
A : Elephant seals' milk! The baby seals gain 150 lbs in 3 weeks !

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**
Serving Central New Jersey
WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ______________ ______________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ______________ ______________
(Dr./Mr./Mrs./Ms.) Last First

CHILDREN/: ______________ ______________
DATE OF
BIRTH ______________ ______________

______________ ______________

ADDRESS: ____________________________
No. Street

____________________________
City State/Zip Code

PHONE: ______________ ______________
Home Office

OCCUPATION: ______________ ______________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________ DATE:__________

==============================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

----------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________________________
Address:____________________________

City/State/Zip Code__________________

రాగం॥ హిందోళ తాళం॥ ఆది

కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు
కొండలంత వరములు గుప్పెడు వాడు ॥ కొండలలో॥
కుమ్మర దాసుడైన కురువరతి నంబి
ఇమ్మన్న వరములెల్ల నిచ్చిన వాడు
దొమ్ములు చేసిన యట్టి తొండమాన్ చక్కురవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నిలుచిన వాడు ॥ కొండలలో॥
అచ్చపు వేడుకతోడ అనంతాళు వారికి
ముచ్చిలి వెట్టికి మన్ను మోచిన వాడు
మచ్చిక దొలక తిరుమల నంబితో నిత
నిచ్చ నిచ్చ మాటలాడి నొచ్చిన వాడు ॥ కొండలలో॥
కంచిలోన నుండ తిరుకచ్చి నంబి మీద కరు
ణించి తన యెడకు రప్పించిన వాడు
ఎంచి ఎక్కుడైన వేంకటేశుడు మనలకు
మంచి వాడై కరుణ పాలించిన వాడు ॥ కొండలలో॥

పరమ పవిత్రములైన సప్తగిరులపై స్థిరనివాస మేర్పరచుకున్న వాడే వేంకటేశుడు — కోనేటి రాయుడు — వీరికే కోనేటి రాయ బిరుదు... "తాసాం ఆవిరభూచ్ఛౌరిః .. సాక్షాన్ మన్మథ మన్మథః" అన్న వేదవ్యాసోక్త శ్రీమద్భాగవత ప్రగణ్యుడైన — గోపికల కాలమునాటిది — ఆనాటి కోనేటి రాయ బిరుదు ద్వాపరయుగానంతరం — కలియుగమునందున అనంతాళ్వారుల మూలంగా శ్రీ పుష్కరిణిలో — కోనేటి రాయుడైనాడు. ఇంక కొండలంత వరాలు గుప్పించడానికి — వీరికేం కొదువ — శ్రియఃపతికి శరణాగత త్రాణ పరాయణ బిరుదాంకితులు. "అపార కారుణ్య సౌశీల్య వాత్సల్య ఔదార్య ఐశ్వర్య, సౌందర్య మహోదధే" — యివ్వరా! మరి!!

"చాతుర్ వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః" అని భాగవత శ్రేష్ఠులగుటకు జన్మ ప్రాధాన్యం కాదని — "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అని — శరణాగతి పొందిన దాసులకు సర్వ పాప నివృత్తి ప్రసాదించి — కుమ్మర దాసుడైన కురువరతి నంబికి (నంబి — భగవంతుడైన శ్రీమన్నారాయణునిపై మహా విశ్వాసముంచిన దాసుడు) ఎన్నో వరములిచ్చిన స్వామి —

తొండమాన్ చక్రవర్తి — పూర్వాపరములు విచారింపక — వారి అభ్యర్థనపై సప్తగిరియందు స్థిరనివాసమేర్పరుచుకున్న స్వామి — ఎందుకని' —

నాహం తిష్ఠామి వైకుంఠే,
యోగినాం హృదయేషు వా —
యత్ర గాయంతి మద్భక్తాః
తత్ర తిష్ఠామి నారద — "అందుకు

తన దాసానుదాసుడైన అనంతాళ్వారుల వారికి మెచ్చి, ముచ్చిలి (దొంగతనముగా) మట్టి తట్టలు మోసిన స్వామి — (స్వామివారి తిరుమలలో 11వ శతాబ్దికి ముందు శ్రీ పుష్కరిణి లేదు — ఆకాశ గంగా తీర్థమే — స్వామికి కైంకర్య పరుడైన ఆళ్వారులవారు ప్రస్తుత పుష్కరిణిని స్వయంగా త్రవ్వుతున్నారు — వారి పత్ని — గర్భవతిగనుండి, మట్టితట్ట మోయలేక మోస్తున్నప్పుడు — స్వామి స్వయంగా 12 సంవత్సరాల బాలునిగా వచ్చి, ఆ మట్టి తట్టలను ఆళ్వారుల వారి పత్ని శిరస్సు నుండి, తానందుకుని మోసారు. అనంతాళ్వారుల వారికీ విషయం తెలిసి, స్వామికి కైంకర్య భాగ్యం తమ భార్యాభర్తలకు ప్రసాదించమని వేడిన, వినకుండా, మట్టి మోస్తున్న బాలకుని బెదిరించుటకై గునపమును విసరగా, అది పోయి జారి, స్వామికి చుబుకమున (గడ్డముపైన) తగిలి, రక్తస్రావమై, ఆ బాలుడు పరుగెత్తి వెడలిన పిదప, అన్వేషకునకు, గర్భగుడిలో ప్రవేశించిన అనంతాళ్వారులకు రక్తస్రావితమైన తన చుబుకాన్ని) [illegible]స్తారు — మట్టి మోసినది స్వామియే నని తెలిసి — రక్తస్రావాన్ని ఆపుటకు తొలిసారిగా అనంతాళ్వారుల వారు స్వామికి కర్పూరాన్ని పూసిన ఘట్టమది) ఆవిధంగా స్వామి దాసుడికి దాసుడై తామ దాసుల, భాగవతుల తిరువడిని శిరస్సున తెల్లనామంగా ధరించాడు.

తిరుమల నంబితో, అన్ని వేళల, యిష్టాగోష్ఠి సాగించి, తన భక్తుడైన గోవిందాచార్యులవారు కాళహస్తిలో తమోగుణయుక్తమైన శైవారాధనల నుండి విముఖుని గావించి, తన చెంత చేర్చుకుని ఎంబెరుమానార్, ఎంబార్ అని కీర్తించిన స్వామి — ఈ వేంకటేశుడు.

కంచి వరదరాజ స్వామికి కడు ప్రీతిపాత్రుడు, గాన కళానిపుణుడునైన శ్రీమాన్ తిరుకచ్చినంబిని (కంచి పూర్ణులవారు) స్వయముగ పిలిపించుకుని, తిరుమలలో తన సన్నిధిలో గానామృతాన్ని గ్రోలిన పరంధాముడే శ్రీనివాసుడు — శ్రీ వేంకటేశుని కరుణాపాత్రులు భాగవతులు — వర్ణ విచక్షణకు అతీతులు — కంచిపూర్ణులు, కురువరనంబి, శఠరిపులం, తిరుమంగై స్వాములు. ఎందరో మహానుభావులు — భాగవతాగ్రేసరులు — అందరికీ వందనములు


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
P.O. BOX 1827, TROY, MI 48098
invites applications for


**THE SECOND MISS & MISTER TELUGU AMERICA**

Eligibility Requirements:

a. Contest is open to all never-married (and winner should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1991.
b. Should have stayed for 10 years in USA & Canada and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1991.
c. At least one of the ancestors should be of Telugu Origin
d. Should have at least a "B-" average for two years prior to May 31, 1991.

Judging in Academic & Extra Curricular (School, Community & Social Activities, Telugu Speaking Skills (only), American or Middle Eastern Fine Arts (No Belly Dancing), Indian Fine Arts, IQ & Poise and Extempore Answers to questions etc.

**Please send $5.00 (non-refundable) for application to Dr. Kidambi Raghunath, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. (908) 463-0876. LAST DATE FOR APPLICATION: MAY 15, 1991.**




మనిషెత్తు లోతు తవ్వి, పైన ఐదడుగుల ఎత్తులో లేపిన గనెట్ రాళ్ల కట్టడం పూర్తయింది పిల్లర్లతో పని లేకుండా. అంత పెద్ద గొయ్యి నింపడానికి చాలా మట్టే అవసరమైంది.

"ఈ పనంతా ఒక ఎత్తు. క్యూరింగ్ చేయడం మరో ఎత్తూ నండయ్యా. మా పోరగాడ్ని పెట్టుకుంటే సరి. రోజుకు పన్నెండు రూపాయి లియ్యాల్సొస్తది" అన్నాడు మేస్త్రీ కొండయ్య శ్రీహరిరావుతో.

"రోజుకు పన్నెండా! ఒట్టిగా నీళ్లు కొట్ట టానికి" ఆశ్చర్యంగా అన్నాడు శ్రీహరిరావు.

"మేం కొడతాంలే నాయనా నీళ్లు. ఓ వారం, పది రోజులే కదా!" ఒకేసారిగా అన్నారు అక్కడే వున్న శ్రీహరిరావు తల్లీ, తండ్రీ.

"మీ వల్లేమవుద్దమ్మా ముసలాళ్లు పాపం! పెద్ద బిల్డింగ్ కట్టబోతూ వంద రూపాయల కాడ చూసు కుంటారా ఎవరైనా" అన్నాడు కొండయ్య విష్యూరంగా.

"కాదులే కొండయ్యా! వంద మిగిలినా మిగిలినట్లే కదా! పెద్ద ఖర్చులో వున్నాడు పిల్లాడు" అన్నారా వృద్ధ దంపతులు.

"సరే మీ ఇష్టం" అనెల్లిపోయాడు కొండయ్య.

మేస్త్రీ కొండయ్యన్నా మీవల్లేమవుతుందన్నాడుకానీ, కొడుకు శ్రీహరిరావు మాత్రం మాటవరసకయినా వద్దనలేదు.

బావిలో నుండి ముసలాయన చేతులొణుక్కుంటూ నీళ్లు తోడుతుంటే, పడుతూ లేస్తూ నడుములు గుంజు తున్నా మోకాళ్లు పట్టుకుపోతున్నా లెక్క చేయకుండా ఫౌండేషనంతట్నీ ఆరంగారంగా నీటితో తడుపుతుండేది సీతమ్మ.

ఇల్లు లింటల్ లెవెల్ కొచ్చింది. ఆ తర్వాత శ్లాబ్ వేశారు. చెక్క విప్పిన తర్వాత రెండు కోటింగ్‌ల ప్లాస్టరింగు, తర్వాత ఫ్లోరింగు, కరెంట్ ఫిట్టింగ్స్, వాటర్ కనెక్షన్లూ, బోర్‌వెల్ వేయించడం, మోటార్ బిగిం చడం... ఒకటేమిటి? అన్నీ చకచకా అయిపోయాయి. ఇల్లు అన్ని హంగులతో పూర్తయి అందంగా తయా రైంది. త్వరగా పనవుతుందని కూలీలతో పాటు మాల్ అందించడం దగ్గర నుంచి ప్లాస్టరింగ్ అయింతర్వాత, రంగులు వేసిం తర్వాత గోడలకు నీళ్లు కొట్టడం లాంటి వన్నీ చేశారు శ్రీహరిరావు తల్లీ, తండ్రి.

"ఎందుకమ్మా ఈ వయసులో మీకీ కష్టాలు, హాయిగా చూస్తూ కూర్చోక" అనేవాడు కాదు శ్రీహరి రావు.

ఎవరూ దగ్గర లేకపోతే పనివాళ్లు సరిగా చేయరని ఎండకెండుతూ కూర్చుని పన్లు చేయించారు ఆ ముసలి వాళ్ళిద్దరూ ఓపిక లేకపోయినా.

ఒక మంచి ముహూర్తాన మాఘమాసంలో గృహ ప్రవేశమయ్యారు శ్రీహరిరావు దంపతులు. సత్యనారా యణస్వామివారి వ్రతం జరుపుకున్నారు. అత్తమామ లకు, బావమరుదులకు, భార్య తరపు వారందరికీ ఘనంగా బట్టలు పెట్టాడు శ్రీహరిరావు.

తన కొడుకు, కోడలు, మనుమలూ, మనవరాండ్రు చల్లగా, హాయిగా వుంటే చాలనుకున్న ఆ పిచ్చి వృద్ధ దంపతులు కొడుకు వాళ్లందరి ముందూ తమను పట్టించుకోకపోయినా బాధపడలేదు. పనివాళ్లకంటే హీనంగా బట్టలు కట్టుకున్న వాళ్ళిద్దరూ తెరవెనుక వంటపన్లూ, కడుగుడుపన్లు లాంటి వాటితో తలమునక లైపోతున్నారు. అతిథులంతా భోజనాలైంతర్వాత వెళ్లి పోయారు. ముఖ్యులే వున్నారు. కాస్త నడుం వాలుద్దా మని, వరండాలో వున్న మెత్తని సోఫాపై కూర్చో బోయింది శ్రీహరిరావు తల్లి సీతమ్మ.

"అయ్యయ్యో! అక్కడ పడుకోకే... మాసిపోతుం దది. బోల్డు డబ్బు పెట్టి కొన్నది మరి" గాభరాగా అన్నాడు శ్రీహరిరావు ఆఫీస్ కొలీగ్స్ ముందు. ఎందుకో మనసు చివుక్కుమన్నది సీతమ్మకు.

ఆరోజు నుంచే తల్లినీ, తండ్రినీ చీటికీ మాటికీ కసురుకునేవాడు శ్రీహరిరావు. వాళ్లు నడిస్తే ఖరీదైన ఫ్లోరింగ్ మాసిపోతుందని తిట్టేవాడు. కొడుకే గౌర వించకపోతే కోడలసలు లెక్క చేస్తుందా! ఆవిడా సాధిం చేది సందు దొరికితే. ఇంటికొచ్చినవాళ్లకు వీళ్ళు తన తలిదండ్రులని చెప్పుకోడానికే సిగ్గుపడేవాడు శ్రీహరి రావు.

అవునుమరి. తాజ్‌మహల్ గురించి చెప్పుకుంటారు గానీ దాన్ని అంత అందంగా మలచిన కార్మికుల గురించి ఎవరైనా అనుకుంటున్నారా? తన అందమైన ఇంటి కోసం వాళ్లెంత శ్రమించారో ఇప్పుడు శ్రీహరిరావుకు అనవసరం.

ఇల్లు కట్టబోయే ముందు సిమెంటు, ఇనుప సామాన్లు, చెక్కలూ పెట్టుకోవడానికి ఒక రేకుల గది వేశారు. దాంట్లోకి బలవంతంగా నెట్టాడు తల్లినీ, తండ్రినీ శ్రీహరిరావు వాళ్లుంటే ఇంటి అందం చెడి పోతుందంటూ.

ఇల్లు కట్టేటప్పుడు పడ్డ శ్రమకు సరైన వైద్యం లేక, బలమైన ఆహారం లేక, అదీ వేళకు లేక కదలలేని స్థితికొచ్చారు వాళ్ళు. కొడుకు నిరాదరణ మరింత క్రుంగదీసింది. వాళ్లనక్కడ నుంచి కూడా వెళ్లగొట్టా లని ఈ ఇల్లే అమ్మాలనుకుంటున్నానని బెదిరించేవాడు వాళ్ళని. పస్తులతో ఎముకల గూళ్లలా తయారయ్యారు వాళ్ళు.

"మనిద్దరం ఎటైనా వెళ్లిపోదామండీ! ఏ అనాథ శరణాలయంలోనో చేరిపోదాం" అన్నదొకరోజు ప్రాణం విసిగిపోయిన సీతమ్మ భర్త పరంథామయ్యతో.

"ఇదేమైనా సినిమానా గమ్యం తెలియని బాట సారుల్లా దూరతీరాలకు సాగిపోవడానికి? ఇది జీవితమే పిచ్చిదానా! పండుటాకుల్లాంటి మనం ఏ క్షణాన రాలి పోతామో మనకే తెలీదు. అనాథ వృద్ధుల శరణా లయంలో చేరిపోవడం అంత సులభమనుకున్నావా? చేరి మన వాడి పరువు తీయడం భావ్యమా? చెప్పు. మన జీవితాలిలా గడిచిపోవాల్సిందే వాడెట్లా ఆడిస్తే అట్లా... ఈ బతుకులింతే ఇహ..." నిస్సహాయంగా అంటూ ఎండిపోయిన పుల్లలాంటి కుడిచేయి చాచి ఎముకల గూడులాంటి సీతమ్మను ఓదార్పుగా దగ్గరకు తీసు కున్నాడు పరంధామయ్య.

— శ్రీగిరిరాజు విజయలక్ష్మి

ఒక రచయిత సృష్టిని, వందమంది బాగున్నదో లేక బాగులేదో అని చెప్పవచ్చు. కానీ అందులో ఒక్కడు ఆ రచన యెందుకు బాగుందో లేక యెందుకు బాగులేదో చెప్తాడు. నిజానికి అతని అభిప్రాయం ఒక లక్షమంది పాఠకుల బేరీజుతో స మానం. రచయిత ఆ ఒక్క పాఠకుని కోసం వుత్సా హంతో రాసుకునిపోవాలి.

— బలివాడ కాంతారావు

ధర్మాల్ని పాటించడమంటే ఎండలో నిలబడి, నేల మీదికి ఒంగి తమ నీడల్ని గుర్తించి, దాని చుట్టూ గిరి గీసుకోవడం.

** ** **

కవిత్వమంటే, రక్తం చిందే గాయంలోంచో, చిరునవ్వే పెదవుల మీద నుంచో వెలువడే పాట.

తెలుగు కథ

# జైలుపక్షి

పిప్పళ్ళ సూర్యప్రకాశ రావు

యమభటులు విసిగిపోయారు. ఆ మొండి ఖైదీని యమధర్మరాజు దగ్గరికి తీసుకెళ్ళి యిలా మొర పెట్టుకున్నారు.

"మహాప్రభో! సలసల కాగేనూనెలో వేసినా యితను చిరునవ్వునవ్వుతున్నాడు. ఎర్రగా కాల్చిన యినపవూచలతో వాతలు పెట్టినా మనిషిలో చలనం లేదు. కొరడాలతో కొడుతున్నా ఒక్కసారి కూడా అబ్బా అనలేదు. నిప్పుల గుండంలో తోసేసినా కూడా ఏకవటం లేదు."

యమధర్మరాజు ఆ యువకుణ్ణి ఎగాదిగా చూసి ఆలోచనలో పడ్డాడు. కొంపతీసి విష్ణుమూర్తి కాని ఆ రూపంలో తనను పరీక్షించడానికి వచ్చాడా అన్న అనుమానం ఆయనలో ఎందుకో రేగింది.

"ఎవరు నువ్వు?" అని గద్దించాడు యమధర్మరాజు. యువకుడు చిరునవ్వు నవ్వాడు. చేతులు జోడించి విన్నమ్రుడై "స్వామీ! నేనెవరో తర్వాత చెప్తాను కానీ నాదో చిన్న విన్నపం."

ఏమిటన్నట్టు చూశాడు యమధర్మరాజు.

"తప్పులు ఒప్పించడానికి తమరు ఆచరిస్తూన్న పద్దతులు చాలా పాతవై పోయాయి. మీరు ఆధునిక పద్ధతులు ఆచరించకపోతే భూలోకవాసులు మిమ్మల్ని లెఖ్ఖచేయరు. అందరూ చంకలు కొట్టుకుంటూ మీరు పిల్చిన వెంటనే యీ లోకానికి ఎంచక్కా వచ్చేస్తారు. అప్పుడు మీకు కూడా జనాభా సమస్య ఎదురవుతుంది."

ధర్మరాజు కంగారుపడ్డాడు.

అవతల ఇండియాలో జనాభాను తగ్గించడాన్కి తనూ, తన స్టాఫ్ నైట్ డ్యూటీలు కూడా చేస్తున్నారు!

"మీరు అనుమతిస్తే మీ ముందే కొన్ని నవీన పద్ధతుల్ని చూపెడ్తాను. కావల్సిన సామాగ్రి సమకూర్చండి మహాప్రభో!" అని వేడుకున్నాడతను. యమధర్మరాజు ఆలోచనా నిమగ్నుడైనాడు. జనాభా సమస్యకంటే అసలు భూలోకవాసులు తనంటే భయపడరేమోనన్న భయమే అతన్ని పట్టుకు పీకుతోంది.

"అతనికి కావల్సిన సామాగ్రి వెంటనే సమకూర్చండి" అని ఆజ్ఞాపించాడు.

రూళ్ళకర్ర, వెదురు గడ, కారం, తేళ్ళు, జెర్రులు, మంచు ముక్కలు, రెండు కుర్చీలు మొదలైనవి వచ్చాయి!

కొందరు భటుల్ని కూడా సాయంగా యిచ్చాడు ధర్మరాజు. కుర్రాడు చేసే పన్ని నరకవాసులు చూసేస్తే మొండి కెత్తి పోతారన్న భయంతో 'ఓపెన్ థియేటర్'లో కాకుండా "ఇన్ కెమేరా" ఏర్పాటుచేయించాడు.

కుర్రాడు రెండు కుర్చీల మీద గెడను వుంచాడు. ఒక భటుడికి రెండు చేతులు కట్టి వెదురు గెడ మీద వేలాడదీసి గెడను తిప్పడం మొదలెట్టాడు. అంతే!

ఆ యమభటుడు ఒక బంగారం ముక్కని భటుక్కున కక్కాడు నోట్లోంచి. అది పాతికేళ్ళక్రితం ఓ పీలునామా ఫోర్జరీ చేయడాన్కి అయిదు నిమిషాల ఎక్స్ట్రా టైమిచ్చినందుకు చచ్చిపోతున్న ఓ సేఠ్‌జీ ఆ యమభటుడికి యిచ్చిన లంచం!

మంచు ముక్కల్ని ఒక బకెట్లో పెట్టి మరో భటుడి మొహాన్ని అందులో అరగంట సేపుంచి, పైకి తీసి వెంటనే కళ్ళలో కారం కొట్టాడు! ఆ భటుడు తట్టుకోలేక గంతులువేస్తూ, "బాబోయ్ తప్పు ఒప్పుకుంటాను. చచ్చిపోయినా కుర్చీ కదులుక్కున్న యీ ... అరనిముషంలోనే ... ఆరుపొర్ల ... కుర్చీల ... దిక్కున్న చోట చెప్పుకో రాను పొమ్మన్నాడు. దిక్కుతోచక చచ్చినా పదవి నంటి పెట్టుకున్న నాయకుణ్ణి చచ్చినట్టు మన ఖాతాలో ఎంట్రీ చేసినందుకు క్షమించండి మహాప్రభో! నేనీ బాధ భరించలేను" అని ధర్మరాజు కాళ్ళు పట్టుకున్నాడు.

మరో భటుణ్ణి పిలిచి చీలమండల మీదా, మోచేతుల్లోనూ సుతారంగా మేకులు కొట్టడం ప్రారంభించాడు కుర్రాడు!

"మా ఆఫీసులో డెత్ సర్టిఫికెట్ పోయింది. కాబట్టి మీ ఆయన క్రితం నెల చచ్చినా ఈ నెల చావలేదని, లంచంకోసం నా పెళ్ళాన్ని అల్లరి పెడుతున్న ట్రెజరీ క్లర్క్‌ని బతిమలాడి ఏస్తానని వెళ్ళిన గుమస్తా గుర్నాథానికి మిమ్మల్నడక్కుండా అవుట్ పాస్ యిచ్చినందుకు క్షమించండి" అని గిలగిల తన్నుకున్నాడా భటుడు!

పారిపోతున్న మరో భటుణ్ణి పట్టుకుని, అతని ఒంటి మీద తేళ్ళు, జెర్రుల్ని కొంచెం సేపు నాట్యం చేయించి, అవి బట్టల్లోంచి పారిపోకుండా పంచె చొక్కాల చివరలను భద్రంగా కట్టుకట్టాడు. "ఒక నిరుద్యోగికి సాయంచేసిన దానికి యింత శిక్షా స్వామీ"

పాతికేళ్ళుగా 'ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్'ల ముందు నిల్చుని ఎలాగూ మావాళ్ళు నాకు వుద్యోగానికి 'కాల్' యివ్వరు. కనీసం యమధర్మరాజుకైనా చెప్పి చావుకైనా 'కాల్' పంపవయ్యా అని కాళ్ళావేళ్ళా పడితే, ఆ 'జీవచ్ఛవాన్ని' తీసుకొచ్చి ఏ లిస్టులో వేర్చాలో తెలియక పెండింగ్ లిస్టులో పెట్టినమాట వాస్తవం బాబోయ్" అని లబోదిబోమన్నాడు ఆ భటుడు కూడా!

యువకుడు చేతులు జోడించి –

"యమధర్మరాజా!

మచ్చుకి యివి కొన్ని మాత్రమే. యింకా.... ఎవడి 'మూత్రం' వాడికే పట్టించవచ్చు. కారం పూసిన రూళ్ళకర్రల్ని శరీర రంధ్రాల్లో కూడా దూర్పించవచ్చు......"

"ఆపు!" గద్దించాడు యమధర్మరాజు.

తన భటులు తన కళ్ళ ముందే గిలగిలా కొట్టుకుంటూంటే చూడలేక కళ్ళు మూసుకున్నాడు. భయంతో యమధర్మరాజుకి చెమటలు పట్టేసాయి కూడా! మెల్లగా కళ్ళు తెరిచాడు. అతని కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. వీడి కడుపుడకా. తన భటులచేత ఎన్నో ఏళ్ళుగా దాచుకున్న ఎన్ని నిజాల్ని కక్కించాడు!.

యమధర్మరాజు కోపాన్ని గ్రహించిన కుర్రాడు–

"స్వామీ! దేవ దేవునికి కూడా లంచం మప్పించగల నేర్పు మాకుంది. మీ భటులను అనవసరంగా కోప్పడకండి. ఇందులో కొందరు ఏ తప్పూ చేసివుండకపోవచ్చు. కాని చేయని నేరాల్ని కూడా ఒప్పించే గొప్పదనం నేను చెప్పిన ఈ పద్ధతుల్లోనే వుంది!" అన్నాడు.

"ఇవన్నీ నీకెలా తెల్సు? యింతకీ ఎవరు నువ్వు?" అని గద్దించబోయి అర్థింపుగానే అడిగాడు యమధర్మరాజు!

"భారత దేశంలో పోలీసు లాకప్పుల్లోంచి అర్ధాంతరంగా అంతర్ధానమవుతున్న అనేకమందిలో నేనూ ఒకణ్ణి. అంతకన్నా మరేంకాను" అని గర్వంగా మీసం మెలిగుసుకొన్నాడా కుర్రాడు.

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

PACIFIC CONTRACTS, INC

* Imports/Exports
* Offshore Manufacturing
* Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

Srinivas Polavarapu

కథా కేళి:
మల్లాది వెంకట
కృష్ణమూర్తి

ఆరుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఆ ఇంటర్‌వ్యూకి వచ్చారు. విజయవాడ రైల్వే స్టేషన్ వారు నిర్వహిస్తున్న ఇంటర్‌వ్యూ అది. హాజరయిన అభ్యర్థులంతా ఆ వుద్యోగం తమకి వస్తుందో రాదోనని ఆందోళన చెందుతున్నారు. తమకే రావాలని దేముణ్ణి ప్రార్థిస్తున్నారు.

ఇంటర్వ్యూ మొదలైంది. మొదటగా లోపలికి వెళ్ళిన అభ్యర్థిని ఎగా దిగా చూసారు ఇంటర్‌వ్యూ బోర్డు మెంబర్స్ నలుగురు. ఆమె అప్లికేషన్‌ని చదివి పెదవి విరిచారంతా.

"ఆలిండియా రేడియోలో కథానికలు చదువుతుంటారా?" అడిగాడు స్టేషన్ సూపరింటెండెంట్.

"అవునండి. పాతికపైనే చదివాను" చెప్పిందా అమ్మాయి కోకిలని మరిపించే స్వరంతో.

"మీరు వెళ్ళచ్చు" చెప్పాడు స్టేషన్‌మాస్టారు.

తర్వాతి అభ్యర్థి అప్లికేషన్‌ని చూసిన ఆ నలుగురు మొహాలు అసంతృప్తిని వెల్లడించాయి. రెండో అభ్యర్థి అడగకుండానే చెప్పింది.

"నేను రేడియో నాటికల్లో వేషాలు వేస్తుంటానండి. రేడియో ఆడిషన్ అయిదేళ్ళ క్రితం పాసయ్యాను. ఈ పోస్ట్ నాకిస్తే చక్కగా పని చేయగలను."

నలుగురు తల పంకించి బయటకి పంపేసారు ఆమెని. మూడో అభ్యర్థి కూడా అమ్మాయే.

"రేడియోలో అనౌన్సర్‌గా పని చేసారా మీరు కొంత కాలం?" అడిగాడు ఒకాయన.

'అవునండి. దయచేసి నన్ను సెలెక్ట్ చేసుకోండి' అన్నట్టుగా చూసి తల తిప్పింది అవునన్నట్టుగా.

"నీ పేరు?" అడిగాడొకాయన.

"లక్ష్మి. కేజువల్ అనౌన్సర్‌గా ఆలిండియా రేడియో, విజయవాడలో పధ్నాలుగు నెలలు పని చేసానండి" చెప్పింది.

తర్వాతి అభ్యర్థి మొగ కాండిడేట్.


అతను అద్భుతంగా పాటలను పాడతాడని అప్లికేషన్‌కి జత చేసిన సర్టిఫికెట్ల ద్వారా తెలుసుకున్నారు ఇంటర్‌వ్యూ బోర్డు మెంబర్లు. అతని ముందే చెవులు కొరుక్కున్నారు.

"నేను విజయవాడలో జరిగే అనేక సభల్లో కంపీర్‌గా కూడా పని చేస్తుంటానండి. నా గొంతు మైక్‌కి బాగా సూట్ అవుతుంది" చెప్పాడతను.

తలవూపారు ఇక వెళ్ళచ్చు అన్నట్టు.

"నా పాటలు, పద్యాలు కేసెట్స్‌గా హెచ్.ఎం.వి. కంపెనీ రిలీజ్ చేస్తోందండి."

తనతో తెచ్చిన కొన్ని కాగితాలని రుజువు అన్నట్టుగా చూపించబోయాడతను. వాళ్ళు వాటిని చూడకుండా చెప్పారు.




"అవసరం లేదు. మీకు త్వరలో ఏ సంగతీ తెలియచేస్తాం."

అతను వెళ్ళాక వచ్చిన అమ్మాయి శాస్త్రీయ సంగీతాన్ని చిన్నప్పటి నుంచే నేర్చుకుంది. చాలాచోట్ల కచేరీలు చేసింది. మహానాడులో కూడా. ఆమె వెళ్ళాక మళ్ళీ ఆ నలుగురు తమకు తాము చర్చించుకున్నారు. తాము వెదికే కేండిడేట్ తమకి దొరకదేమో నన్న అనుమానం నలుగురు వెలిబుచ్చారు.

తర్వాత వచ్చిన కేండిడేట్ పేరు మేరీ. ఆమె కేరళ యువతి.

"తెలుగొచ్చా?" అడిగాడు స్టేషన్ సూపరింటెండెంట్ ఆసక్తిగా.

తల వూపింది బదులుగా.

"హిందీ, ఇంగ్లీష్?"

మళ్ళీ తల వూపింది.

"ఏదయినా మాట్లాడు" చెప్పాడు అసిస్టెంట్ స్టేషన్ సూపరింటెండెంట్.

ఆమెకి ఆ రోజు దిన పత్రికని అందించారు. ఆమె దాన్ని అందుకుని, 'రిజర్వ్‌డ్ ఖాళీలు త్వరలో భర్తీ' అన్న వాక్యాన్ని 'రిజరువుదు కాలీలు త్వర్లో బర్తీ' అని చదివింది. ఆమె గొంతు కర్ణకఠోరంగా వుంది. ఆ గొంతు ఆడవాళ్ళకి సంబంధించిందా లేక మగవాళ్ళకి చెందిందా అన్న అంశంమీద పోటీ పెడితే ఒక్కరూ గెలవని టైప్ గొంతు. పైపెచ్చు ఆమె మాటలు జాగ్రత్తగా విన్నా అసలది ఏ భాషో తెలీని విధంగా చదివిందా వాక్యాన్ని.

ఆ నలుగురి మొహాల్లో చిరునవ్వు. ఎంతో ఆనందంగా ఒకరి వంక మరొకరు చూసుకున్నారు.

"టాన్సిల్స్ ఆపరేషన్ చేయించుకుంటే గొంతు కుదుటపడుతుంది. కాస్త స్పష్టంగా..."

ఆమె మాటలకి అడ్డువస్తూ చెప్పాడు సూపరింటెండెంట్.

"ఇట్స్ ఓకే. మేం వెదికే కేండిడేట్ సరిగ్గా నువ్వే. రేపు డ్యూటీలో జాయిన్ అవు. ఆపరేషన్ లాంటి వాటి గురించి ఆలోచించకు."

"థాంక్యూ సర్" చెప్పింది ఆమె ఆనందంగా.

"బయట వున్న కేండిడేట్స్‌ని వెళ్ళిపొమ్మని చెప్పమ్మ" చెప్పాడు స్టేషన్ మాస్టర్ లేస్తూ.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైళ్ళ రాకపోకలను చెప్పే అనౌన్సర్ సెలెక్షన్ పూర్తయింది.

## మొక్కితే దేవుడు

శ్రీనివాస! ఈశ! శేషశైల నివాస
చిత్తగింపు!- మదిని చీల్చురంపు
వినగ కంటగింపు విశ్వలీలల సొంపు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

దేశ కాల గతులు తిరుగతోడగబట్టి
మథనపడిన మదిని మబ్బు లెక్కె!
కుండపోత వోలె కురియును కన్నీరు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

నెమలి కంటిలోన నీరు చిప్పిలుచుండ
కటికవానికెట్లు- కరుణ గలుగు?
అటువిని వసియించు కటికవాడవు నీవు
దేవ కలియుగేశ! తిరుమలేశ!

కటికవాని గుండె కరగింప దలపెట్టి
కలము బట్టినాను!- కవిని నేను
కల్పనములు గావు కలిగిన మాటలే!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

కలిగినట్టి మాట కంటిలో పుల్లయై
చెప్పదలచువాని నొప్పిపెట్టు
నాది వ్రేలు!- మరియు నాదియే కన్నును!!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

కోడికూత మేలుకొలుపంగనే లేచి
కపిల తీర్థమునకు కాలు కదిపి
ముక్కు మూసి మూడు మునుకలు వేసితి
దేవ కలియుగేశ! తిరుమలేశ!

మునిగినాను నీట! ముమ్మారు నీ మాట
తలచినాను నోట తరచి చూడ—
తనువు మీది మురికి తలదాచె మదిలోన
దేవ కలియుగేశ! తిరుమలేశ!

మనసు కడిగి మంచిమార్గమ్ము చూపును
దేవుడనుచు మనసు దిటవుపరచి
దర్శనమ్ము కొరకు దారిని పడినాను
దేవ కలియుగేశ! తిరుమలేశ!

మలినమైన హృదిని కలచు సందియములు
సందెడయ్యెనయ్య! సమయ మిదియె
విన్నవించుకొనెద వినుము ఓపిక యున్న
దేవ కలియుగేశ! తిరుమలేశ!

మొట్టమొదటి కొండ మోర విరిచి నిల్చి
చుక్కలంటుచుండ చోద్యమాయె!
ఎక్కలే ననుకొని వెక్కిరించకుమయ్య
దేవ కలియుగేశ! తిరుమలేశ!

— పులికంటి కృష్ణారెడ్డి

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథల పోటీలో
సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

ఆ టైముకి అలా కిటికీ దగ్గర కూర్చుని, భర్త కోసం ఎదురుచూడడం సీతకి ఓ ముచ్చటయిన అల వాటు. హీరోహోండా ముందు చక్రం వీధి మలుపు తిరగడం ఆమె కంటబడుతూనే ఆమె ప్రతి అవయవం ఆనందంతో స్పందిస్తుంది. ఆమె ముఖం కార్తీకంలో రెల్లుపొదలా పొంగిపోతుంది. రోజూ అయిదున్నరకి ఓ అరనిముషం అటుయిటుగా ఆ చక్రం అలా వీధి మలుపు తిరగాల్సిందే!

కానీ, ఈ రోజు అయిదున్నరయి అరగంటయ్యింది- భర్త జాడలేదు. తెల్లారితే తన పుట్టిన్రోజు- తనకి మంచి గొలుసు కొంటానన్నాడు తను ముస్తాబై కూర్చుంది.. సీత మనస్సు ఆందోళన చెందుతోంది.

ఆరుంపావు...

గాభరాతో, శంకతో ఎరుపెక్కుతూన్న సీత కళ్లు తళుక్కున మెరిసాయి. హృదయం ఝల్లుమంది. చక్రం వీధి మలుపు తిరిగింది. గభాలున తలుపులు తెరచి వీధి గుమ్మం దగ్గరికి పరిగెత్తిన సీత- చిన్న చిన్న దెబ్బలతో నలిగిన బట్టలతో వున్న భర్తని చూస్తూనే విస్తుపోయింది!

"లోపలకి పద- చెబ్తాను" అన్నాడు వెంకట్రావు సీతతో, చిన్నగా నవ్వి.

అతని దెబ్బలవైపు బాధగా చూస్తూ, వేగంగా కొట్టుకుంటూన్న గుండెల్తో అతనిని అనుసరించి లోపలికి నడిచింది సీత.

"సీతా- ఈవాళో చిన్న అడ్వెంచర్ చేయాల్సొచ్చింది. లలిత అని మా కొలీగ్ ఒంటరిగా బస్టాండ్‌లో నిల్చుంటే ఇద్దరు బజారు రౌడీలు ఆమెని ఆటపట్టించి, ఏడిపిస్తున్నారు. సమయానికి నేను అటు వస్తూ, పరిస్థితి గమనించి, వాళ్లతో తలపడ్డాను. ఇద్దరుండడంతో కొంచెం కష్టపడ్డానుగాని, మొత్తానికి వెధవలు తన్నులు తిని, కాళ్లకు బుద్ధి చెప్పారు.."

సీత అప్రయత్నంగానే భర్తకి దగ్గరయ్యింది. అతని దెబ్బల ప్రక్కన సుతారంగా సున్నాలా చుట్టిన గులాబీ పెదవుల మధ్యగా వూదుతూ వుపశమనం కలిగించి, అతని కళ్లల్లోకి ఆరాధనగా చూసింది.

వెంకట్రావు గుండెలు వుప్పొంగాయి.

శరీరం కంచు విగ్రహంలా బిగుసుకుంది.

కించిత్ గర్వం అతని కళ్లల్లో పాకింది.

భార్య చెంపల మీద సుతారంగా మీటి, నుదుట కుంకుమ బొట్టుపైన చుంబించి, ఆమె చేతి గాజులను గలగలలాడించి, ఆమె భుజాలమీదుగా జడలోని మల్లెల సువాసనని ఆఘ్రాణించి, "పాపం- మీ లేడీస్‌కి, వాళ్లతో సమానమయిన బలం వుండదు కాబట్టే, వాళ్లని ఎదుర్కొనే ధైర్యం కూడా మీకు వుండదు కాబట్టే కదా, ఆ స్కౌండ్రల్స్ యిలాంటి దౌర్జన్యానికి దిగేది?!" అన్నాడు వెంకట్రావు జాలిగా.

"అవునూ- వాళ్లతో అంత ధైర్యంగా తలపడ్డారుగదా- మీకు ఫైటింగొచ్చా?" అని అమాయకంగా అడుగు తున్న భార్య కళ్ళల్లోకి హీరోలా చూస్తూ అన్నాడు వెంకట్రావు- "అన్నీ ఆలోచించుకుని రంగంలోకి దిగే వాడు హీరో కాలేదు!"

నవ్వేసింది సీత కిలకిలా.

"ఓకే- ఒక్క ఫైవ్ మినిట్స్‌లో తయారవుతానూ- మనం బజారుకెళ్తున్నాం- నీ బర్త్‌డే ప్రెజెంటేషన్ కొంటున్నాం. ఈ కోమలాంగి రేపు అది ధరించి మాకు ఆనందాన్ని కలిగిస్తుంది" అంటూ డ్రెస్ ఛేంజ్ చేసుకో సాగాడు వెంకట్రావ్ హుషారుగా.

* * *

సమయం అయిదున్నర-
ఇంటి ముందాగింది హీరోహోండా-
కానీ కిటికీ దగ్గర సీతలేదు!
ఇంటికి తాళం పెట్టివుంది!!


ఆశ్చర్యపోయాడు వెంకట్రావు!!

'అరె- ఈ టైములో ఎక్కడికి వెళ్లింది చెప్మా? అందులో బజారుకెళ్దాం అనుకున్నాం- రేపు ఫస్ట్ వెడ్డింగ్ డే- నా డ్రెస్ రెడీగా వుంది- తనకి శారీ కొంటానన్నాను' అనుకుంటూ, వీధి పొడవునా చూసిన వెంకట్రావు కళ్లల్లో- చేతిలో కూరగాయల సంచీతో వస్తూన్న సీత పడింది!

భర్తని చూస్తూనే మరింత వేగంగా నడుచుకు వచ్చిన సీత, "సారీ అండీ- బజారు నుంచి రావడం లేటయ్యింది" అంటూ తాళం తీసింది.

"అదేవిటే, అంత అలసటగా కనిపిస్తున్నావు? అరె, ఆ జుట్టేవిటీ అంతలా చెదిరిపోయిందీ- ఇలాగేనా బజారుకెళ్లేదీ.." అంటూ మెత్తగా కోప్పడుతూన్న భర్తని వారిస్తూ దగ్గరకు చేరి, "ఆ.. ఏంలేదండీ- వెళ్లేటప్పుడు నీట్‌గానే వెళ్లాను- వచ్చేటప్పుడు తప్పనిసరయి చిన్న ఫైటింగయ్యిందంతే" అంది సీత.

"కూరగాయల వాడితోనా- ఏం, కిలో అంటూ పది




గ్రాముల కంకర్రాయి పెట్టి తూచాడా?" నవ్వాడు వెంకట్రావు.

"కాదు- కూరలు తీసుకొస్తూంటే, ఈ వీధి మలుపులో ముగ్గురు పోకిరీ వెధవలు ఒంటరిదాన్ని చేసి, దౌర్జన్యం చెయ్యబోయారు- నా గురించి తెలియదు వెధవలకి- పాపం, హాస్పిటల్‌కి పోయారు.."

"ఏవిటీ- జోకా?!" అనుమానంగా నవ్వాడు.

"కాదండీ- నిజం!"


"ఏవిటి సీతా నువ్వనేది- ఏంచేశావు?!"

"నన్ను చూసి ఎదురుతిరిగే రకం కాదులే అనుకుంటారు. ఆ రౌడీ వెధవల మొగతనం చూసి భయపడి పరిగెత్తిపోతాననుకున్నారు. చెంగు నడుమున చెక్కి, చీరె గోచీ పోసి కలబడే సరికి..." అంటూ నవ్వుతూ, భర్త అభినందనల్ని అందుకోవడానికి అతని ముఖంలోకి చూసిన సీత- కత్తివేటుకి రక్తపు చుక్కలేని అతని ముఖాన్ని పరికించి చూస్తూ, ఆశ్చర్యపోయి, "ఆ యిడియట్స్ నన్ను కిడ్నాప్ చేసుకునిపోవడానికి ప్రయత్నించారండీ- కారు కూడా రెడీగా..." తన మాటలు వినకుండా బయటికి నడుస్తూన్న భర్త వెంటపడి, "పదిలెయ్యండి ఆ విషయం- బజారుకెళ్దాం అన్నారుగా- అయిదు నిమిషాల్లో తయారైపోతాను- ఏం!" అంది.

"ఏం అక్కర్లేదు" అన్నాడు వెంకట్రావు ఇబ్బితంగా.

"అదేం- రేపు మన వెడ్డింగ్ డే కదా- నాకు చీర కొన్నూ?"

"చీర కాదు- నీ క్కొనాల్సింది- ప్యాంటు, షర్టు- రౌడీ" కటువుగా అని, విసురుగా బయటికి వెళ్ళిపోతూన్న భర్తవైపు హతాశురాలయి చూస్తూన్న సీత కళ్లల్లో మరో నిముషానికి నీళ్లు సుళ్లు తిరిగాయి. ●





# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**


Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





## NEW YORK'S NEWEST LANDMARK

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**